పేజీలు :12
వెల :5/-

# మీడియా టుడే

జాతీయ తెలుగు దినపత్రిక www.mediatodaydaily.com

CHAIRMAN : K.KOTESWAR RAO(KKR) మన మీడియా - మన సమాజం

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Rajamandri, Chittur, Visakhapatnam prakasham

సంపుటి : 01 సంచిక : 156 CHAIRMAN : K.KOTESWAR RAO(KKR) సోమవారం 7-9-2026 పేజీలు 12 వేల 5/-

## బూతుల వీరుడితో
# చర్చకు రావాలా?
## పాలన చేతగాకే చిల్లర మాటలు..

**పదే పదే నా చావు కోరుతూ ప్రసంగాలు**
**ఇది థర్డ్ క్లాస్ పాలన.. తెలంగాణ రైజింగ్ కాదు, ఫాలింగ్**
**ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు తప్పనిసరిగా సభకు వెళ్లండి**
**నా గురించి మాట్లాడితే పట్టించుకోకండి**
**ప్రజాసమస్యలే అజెండాగా ప్రభుత్వాన్ని నిలదీయండి**
**త్వరలో కాళేశ్వరం, పాలమూరు ప్రాజెక్టుల బాట**
**ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని నిలదీస్తూ లక్ష మందితో పర్యటిస్తా**
**బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కేసీఆర్**
**భేటీకి హాజరైన పటాన్‌చెరు ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి**



**హైదరాబాద్, సెప్టెంబరు 6: మీడియా టుడే**
రాష్ట్రానికి ముఖ్యమంత్రి స్థానంలో ఉన్న వ్యక్తి బూతులు మాట్లాడుతున్నారని.. అలాంటి బూతుల వీరుడితో అసెంబ్లీలో చర్చకు రావాలా అని బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ ప్రశ్నించారు. అసభ్యకరంగా మాట్లాడే వారితో చర్చించేందుకు అసెంబ్లీకి రావాలా, వద్దా? అని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను అడిగారు. పాలన చేతగాకనే సీఎం రేవంత్‌రెడ్డి బూతుపురాణం సాగిస్తున్నారని విమర్శించారు.

సోమవారం నుంచి అసెంబ్లీ సమావేశాలు ఉన్న నేపథ్యంలో.. ఆదివారం సిద్దిపేట జిల్లా ఎర్రవల్లిలోని వ్యవసాయ క్షేత్రంలో బీఆర్ఎస్ శాసనసభాపక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు కేసీఆర్ దిశానిర్దేశం చేశారు. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు అసెంబ్లీ సమావేశాలకు తప్పకుండా హాజరుకావాలని.. శాసనసభ, శాసన మండలిలో జరిగే ప్రతి చర్చలో పాల్గొనాలని కేసీఆర్ సూచించారు. సమావేశాల్లో అధికార పార్టీ నేతలు తన గురించి మాట్లాడే ప్రయత్నం చేస్తే పట్టించుకోవద్దని బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులకు సూచించారు. శాసనసభ, మండలిలో ప్రజాసమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీయాలని, ప్రజల ఎజెండానే బీఆర్ఎస్ ఎజెండాగా ఉండాలని చెప్పారు. కాంగ్రెస్, బీజేపీ విధానాలను ఎండగట్టాలని.. స్పీకర్ పక్షపాత ధోరణి, అప్రజాస్వామిక విధానాలపై నిలదీయాలని నిర్దేశించారు. కాంగ్రెస్ వెయ్యిరోజుల పాలన అట్టర్ ఫ్లాప్ అని వ్యాఖ్యానించారు. తమ ప్రభుత్వం మళ్లీ రాదని కాంగ్రెస్ నేతలకు అర్థమైందని, అందుకే అడ్డగోలుగా దోపిడీకి తెగబడ్డారని ఆరోపించారు.

**తెలంగాణలో ఇప్పుడు థర్డ్ క్లాస్ పాలన!**
కాంగ్రెస్ నాయకులు రాజకీయం కోసం దిగజారి మాట్లాడుతున్నారని కేసీఆర్ మండిపడ్డారు. పదేపదే తన చావును కోరుకుంటూ ప్రసంగాలు చేస్తున్నారని.. మరోవైపు తాను అసెంబ్లీకి రావాలంటూ ధర్నాలు చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రస్తుతం తెలంగాణలో థర్డ్ క్లాస్ పాలన కొనసాగుతోందని, ఎక్కడా ప్రగతి కనిపించడం లేదని విమర్శించారు. ఇప్పుడు జరుగుతున్నది తెలంగాణ రైజింగ్ కాదని, తెలంగాణ ఫాలింగ్ ప్రత్యక్షంగా కనబడుతోందని పేర్కొన్నారు. కాంగ్రెస్ సర్కారు 22ఏ పేరుతో కుంభకోణానికి తెరలేపిందని కేసీఆర్ ఆరోపించారు. కృష్ణా, గోదావరి జలాల అంశంపై ఉధృత పోరాటం చేయాలని పార్టీ నేతలకు సూచించారు. బీఆర్ఎ?సపై అక్కసుతో కాళేశ్వరం ప్రాజెక్టును పక్కనపెట్టారని.. ఎల్‌నినో ముసురుకున్న తరుణంలో నీటిని ఎత్తిపోసి నిల్వ చేయాల్సిన ప్రభుత్వం, అసలేమీ పట్టనట్లు వ్యవహరిస్తోందని మండిపడ్డారు. ఈ నిర్లక్ష్య వైఖరిపై ప్రజల్లోకి వెళదామన్నారు. త్వరలోనే లక్ష మందితో కలిసి కాళేశ్వరం, పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుల వద్దకు వెళదామని.. కాంగ్రెస్ ప్రభుత్వ కుట్రలను, నీటి పారుదల రంగానికి జరుగుతున్న నష్టాన్ని ప్రజలకు వివరిద్దామని పార్టీ నేతలతో కేసీఆర్ పేర్కొన్నారు. ఇక వచ్చే ఎన్నికల నాటికి అసెంబ్లీ నియోజకవర్గాల పునర్విభజన కచ్చితంగా జరుగుతుందని.. అందుకు అనుగుణంగా పార్టీ నేతలు సిద్ధం కావాల్సి ఉంటుందని సూచించారు. కాగా ఈ భేటీ సందర్భంగా అసెంబ్లీలో లేవనెత్తాల్సిన సుమారు 20 అంశాలపై కేసీఆర్ దిశానిర్దేశం చేసినట్టు సమాచారం. కాగా, కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకొన్న పటాన్‌చెరు ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి.. ఎర్రవల్లి భేటీలో పాల్గొనడం గమనార్హం.

## 22ఏపై ప్రభుత్వాన్ని నిలదీద్దాం

**బీజేఎల్పీ తీర్మానం..**
**ప్రజల ఇబ్బందుల్ని సర్కారు పట్టించుకోవడం లేదని ధ్వజం**
**మంత్రి పొంగులేటి రాజీనామాకు పట్టుబట్టాలని నిర్ణయం**
**కాంగ్రెస్ మోసాలను ఎండగడతాం**
**బీజేఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డి**
**రీయింబర్స్‌మెంట్ బకాయిల కోసం నేడు బీజేపీ అసెంబ్లీ ముట్టడి**



**హైదరాబాద్, సెప్టెంబరు 6: మీడియా టుడే**
నిషేధిత భూముల జాబితా (22ఏ) వ్యవహారంపై కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీయాలని బీజేఎల్పీ తీర్మానించింది. రాష్ట్రవ్యాప్తంగా సామాన్య, మధ్యతరగతి ప్రజలు, రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా సర్కారు కనీసం స్పందించడం లేదని మండిపడింది. 22ఏ పేరిట భారీ భూ దందాకు తెరతీశారని ఆరోపించింది. ఈ వ్యవహారంలో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి రాజీనామాకు పట్టుబట్టాలని బీజేపీ ఎమ్మెల్యేలు నిర్ణయించారు. పొరపాటు జరిగిందని చెబితే సరిపోదని, వేలాది మందిని ఇబ్బందులకు గురిచేస్తున్నందుకు మంత్రి బాధ్యత వహించాల్సిందేనని వారు తేల్చిచెప్పారు. 22ఏ వ్యవహారంలో ప్రభుత్వంతో అటో ఇటో తేల్చుకునేందుకు సన్నద్ధమయ్యారు. అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో బీజేపీ శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు సమావేశమయ్యారు. బీజేఎల్పీలో జరిగిన ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్‌రావు, ఎమ్మెల్యేలు పైడి రాకేశ్‌రెడ్డి, పాయల్ శంకర్, సూర్యనారాయణ గుప్తా, వెంకటరమణారెడ్డి, డాక్టర్ పాల్వాయి హరీష్, ఎమ్మెల్సీలు మల్క కొమరయ్య, అంజిరెడ్డి పాల్గొన్నారు. 'రాష్ట్రంలో కోటి ఎకరాలను 22ఏలో చేర్చి దోచుకుంటున్నారు. అన్యాయంగా ఈ జాబితాలో చేర్చడమే ఒక తప్పయితే, బాధిత రైతులను కార్యాలయాల చుట్టూ తిప్పుకోవడం, అధికారులు సతాయించడం మరోటి. ఇంతేకాదు.. నిషేధిత జాబితా నుంచి తొలగించాలంటే 50శాతం వాటా డిమాండ్ చేస్తున్నారు. ఇదెక్కడి న్యాయం? అందుకే, బాధిత రైతులకు అండగా నిలవాలని నిర్ణయించాం. వారికి న్యాయం జరిగే వరకూ ఎంతదూరమైనా వెళ్లాలని నిర్ణయించాం' అని బీజేపీ ఎమ్మెల్యే ఒకరు తెలిపారు.

## ఉద్యోగం ఉన్నంత మాత్రాన
# వైకల్యం తక్కువైనట్లు కాదు

**రోడ్డు ప్రమాద బాధితురాలికి రూ.3,77,84,297 చెల్లించాల్సిందే**
**బీమా కంపెనీని ఆదేశించిన సుప్రీంకోర్టు**



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 6: మీడియా టుడే**
రోడ్డు ప్రమాద నష్టపరిహార కేసుల్లో సుప్రీంకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. బాధితుల సంపాదన సామర్థ్యాన్ని కేవలం వారు ప్రస్తుతం ఉద్యోగంలో కొనసాగుతున్నారనే కోణంలో అంచనా వేయరాదని స్పష్టం చేసింది. బహిరంగ, పోటీ మార్కెట్‌లో వారి వాస్తవ సంపాదన సామర్థ్యాన్ని బట్టే వైకల్యాన్ని లెక్కించాలని తేల్చిచెప్పింది. ప్రమాదంలో తీవ్రంగా గాయపడి, వంద శాతం వైకల్యానికి గురైన ఓ మహిళకు పరిహారాన్ని గణనీయంగా పెంచింది. 7.5% వార్షిక వడ్డీతో కలిపి మొత్తం రూ.3,77,84,297 చెల్లించాలని ఆదేశించింది. 2011లో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఐబీఎం గ్రూప్ మేనేజర్ ప్రియాంక దాస్ తీవ్రంగా గాయపడ్డారు. ఈ ప్రమాదం కారణంగా తీవ్రమైన ఆరోగ్య స మస్యలను ఎదుర్కొన్నారు. కానీ, ఆమె అదే సంస్థలో ఉద్యోగంలో కొనసాగుతుండడంతో కింది స్థాయి ట్రై బ్యునల్ ఆమె వైకల్యాన్ని 60శాతంగా, హైకోర్టు 80 శాతంగా అంచనా వేశాయి. బీమా కంపెనీ మాత్రం ఆమె ఉద్యోగంలో కొనసాగుతున్నారన్న వాదనను తెరపైకి తెచ్చింది. అయితే, బాధితురాలి తరఫు వాదనలను పరిశీలించిన జస్టిస్ ఎస్.వి.ఎన్.భట్టి, జస్టిస్ ఎన్.వి.అంజరియాల ధర్మాసనం బీమా కంపెనీ వా దనను తోసిపుచ్చింది. బాధితురాలు కేవలం యాజమాన్యం కల్పించిన అసాధారణ వెసులుబాట్ల వల్ల మాత్రమే ఉద్యోగంలో నెట్టుకొస్తున్నారని పేర్కొంది. హైకోర్టు అంచనా వేసిన 80 శాతం వైకల్యాన్ని 100 శాతానికి సవరిస్తూ.. భవిష్యత్తు నష్టంతో పాటు వైద్య ఖర్చులు, అటెండెంట్ చార్జీలు, ఇతర నష్టపరిహారాలను కలిపి మొత్తం రూ.3,77,84,297 చెల్లించాలని తుది తీర్పు వెలువరించింది

## భారత్ తన అవసరాల కోసమే..
# మా చమురు కొంటోంది: రష్యా

**హైదరాబాద్, సెప్టెంబరు 6 : మీడియా టుడే**
రష్యా నుంచి భారత్ చమురును కొనుగోలు చేయడం వెనుక ఉన్న ఉద్దేశం కేవలం తన సొంత దేశ ఇంధన భద్రత, జాతీయ ప్రయోజనాలు మాత్రమేనని, రష్యాకు ఆర్థికంగా సహాయం చేయడం కాదని భారత్‌లోని రష్యా రాయబారి డెనిస్ అలిపోవ్ (ణవఅఱం ూశ్రీఱజూశీఙ) అన్నారు. పాశ్చాత్య దేశాలు రష్యా నుంచి చమురు కొనుగోలు చేసే దేశాలపై అదనపు టారిఫ్‌లు, తీవ్రమైన ఆంక్షలు విధిస్తామని హెచ్చరిస్తున్న నేపథ్యంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. భారత్ తన 140 కోట్ల జనాభా ఇంధన అవసరాలు, దేశాభివృద్ధి, ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకునే రష్యా చమురును కొనుగోలు చేస్తోంది తప్ప ఉక్రెయిన్ యుద్ధంలో రష్యాకు మద్దతుగా కాదని అలిపోవ్ పేర్కొన్నారు.నాణ్యమైన లేదా తక్కువ ధరకే చమురు అందించే మెరుగైన ప్రత్యామ్నాయ ఒప్పందాలను భారత్‌కు అందించలేక, అమెరికా, పాశ్చాత్య దేశాలు ఆంక్షల పేరుతో ఒత్తిడి తంత్రాలు ఉపయోగిస్తున్నాయని విమర్శించారు.భారతదేశానికి ఎంత పరిమాణంలో చమురు అవసరమైతే అంత సరఫరా చేయడానికి రష్యా సిద్ధంగా ఉందన్నారు. భారత్ తన స్వతంత్ర విదేశాంగ విధానాన్ని, జాతీయ ప్రయోజనాలను కాపాడుకోగలదని రష్యా విశ్వసిస్తోందని ఆయన తేల్చి చెప్పారు.

## 18 మంది కాంగ్రెస్ నేతలకు
# షోకాజ్ నోటీసులు

**టీపీసీసీ క్రమశిక్షణ కమిటీ భేటీలో నిర్ణయం**
**నేను పార్టీ నియమావళిని ఏనాడూ ఉల్లంఘించలే**
**కమిటీ చైర్మన్ మల్లు రవి**



**హైదరాబాద్, సెప్టెంబరు 6 మీడియా టుడే**
ఆదిలాబాద్, గజ్వేల్, సిరిసిల్ల, కరీంనగర్ నియోజకవర్గాల్లో వివిధ సందర్భాల్లో కాంగ్రెస్ పార్టీ సమావేశాల్లో జరిగిన ఘటనలకు సంబంధించి 18 మంది వరకు పార్టీ నేతలకు టీపీసీసీ క్రమశిక్షణా కమిటీ షోకాజ్ నోటీసులు జారీ చేసింది. ఆదివారం గాంధీభవన్‌లో చైర్మన్ మల్లు రవి అధ్యక్షతన భేటీ అయిన క్రమశిక్షణా కమిటీ.. ఈ ఘటనలకు సంబంధించి వచ్చిన ఫిర్యాదులపై చర్చించి షోకాజ్ నోటీసులు జారీ చేసింది. ఆదిలాబాద్ నియోజకవర్గంలో జరిగిన గొడవకు సంబంధించి పార్టీ నేతలు కంది శ్రీనివాస్ రెడ్డి, సంజీవ రెడ్డిలకు.. గజ్వేల్ నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి, పార్టీ నేత జూపల్లి మల్లారెడ్డిలకు నోటీసులు జారీ చేసింది. అలాగే పెద్దపల్లి ఎంపీ వంశీ కారుపై దాడి జరిగినట్లుగా వచ్చిన ఫిర్యాదుకు సంబంధించి ఆరుగురు నేతలకు, సిరిసిల్ల నియోజకవర్గంలో జరిగిన ఘటనకు సంబంధించి డీసీసీ అధ్యక్షుడు సింగితం శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు ఏడుగురు నాయకులకు.. కరీంనగర్ 3వ డివిజన్ అధ్యక్షుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పార్టీ నాయకురాలు మూల లక్ష్మికి కమిటీ షోకాజ్ నోటీసులు జారీ చేసింది. నోటీసులు అందుకున్న నాయకులు వారంలోగా వివరణ ఇవ్వాలని పేర్కొంది. పార్టీ నియమావళికి వ్యతిరేకంగా పని చేయడం తన డిక్షనరీలోనే లేదని మల్లు రవి అన్నారు. కమిటీ సమావేశం అనంతరం మీడియాతో మాట్లాడారు. తాను ఏదైనా పొరపాటు చేస్తే తనపై ఏఐసీసీకి ఫిర్యాదు చేయవచ్చన్నారు. తనకు కొండా సురేఖ, చిన్నారెడ్డిలతో ఎలాంటి విభేధాలూ రాలేదని, ఎవరిపైనా కక్షతో తాను నివేదికలు ఇవ్వలేదని చెప్పారు.

**అసెంబ్లీకి రాని కేసీఆర్.. ప్రత్యక్ష ఉద్యమాలు చేస్తాడా?: ఆది శ్రీనివాస్**
అసెంబ్లీకి రావడం చేతకాని కేసీఆర్ ప్రత్యక్ష ఉద్యమాలు చేస్తాడా అంటూ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను ఆయన బకరాలను చేస్తున్నాడని.. ఎమ్మెల్యేలకు గాలి కొట్టి పార్టీలోనే ఉంచుకోవడానికి తాపత్రయపడుతున్నాడన్నారు. వెయ్యి రోజుల్లో పట్టుమని పది సార్లు ఫాంహౌస్ దాటి రాని కేసీఆర్ కూడా పోరాటాల గురించి మాట్లాడుతున్నాడని ఓ ప్రకటనలో మండిపడ్డారు. ప్రతిపక్ష నేతగా అసెంబ్లీకి రమ్మని అడిగితే.. సీఎం బూతులు తిడుతున్నాడంటూ చిన్నపిల్లాడిలా వంకలు చెబుతున్నాడన్నారు. 'మా సీఎం రేవంత్ ఏనాడైనా అసెంబ్లీలో అసభ్య పదజాలం వాడారా? ప్రతి మాట రికార్డుల్లో ఉంటుంది. కేసీఆర్‌కు దమ్ముంటే ఆ మాటలు ఏమిటో చూపించాలి' అంటూ సవాల్ విసిరారు. బూతుల గురించి, ఎదుటివారిని కించపరిచే మాటల గురించి కేసీఆర్ మాట్లాడటం దెయ్యాలు వేదాలు వల్లించినట్లుందన్నారు.

# కేసీఆర్ అసెంబ్లీకి రావాల్సిన అవసరం లేదు

**బజారు భాషలో మాట్లాడే సీఎంతో చర్చల్లో పాల్గొనవద్దని నిర్ణయించాం**
**అధికార పార్టీ గౌరవ సభను కౌరవ సభగా మార్చింది**
**గతంలో కరుణానిధి, జయలలిత, చంద్రబాబు సభను బహిష్కరించి సీఎంలు అయ్యాకే వచ్చారు**
**కేసీఆర్ కూడా సీఎంగా అసెంబ్లీకి వస్తారు**
**ప్రభుత్వానికి జవాబిచ్చేందుకు మేం చాలు**
**నెల పాటు అసెంబ్లీ నిర్వహించాలి: హరీశ్**




**హైదరాబాద్, సెప్టెంబరు 6 : మీడియా టుడే**
బజారు భాషను తలపించేలా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతుంటే.. సమాధానం ఇవ్వడానికి తమ నాయకుడు కేసీఆర్ అసెంబ్లీకి రావాల్సిన అవసరం లేదని బీఆర్ఎస్ శాసనసభాపక్ష ఉపనేత హరీశ్‌రావు పేర్కొన్నారు. భడివె, బట్టలిప్పి కొడతా, తిర్రేసి కొడతా అంటూ అసెంబ్లీలో మాట్లాడటం చూసి సభ్య సమాజం తలదించుకుంటోందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం గౌరవ సభను కౌరవసభగా మార్చిందని విమర్శించారు. అలాంటి సభకు వచ్చి, చిల్లర సీఎంతో చర్చల్లో పాల్గొనాల్సిన అవసరం కేసీఆర్ కు లేదని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు అందరం ఏకగ్రీవంగా నిర్ణయించామని పేర్కొన్నారు. అసెంబ్లీ వేదికగా బూతులు మాట్లాడేవారికి సమాధానం చెప్పడానికి, ప్రభుత్వాన్ని నిలదీయడానికి కేసీఆర్ సైనికులైన తాము సరిపోతామన్నారు. ఆదివారం ఎర్రవల్లిలో బీఆర్ఎస్ శాసనసభాపక్ష సమావేశం అనంతరం హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. పాలన చేతగాక, ప్రజల నుంచి వ్యతిరేకత వస్తోంటే.. అది తట్టుకోలేక కేసీఆర్ రాజీనామా అంటూ దృష్టి మళ్లించే రాజకీయాలకు తెరతీశారని విమర్శించారు. దేవుళ్ల మీద ఒట్లు పెట్టి హామీలు ఎగ్గొట్టినందుకు రేవంత్‌రెడ్డే రాజీనామా చేయాలన్నారు. ప్రతిపక్ష నాయకుడు, రెండు సార్లు సీఎంగా చేసిన కేసీఆర్ భద్రతపై రేవంత్‌రెడ్డికి ఏడుపెందుకని నిలదీశారు. కనీసం వార్డు మెంబర్ కూడా కాని రేవంత్ తమ్ముడు తిరుపతిరెడ్డికి గన్‌మన్లను పెట్టి, భద్రతకోసం రూ.40 కోట్లు ఎలా ఖర్చుపెడుతున్నావో చెప్పాలని ప్రశ్నించారు. గతంలో అధికార పార్టీలు అసెంబ్లీలో అనుచితంగా ప్రవర్తిస్తే.. జయలలిత, కరుణానిధి, ఎంజీఆర్, చంద్రబాబు అసెంబ్లీకి వెళ్లకుండా సీఎంలుగానే అడుగుపెట్టారని గుర్తుచేశారు. కేసీఆర్ కూడా అలా ముఖ్యమంత్రిగానే అసెంబ్లీకి వస్తారని చెప్పారు.

**నెల పాటు సమావేశాలు నడపాలి**
శాసనసభాపక్ష సమావేశంలో 20 అంశాలపై కేసీఆర్ దిశానిర్దేశం చేశారని హరీశ్‌రావు చెప్పారు. అసెంబ్లీ బీఏసీ భేటీలో ఈ అంశాలపై చర్చిస్తామన్నారు.

# "హైదరాబాద్‌లో డీజేల శబ్దం ఎంతవరకు ఉండవచ్చు చట్టం ఏం చెబుతోంది"

**సుధాకర్ ఉడుముల - ఎడిటర్, సీనియర్ జర్నలిస్ట్**



**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, సెప్టెంబర్ 06:** రామ్‌నగర్‌లో జరిగిన గణేష్ ఆగమనం కార్యక్రమంలో 18 ఏళ్ల యువకుడు మరణించడం, హైదరాబాద్ చాలా ఏళ్లుగా ఎదుర్కొంటున్న ఒక ప్రశ్నకు దృష్టిని ఆకర్షించింది: మతపరమైన ఊరేగింపుల సమయంలో శబ్దాన్ని ఎలా నియంత్రించాలి? శనివారం రాత్రి ఊరేగింపులో నాట్యం చేస్తుండగా బద్రీనాథ్ అనే యువకుడు కుప్పకూలి పోయాడు. ఒక ట్రాఫిక్ కానిస్టేబుల్ అతడిని గాంధీ ఆసుపత్రికి తరలించగా, అక్కడ వైద్యులు అతను మరణించినట్లు ప్రకటించారు. అతని మరణానికి దారితీసిన పరిస్థితులను పోలీసుల దర్యాప్తు మరియు వైద్య పరీక్షల ద్వారా నిర్ధారించాల్సి ఉంటుంది. డీజే శబ్దం అతని మరణానికి కారణమైందని అందుబాటులో ఉన్న నివేదికలో నిర్ధారణ కాలేదు.

**"హైదరాబాద్‌లో ఇంతకుముందు కూడా డీజే (ఐజీ) శబ్దాల గురించిన ఫిర్యాదులు వచ్చాయి"**

మతపరమైన ఉత్సవాల సమయంలో పెద్ద శబ్దంతో కూడిన సంగీతంపై ఫిర్యాదులు రావడం కొత్తేమీ కాదు. 2019 సెప్టెంబర్‌లో, గణేష్ పండాల్‌ల వద్ద ధ్వని కాలుష్యంపై డయల్ 100 మరియు సోషల్ మీడియా ద్వారా ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయని హైదరాబాద్ పోలీసులు తెలిపారు. అనుమతులు మంజూరు చేసేటప్పుడు విధించిన నిబంధనలను ఉల్లంఘిస్తూ, అనేక పండాల్‌ల నిర్వాహకులు పెద్ద శబ్దంతో డీజేలను ఉపయోగిస్తున్నారని పోలీసు అధికారులు చెప్పారు. ఆ నెలలో వెలువడిన మరో నివేదిక ప్రకారం, గణేష్ ఊరేగింపుల సమయంలో లౌడ్‌స్పీకర్లు, డప్పుల శబ్దాలపై స్థానికులు ఫిర్యాదు చేశారని, అలాగే ప్రస్తుతం ఉన్న ధ్వని నియంత్రణ నిబంధనల అమలును ప్రశ్నించారని పేర్కొంది. 2024లో ఈ సమస్య హైదరాబాద్ పండుగల నియంత్రణ అధికారుల దృష్టికి మళ్లీ వచ్చింది. పెద్ద డీజే పరికరాలను ఎక్కువ గంటల పాటు ఉపయోగించడంపై ఫిర్యాదులు పెరిగాయని హైదరాబాద్ పోలీసులు తెలిపారు. ఈ నేపథ్యంలో వారు పౌర అధికారులు, కాలుష్య నియంత్రణ అధికారులు, రాజకీయ ప్రతినిధులు, నిర్వాహకులతో రౌండ్-టేబుల్ సమావేశం నిర్వహించారు. హైదరాబాద్ పోలీసుల 2024 వార్షిక నివేదిక ప్రకారం, ధ్వని కాలుష్యంపై ఫిర్యాదులు 500 శాతం పెరిగాయి. మతపరమైన ఊరేగింపుల సమయంలో అధిక శబ్దంతో కూడిన డీజే వ్యవస్థలు, బాణసంచా వల్ల ఆరోగ్యం, శ్రేయస్సు, భద్రతపై కలిగే ప్రభావాలపై కూడా పోలీసులకు సమాచారం అందిందని ఆ నివేదిక పేర్కొంది.

**హైదరాబాద్‌లో డీజే వ్యవస్థలపై ఉన్న నిబంధనలు ఏమిటి**

అనేక చర్చల అనంతరం, సెప్టెంబర్ 2024లో హైదరాబాద్ పోలీసులు మతపరమైన ఊరేగింపుల సమయంలో డీజే వ్యవస్థలు, డీజే మిక్సర్లు, సౌండ్ యాంప్లిఫైయర్లు మరియు ఇతర అధిక శబ్దంతో కూడిన పరికరాల వినియోగాన్ని నిషేధిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. అయితే, నిర్దేశిత పరిమితులు మరియు ఇతర షరతులకు లోబడి సౌండ్ సిస్టమ్‌ల వినియోగానికి అనుమతి ఇవ్వబడింది. ఈ పరిమితులు ప్రాంతాన్ని బట్టి మారుతూ ఉంటాయి. నివాస ప్రాంతాల్లో పగటిపూట 55 డెసిబెల్స్ మరియు రాత్రిపూట 45 డెసిబెల్స్ పరిమితి ఉంటుంది. వాణిజ్య ప్రాంతాల్లో పగటిపూట 65 డెసిబెల్స్ మరియు రాత్రిపూట 55 డెసిబెల్స్ పరిమితి ఉంటుంది. పారిశ్రామిక ప్రాంతాల్లో పగటిపూట 75 డెసిబెల్స్ మరియు రాత్రిపూట 70 డెసిబెల్స్ పరిమితి ఉంటుంది. అలాగే, రాత్రి 10 గంటల నుండి ఉదయం 6 గంటల మధ్య లౌడ్‌స్పీకర్లు, పబ్లిక్ అడ్రస్ సిస్టమ్‌లు మరియు డీజే వ్యవస్థల వినియోగాన్ని కూడా ఈ ఉత్తర్వులు నిషేధించాయి. ఇటువంటి కార్యక్రమాల్లో ఉపయోగించే సౌండ్ పరికరాల కోసం పోలీసుల అనుమతి తప్పనిసరి. ఊరేగింపులకు సంబంధించి హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసుల ప్రస్తుత మార్గదర్శకాల ప్రకారం, సంబంధిత అధికారి నుండి ప్రత్యేక అనుమతి పొందితే తప్ప మైక్రోఫోన్లు మరియు ఇతర సౌండ్ సిస్టమ్‌లను ఉపయోగించకూడదు. నిర్వాహకులు అత్యవసర వాహనాల రాకపోకలకు మార్గాన్ని ఖాళీగా ఉంచాలి మరియు సాధారణ ట్రాఫిక్ కోసం రోడ్డు వెడల్పులో కనీసం మూడు వంతుల భాగాన్ని అందుబాటులో ఉంచాలి.

**ఇప్పుడు అసలు ప్రశ్న పండుగ గురించి కాదు, నిబంధనల అమలు గురించి**

పౌరుల ఫిర్యాదులు మరియు అధికారులు, వైద్య నిపుణుల ఆందోళనల నేపథ్యంలో ఈ ఆంక్షలు విధించబడ్డాయి. అధిక శబ్ద స్థాయిలు భద్రతా ఏర్పాట్ల (బందోబస్తు) సమయంలో సమాచార మార్పిడికి ఆటంకం కలిగిస్తాయని మరియు అత్యవసర పరిస్థితుల్లో స్పందించడంలో ఇబ్బందులు సృష్టిస్తాయని పోలీసులు పేర్కొన్నారు. ఈ సమస్య కేవలం గణేష్ ఉత్సవాలకు మాత్రమే పరిమితం కాలేదు. ఏప్రిల్ 2025లో, రామ నవమి ఊరేగింపుల సమయంలో డీజే వ్యవస్థలపై ఉన్న నిషేధాన్ని హైదరాబాద్ పోలీసులు నిర్వాహకులకు మరోసారి గుర్తుచేశారు మరియు నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆ తర్వాత, ఊరేగింపు నిబంధనలను ఉల్లంఘించి డీజే వ్యవస్థలను ఉపయోగించినట్లు ఆరోపిస్తూ పోలీసులు కేసులు నమోదు చేశారు. కాబట్టి, రామ్‌నగర్ ఘటన లేవనెత్తిన ప్రశ్నను విశ్వాసం మరియు నిబంధనల మధ్య సంఘర్షణగా చూడాల్సిన అవసరం లేదు. మతపరమైన ఊరేగింపులు కొనసాగుతూనే, అదే సమయంలో నిర్వాహకులు మరియు అధికారులు జనసమూహ కదలికలు, వైద్య సేవలకు మార్గం, శబ్ద స్థాయిలు మరియు అత్యవసర సమాచార వ్యవస్థలను సక్రమంగా నిర్వహించేలా చూసుకోవచ్చు. బద్రీనాథ్ విషయంలో, ఆయన మరణానికి గల కారణాన్ని నిర్ధారించడం తక్షణ ప్రాధాన్యత కలిగిన అంశం. అదే సమయంలో, ఊరేగింపుల సందర్భంగా శబ్ద నియంత్రణ నిబంధనలను నిలకడగా పాటిస్తున్నారా, అలాగే నిర్వాహకులు తగిన జన సమూహ భద్రత మరియు అత్యవసర ఏర్పాట్లు చేశారా లేదా అనే విషయాలను పరిశీలించడానికి కూడా ఈ ఘటన ఒక సందర్భాన్ని కల్పిస్తోంది.

# దశాబ్దాల కల.. సమాధుల స్థలం

**కోదాడ క్రైస్తవుల సమాధుల స్థలానికి 5 ఎకరాల ప్రభుత్వ భూమి కేటాయించాలి**

**స్థలం లేక దిక్కుతోచని పరిస్థితుల్లో అంత్యక్రియలు -- ప్రత్యేక ప్రార్థనల్లో క్రైస్తవుల ఆవేదన**

**ప్రభుత్వం మానవతా దృక్పథంతో స్పందించాలి అసోసియేషన్ అధ్యక్షులు పాస్టర్ యేసయ్య**

**కోదాడ సెప్టెంబర్ 06 (మీడియా టుడే)-:** కోదాడ పట్టణ క్రైస్తవులకు ప్రత్యేక సమాధుల స్థలం ఏర్పాటు చేయాలని కోరుతూ యునైటెడ్ పాస్టర్స్ అండ్ క్రిస్టియన్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో, అసోసియేషన్ అధ్యక్షుడు పాస్టర్ యేసయ్య అధ్యక్షతన నయానగర్ బాప్టిస్ట్ చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ప్రధాన అంశాలు: దశాబ్దాలుగా సమస్య కోదాడ పట్టణంలో క్రైస్తవులకు ప్రత్యేక సమాధుల స్థలం లేకపోవడంతో దశాబ్దాలుగా తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని పాస్టర్ యేసయ్య తెలిపారు. దిక్కుతోచని పరిస్థితులు: క్రైస్తవులు మరణించినప్పుడు సరైన స్థలం లేక చెరువు కట్టలు, ఇతర అనువైన ప్రదేశాల్లో అంత్యక్రియలు నిర్వహించాల్సిన పరిస్థితి నెలకొంటోందని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులకు వినతులు: సమాధుల స్థలం కోసం ఇప్పటికే పలుమార్లు ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులను కలిసి వినతిపత్రాలు అందజేశామని, స్థలం కేటాయిస్తామని హామీలు ఇచ్చినప్పటికీ సమస్య పరిష్కారం కాలేదన్నారు. లి ఐదు ఎకరాల స్థలం కేటాయించాలి: క్రైస్తవుల సమస్యను ప్రభుత్వం, స్థానిక అధికారులు, రాజకీయ నాయకులు మానవతా దృక్పథంతో పరిశీలించి ప్రభుత్వ భూమిలో కనీసం ఐదు ఎకరాల స్థలాన్ని సమాధుల కోసం కేటాయించాలని పాస్టర్ యేసయ్య విజ్ఞప్తి చేశారు. అవగాహన కోసం బ్రోచర్ విడుదల: సమాధుల స్థలం లేకపోవడం వల్ల క్రైస్తవులు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై అవగాహన కల్పించేందుకు కార్యక్రమంలో ప్రత్యేక బ్రోచర్‌ను విడుదల చేశారు. ప్రార్థనతో పాటు పోరాటం: సమాధుల స్థలం సాధించే వరకు క్రైస్తవ సంఘ నాయకులు, పాస్టర్లు, విశ్వాసులు ఐక్యంగా కృషి చేయాలని పాస్టర్ యేసయ్య పిలుపునిచ్చారు. భారీగా పాల్గొన్న విశ్వాసులు: ఈ ప్రత్యేక ప్రార్థనా కార్యక్రమంలో సుమారు




300 మంది క్రైస్తవులు పాల్గొని, సమాధుల స్థలం సమస్య త్వరగా పరిష్కారం కావాలని భారంతో ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో క్రైస్తవ నాయకులు, మున్సిపాలిటీ క్రిస్టియన్ కో-ఆప్షన్ మాజీ సభ్యురాలు శ్రీమతి వంటపాక జానకి యేసయ్య, క్రైస్తవ నాయకులు కోటయ్య, జగ్గు నాయక్, రాంబాబు, మోజస్, అరుణ, మౌనిక, జ్యోతి, శార తదితరులు పాల్గొని ప్రార్థనలు చేశారు.


# ఈ నెల 26న కౌటిల్య కొలోక్వి

**నాలుగవ ఎడిషన్ ను ప్రకటించిన కౌటిల్య స్కూల్ ఆఫ్ పబ్లిక్ పాలసీ**

KAUTILYA SCHOOL OF PUBLIC POLICY

**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, సెప్టెంబర్ 6 :** గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాదులోని కౌటిల్య స్కూల్ ఆఫ్ పబ్లిక్ పాలసీ (కె.ఎస్.పి.పి) ఈనెల 26న కౌటిల్య కొలోక్వి నాల్గవ ఎడిషన్ కు ఆతిథ్యం ఇవ్వనుంది. సృజనాత్మక భాగస్వామ్యం, వాస్తవ ప్రపంచ విధాన సంభాషణల సమ్మేళనంగా ఇది సాగనుంది. విద్యార్థులే నిర్వహించే ఈ ప్రతిష్టాత్మక విద్యా సదస్సు, పరిపాలన, ప్రజా విధానంలోని కీలకమైన ప్రశ్నలపై చర్చించడానికి పండితులు, పరిశోధకులు, విధాన రూపకర్తలు, నిపుణులు, విద్యార్థులను ఒకచోట చేర్చుతుంది. 'విధాన మార్గాలు: మూలాల నుంచి మార్గాల వరకు' అనే ఇతివృత్తంతో జరిగే ఈ ఎడిషన్, చారిత్రక వారసత్వాలు, సమకాలీన ఎంపికలు, ఉద్భవిస్తున్న అవకాశాల ద్వారా కాలక్రమేణా ప్రజా విధానం ఎలా పరిణామం చెందుతుందో అన్వేషిస్తుంది. ముఖ్య ప్రసంగాలు, ప్యానెల్ చర్చలు, పరిశోధన ప్రజెంటేషన్లు, ముఖాముఖి చర్చలు ఉంటాయి. గత కొన్నేళ్లగా, ఈ సదస్సు వివిధ రంగాల మధ్య చర్చలు, విధాన ఆవిష్కరణల కోసం ఒక శక్తివంతమైన వేదికగా అందిస్తోంది. ఇప్పటివరకు, 500 మందికి పైగా సదస్యులను, 50 మందికి పైగా ప్రముఖ వక్తలను, 150కి పైగా పరిశోధన సమర్పణలను, 40కి పైగా పీర్-రివ్యూడ్ పేపర్ ప్రజెంటేషన్లను ఒకచోట చేర్చింది. ఈ సదస్సులో, 'నీతి-ఇన్-క్వెస్ట్' అనే ఆసక్తికరమైన ఇద్దరు సభ్యుల పాలసీ క్విజ్ ఉంటుంది. ఇది గుంతలు, రేషన్ కార్డుల నుంచి మీమ్స్, నిరసనలు, సినిమా, పౌర జీవితం వరకు నిత్య భారతదేశాన్ని ఆధారాలుగా మారుస్తుంది. సమకాలీన విషయాలు, దృశ్య-శ్రవణ ఆధారాలు, పాప్ కల్చర్, పాలసీ పజిల్స్, నిజ జీవిత పరిస్థితులను మిళితం చేస్తూ, ఈ క్విజ్ పరిశీలన, జట్టు కృషి, విచక్షణ, సంబంధాలను గుర్తించే సామర్థ్యాలను పరీక్షిస్తుంది. గెలుపొందిన జట్టుకు 20 వేల రూపాయల బహుమతిని ప్రదానం చేస్తారు. మరో ముఖ్యమైన అంశం, 'పాలసీ ప్లే'. ఇందులో పాల్గొనేవారిని ఐదు నిమిషాల చిన్న వ్లాగులు, సృజనాత్మక కథల ద్వారా నిజ జీవిత పాలసీ అనుభవాలను అన్వేషించడానికి ఆహ్వానిస్తున్నారు. ఇందులో పాల్గొనేవారు నాయకత్వం, పరిపాలన, ఆర్థిక వ్యవస్థ, అభివృద్ధి, సుస్థిరత, పర్యావరణ భవిష్యత్తులు, భౌగోళిక రాజకీయాలు, భద్రత, సాంకేతికత, డిజిటల్ సమాజం వంటి అంశాలపై కథలు చెప్పొచ్చు. ఈ పోటీలో మొత్తం 15 వేల రూపాయల మూడు బహుమతులు ఉంటాయి. చివరగా, ఈ సదస్సు ప్రధానాంశం- పరిశోధనా పత్రాల సమర్పణే. ఇవి పాల్గొనేవారికి తమ మౌలికమైన పనిని ప్రదర్శించడానికి, నిపుణులతో సంభాషించడానికి, నిర్మాణాత్మక విద్యాపరమైన అభిప్రాయాన్ని స్వీకరించడానికి ఒక అవకాశాన్ని అందిస్తాయి. సంస్థలు, పరిపాలన, సామాజిక, పర్యావరణ పరివర్తన, ఆర్థిక-ద్రవ్య పాలన, సాంకేతిక పాలన, అభివృద్ధి చెందుతున్న విధాన సవాళ్లతో సహా విభిన్న రంగాల నుంచి పత్ర సమర్పణలను ఆహ్వానిస్తున్నారు. ఎంపిక చేసిన వాటిని జాతీయ స్థాయి ప్రచురణ కోసం పరిగణనలోకి తీసుకుంటారు. ఇందులో 25 వేల రూపాయల మొదటి, 20 వేల రూపాయల రెండవ బహుమతి ఉంటాయి. ఈ సదస్సు తన ఇతివృత్తాన్ని మూడు దృక్కోణాల ద్వారా రూపొందిస్తుంది. అవి సంస్థాగత, విధాన వారసత్వాలను పరిశీలించే 'వారసత్వ భవిష్యత్తులు', ప్రస్తుత నిర్ణయాలు దీర్ఘకాలిక విధానాలను ఎలా రూపొందిస్తాయో అన్వేషించే 'భవిష్యత్తును ఊహించడం', ప్రత్యామ్నాయ మార్గాలను పునఃపరిశీలించడం, అన్వేషించని భవిష్యత్తులను ఊహించడం 'అద్దం'. ఆలోచనలు, భాగస్వామ్యం, గుర్తింపు కోసం ఒక వేదికను ఈ కొలోక్వి అందించనుంది. ఇందులో పాల్గొనేవారికి మేధోపరమైన మార్పిడి, గుర్తింపు కోసం అవకాశాలను అందిస్తుంది. పరిపాలన, ప్రజా విధానంపై ఆసక్తి ఉన్న విద్యార్థులు, పరిశోధకులు, నిపుణుల కోసం ఈ సదస్సు ఆహ్వానం పలుకుతోంది. ఇందులో పాల్గొన్న వారందరికీ ధృవపత్రాలు అందజేస్తారు. నిశితమైన పాండిత్యం, సృజనాత్మక భాగస్వామ్యం, వాస్తవ ప్రపంచ సంభాషణల సమ్మేళనంతో, గతానుభవాల నుంచి నేర్చుకున్న పాఠాలు వర్తమాన నిర్ణయాలకు ఎలా మార్గదర్శనం చేయగలవో, భవిష్యత్తు కోసం మరింత సమ్మిళిత, వినూత్న విధాన మార్గాలను ఎలా రూపొందించగలవో అన్వేషించడమే ఈ సదస్సు లక్ష్యం. మరిన్ని వివరాలకు హెచ్ టి టి ఎస్ :// డబ్ల్యు డబ్ల్యు డబ్ల్యు. కెఎస్ పి పి. ఎడ్యు.ఇన్/ సిఓఎల్ఎల్ఓక్యుయువై ను సందర్శించగలరు.

# తెలంగాణ హైకోర్ట్ లో బోనాల పండుగ సందడి




**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, సెప్టెంబర్ 06:** తెలంగాణ హైకోర్ట్ ప్రాంగణంలో ఈరోజు భక్తి శ్రద్ధలతో బోనాల పండుగ జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ హైకోర్ట్ గౌరవ న్యాయమూర్తులు జస్టిస్ ఎస్. నంద మేడం గారు, జస్టిస్ మౌసమి బట్టాచార్య మేడం గారు, జస్టిస్ వాకిటి రామకృష్ణరెడ్డి గారు, జస్టిస్ మొయినుద్దీన్ గారు, జస్టిస్ జె. శ్రీనివాస్ రావు గారు, జస్టిస్ ఎన్వి. శ్రవణ్ కుమార్ గారు, మరియు తెలంగాణ హైకోర్ట్ అడ్వకేట్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఎస్. సురేందర్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ డి.ఎల్. పాండు, కార్యదర్శులు, జాయింట్ సెక్రటరీ ఇతర అసోసియేషన్ సభ్యులు న్యాయవాదులు హైకోర్ట్ సిబ్బంది కుటుంబ సభ్యులతో కలిసి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# హైకోర్ట్ న్యాయవాది బాలకిష్టి శ్రీనివాస రెడ్డి 50వ జన్మదిన వేడుకలు




**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, సెప్టెంబర్ 06:** సమాజంలో న్యాయాన్ని కాపాడుతూ, బాధితుల పక్షాన ఉంటూ న్యాయస్థానంలో మీ వాదనలు ఎంత పదునైనవో, మీ వ్యక్తిత్వం అంత గొప్పది అని మీరు మరిన్ని విజయాలు అందుకోవాలని,చట్ట పరిధిలో మీరు చేసే ప్రతి పోరాటం విజయవంతం కావాలని, మీకు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని కోరుకుంటూ హైకోర్టు న్యాయవాది బాలకిష్టి శ్రీనివాస్ రెడ్డి గారికి హృదయపూర్వక 50వ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియచేసి శాలువాతో సత్కరించిన తోటి న్యాయవాదులు, జూనియర్ న్యాయవాదులు మరియు మిత్రులు. శ్రీనివాస్ రెడ్డి ఛాంబర్ లో ఈ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో పులి దేవేందర్,అచలనంద్ అరుగొండ, శ్రీరామ్ రెడ్డి, శ్రవణ్, శాంసుందర్, రామకృష్ణ రెడ్డి,పూంద్రు దామోదర్ రెడ్డి, పెరిచర్ల వెంకట రామరాజు, బాపట్ల కృష్ణమోహన్,మంచోజు నరేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ విమోచన జైత్రయాత్రలో పాల్గొనకుండా అక్రమ అరెస్టులు!

**విమోచన దినోత్సవాన్ని అధికారికం గా నిర్వహించాల్సిందే**

**సామాన్యుల నడ్డి విరుస్తున్న 1000 రోజుల అసమర్థ పాలన**

**బిజెపి రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు చెట్ల వెంకటేష్**



**మీడియాటూడే షాద్నగర్ సెప్టెంబర్ 06** నిజాం నిరంకుశ, రజాకార్ల పాలన నుండి ఎందరో తెలంగాణ అమరవీరుల బలిదానాల వల్ల తెలంగాణ సమాజానికి లభించిన స్వేచ్ఛ స్వాతంత్ర్యానికి, ప్రతీకగా నిర్వహించాల్సిన విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకొని బీజేపీ ఆధ్వర్యంలో తలపెట్టిన తెలంగాణ విమోచన జైత్రయాత్రలో పాల్గొనకుండా నాయకులు కార్యకర్తలను అక్రమ అరెస్టులు చేయడం కాంగ్రెస్ ప్రభుత్వ దుర్మార్గపు రజాకార్ల పాలన కు నిదర్శనం అని బిజెపి రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు చెట్ల వెంకటేష్ అన్నారు వారితో పాటు నాగులపల్లి డిప్యూటీ సర్పంచ్ సుమన్ గౌడ్ గంద్రతి శివశంకర్ రాఘవేందర్ శ్రీనాథ్ రాజు తదితరులని అరెస్టు చేశారు ,ప్రజాస్వామ్య పద్ధతిలో బీజేపీ చేపడుతున్న కార్యక్రమాలను అడ్డుకునేందుకు అక్రమ అరెస్టులు, నిర్బంధాలు చేయడం సరికాదన్నారు. అరెస్టులు చేసి, బెదిరించి బీజేపీ కార్యకర్తలు ను బయటపెట్టలేరని, ప్రజలు బీజేపీ చేస్తున్న పోరాటాలను గమనిస్తున్నారని హెచ్చరించారు. తెలంగాణ విమోచన కోసం పోరాడిన వీరుల త్యాగాలను ప్రజలకు తెలియజేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ప్రభుత్వం ఎన్ని అడ్డంకులు సృష్టించినా వెనక్కి తగ్గకుండా ప్రజల పక్షాన బీజేపీ పోరాటాన్ని కొనసాగిస్తుందని కాంగ్రెస్ పాలన లో అమరవీరుల త్యాగాలకు విలువ లేదు అన్నారు

# నీర్నెంల సర్పంచ్ కందిమల్ల గోపాల్ రెడ్డి సతీమణి ప్రేమలత అనారోగ్యంతో మృతి



**యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే,సెప్టెంబర్ 06:రామన్నపేట,ప్రతినిధి** రామన్నపేట మండలం నీర్నేముల గ్రామ సర్పంచ్ కందిమల్ల గోపాల్ రెడ్డి సతీమణి కందిమల్ల ప్రేమలత అనారోగ్యంతో మరణించగా వారి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించిన ప్రభుత్వ విప్ నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పున్న జగన్మోహన్,సింగల్ విండో చైర్మన్ నంద్యాల బిక్షం రెడ్డి,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మొహమ్మద్ జమీరొద్దీన్,మొహమ్మద్ రెహాన్,మొహమ్మద్ అక్రమ్, నరసింహ,ప్రవీణ్ కుమార్,సత్య ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

మీడియా టుడే
సోమవారం, సెప్టెంబర్ 7, 2026

# ఇందిరా పార్క్ మహా ధర్నాకు భారీగా తరలిన కాంగ్రెస్ శ్రేణులు





**బాలాపూర్ (మీడియాటుడే ప్రతినిధి ) సెప్టెంబర్ 06 న్యూస్**

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు (ఎంఎల్‌సీ) మహేష్ కుమార్ గౌడ్ గారి ఆదేశాల మేరకు, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు చల్లా నరసింహారెడ్డి గారు, మహేశ్వరం నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి గారి ఆదేశాల మేరకు ఈరోజు ఇందిరా పార్క్ వద్ద నిర్వహించనున్న భారీ మహా ధర్నాకు కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున తరలివెళ్లాయి. ఈ సందర్భంగా మీర్పేట్ డివిజన్ అధ్యక్షులు చల్లా బాల్ రెడ్డి గారు భారీ వాహనాలకు జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు సిద్ధార్థ శ్రీశైలం గారు, మీర్పేట్ డివిజన్ సురేందర్ రెడ్డి గారు, మాజీ కార్పొరేటర్ పోరెడ్డి భాస్కర్ రెడ్డ. గారు, మాజీ ఎంపీటీసీ సిద్దాల దశరథ గారు, రంగారెడ్డి జిల్లా జనరల్ సెక్రెటరీ ఎరుకల వెంకటేశ్వర్ గౌడ్ గారు, సెక్రెటరీ శేఖర్ రెడ్డి గారు, ఎస్ఎస్ఎల్ డిపార్ట్మెంట్ ప్రకాష్ గారు, హనుమాన్ టెంపుల్ డైరెక్టర్ సంతోష్ గారు, కంటెస్టెంట్ కార్పొరేటర్లు వెంకటేష్ గారు, కుమార్ గారు, పరశురాం గారు, సైదులు యాదవ్ గారు, మీర్పేట్ సీనియర్ నాయకులు రవీందర్ గారు, రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య ఉపాధ్యక్షులు మనోహర్ గారు, ప్రభు లింగం గారు, కోటేశ్వరరావు గారు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు శ్రీనివాస్ గారు, శ్రీకాంత్ గారు పాల్గొన్నారు. అలాగే జచీ= టీం తరఫున విజయవర్ధన్ రెడ్డి గారు, భాస్కర్ గారు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# చలో ఇందిరా పార్క్ ధర్నా చౌక్‌లో పాల్గొన్న డాక్టర్స్ కాలనీ డివిజన్ కాంగ్రెస్ నాయకులు

**బాలాపూర్ (మీడియాటుడే ప్రతినిధి ) సెప్టెంబర్ 06 న్యూస్**



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారు, టీపీసీసీ అధ్యక్షులు శ్రీ మహేష్ కుమార్ గౌడ్ గారు, మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి శ్రీ కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి గారు, టీపీసీసీ సభ్యులు దేప భాస్కర్ రెడ్డి గారి పిలుపు మేరకు నిర్వహించిన చలో ఇందిరా పార్క్ ధర్నా చౌక్ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గంలోని డాక్టర్స్ కాలనీ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో కార్యక్రమానికి హాజరై తమ సంఘీభావాన్ని తెలియజేశారు.

# పశు ఔషధ బ్యాంక్‌నకు 40 వేల విలువైన యంత్ర విరాళం

**డా వై వెంకటరమణారెడ్డి దాతృత్వం వెలకట్టలేనిది**

**కోదాడ, సెప్టెంబర్ 06 (మీడియా టుడే)–:**



కోదాడ పట్టణం ప్రాంతీయ పశువైద్యశాల పశు ఔషధ బ్యాంక్ న కు 40 వేల రూపాయల విలువైన శస్త్ర చికిత్స యంత్రాన్ని విరాళంగా అందించిన , అమెరికా నివాసి డా వై వెంకటరమణారెడ్డి. ఈ సందర్భంగా అసిస్టెంట్ డైరెక్టర్ డా పి పెంటయ్య మాట్లాడుతూ, పశువైద్య విద్యార్థుల 1990 బ్యాచ్ కి చెందిన తన సహపాఠి డా వై వెంకటరమణా రెడ్డి సుమారు రెండు సంవత్సరాల క్రితం పశు ఔషధ బ్యాంక్ ప్రారంభంలో ఖనిజ లవణ మిశ్రమానికి 50 వేల రూపాయలు ఇవ్వగా అది ఈరోజు కొన్ని వేల మంది రైతులకు లాభసాటి గా మారి అదనపు ఆదాయాన్ని ఇస్తుంది అన్నారు. ఈ మధ్యకాలంలో ప్రాంతీయ పశువైద్యశాల లో అన్ని రకాల శస్త్ర చికిత్సలు విజయవంతంగా నిర్వహిస్తుండగా ఆపరేషన్ సమయంలో రక్త స్రావం అరికట్టడానికి బాగా శ్రమించాల్సి రావడం జరుగుతుంది అని , ఒక ఎలక్ట్రోసర్జికల్ జనరేటర్ యంత్రం ఉన్నట్లయితే ఈ సమస్యను అధిగమించి మరింత సమర్థవంతంగా రక్త స్రావం జరుగకుండా శస్త్ర చికిత్సలు నిర్వహించవచ్చనే ఆలోచనతో క్లాస్ మేట్స్ గ్రూప్ లో సహకారం కోసం కోరగా తక్షణమే స్పందించిన డా వై వెంకట రమణా రెడ్డి తాను ఆ యంత్రాన్ని విరాళంగా అందిస్తానని హామీ ఇచ్చి వెంటనే యంత్రం కొనుగోలుకి 40 వేల రూపాయలను చెల్లించి యంత్రానికి ఆర్డర్ పెట్టడం జరిగింది చదివిన చదువు, చేసే సేవ అన్నీ జంతువుల కోసమే అయినా నోరులేని మూగ జీవాలకు మరింత మెరుగైన సేవలందించడానికి రెండవసారి తన దాతృత్వాన్ని అందించిన డా వై వెంకటరమణా రెడ్డి దయాగుణం ఎంతో అభినందనీయం అన్నారు.

# ఉద్యమకారుడు పల్లె రవికి నివాళులర్పించిన ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాస్ రెడ్డి

**మహబూబ్‌నగర్, సెప్టెంబర్ 06 (మీడియా టుడే):**



మలిదశ తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలకంగా పనిచేసిన ఉద్యమకారుడు పల్లె రవి నిన్న రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ఈ విషయాన్ని స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న ప్రభుత్వ విప్, మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి నేడు పల్లె రవి నివాసానికి వెళ్లి ఆయన పార్థివదేహానికి నివాళు లర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మలిదశ తెలంగాణ ఉద్యమంలో పల్లె రవితో కలిసి పనిచేసిన అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ఉద్యమంలో తనతో కలిసి పనిచేసిన పల్లె రవిని కోల్పోవడం అత్యంత దురదృష్టకరమని, ఆయన మృతి తనను ఎంతో బాధించిందని తెలిపారు. ఈ విషాద సమయంలో పల్లె రవి కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఆయన వెంట ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సిరాజ్ ఖాద్రీ, నాయకులు మైత్రి యాదయ్య తదితరులు ఉన్నారు.

# మృతుడి కుటుంబానికి 'మల్లెల' ఫౌండేషన్ అండ..!

**జలగం ఎల్లయ్య కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత**

**కొరపాక అంజి ఆధ్వర్యంలో కార్యక్రమం**

**కష్టకాలంలో బాధిత కుటుంబాలకు అండగా ఫౌండేషన్**

**మీడియా టుడే ప్రతినిధి, ఉప్పల్, సెప్టెంబర్ 06:**



నాచారం విలేజ్‌కు చెందిన జలగం ఎల్లయ్య మృతి చెందిన విషయం తెలుసుకున్న మల్లెల నర్సింగ్ రావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆయన కుటుంబానికి ఆర్థిక సాయం అందించారు. మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు కొరపాక అంజి ఆధ్వర్యంలో ఈ సాయం అందజేశారు. కష్టకాలంలో బాధిత కుటుంబాలకు అండగా నిలవడమే లక్ష్యంగా ఫౌండేషన్ సేవా కార్యక్రమాలు కొనసాగిస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ డివిజన్ సీనియర్ బీఆర్ఎస్ నాయకుడు పొన్నాల మహేందర్, నాచారం డివిజన్ ఎమ్మార్పీఎస్ నాయకులు చింత మధు, మోతే సురేష్, తాళ్లపల్లి మహేష్, కందుల రాజు, కోటూరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# గీతంలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం




**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, సెప్టెంబర్ 6 :** హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, స్టూడెంట్ లైఫ్ ఆధ్వర్యంలో శనివారం ఉపాధ్యాయ దినోత్సవం 2026ను ఘనంగా నిర్వహించింది. తమ సంస్థలోని అధ్యాపక బృందానికి ఈ సందర్భంగా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసింది. ప్రముఖ భారతీయ తత్వవేత్త, రాజనీతిజ్ఞుడు, భారత మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ కు పుష్పాంజలి ఘటించడంతో ఈ కార్యక్రమం ప్రారంభమైంది. విద్యారంగానికి, ప్రజా జీవితానికి ఆయన చేసిన సేవలు తరతరాలకు స్ఫూర్తినిస్తూనే ఉన్నాయి. ఎంతో మంది విద్యార్థులకు స్ఫూర్తినిచ్చి, మార్గనిర్దేశం చేసి, వారి జీవితాలను తీర్చిదిద్దే ఉపాధ్యాయుల అమూల్యమైన సేవలను ఈ వేడుక గౌరవించింది. ఈ కార్యక్రమం అధ్యాపక బృందానికి వారి దినచర్య నుంచి విరామం తీసుకుని, ప్రశంసలు, సంగీతం, నవ్వులు, మరపురాని క్షణాలతో నిండిన ఒక రోజును ఆస్వాదించే అవకాశాన్ని కల్పించింది. ఉపాధ్యాయ వర్గం అందించిన జ్ఞానం, ప్రోత్సాహం, మార్గదర్శకత్వం, స్ఫూర్తి పట్ల తమ ప్రశంసలను వ్యక్తం చేస్తూ, విద్యార్థులు, సిబ్బంది, అధ్యాపక బృందం కృతజ్ఞతా భావంతో పలు ఆసక్తికరమైన ప్రదర్శనల ద్వారా ఈ వేడుకలలో చురుకుగా పాల్గొన్నారు. అత్యుత్తమ పనితీరు కనబరిచిన ఉద్యోగులను శాలువాలు, జ్ఞాపికలు, నగదు పురస్కారాలతో యాజమాన్యం సత్కరించింది. యువ మేధస్సులను తీర్చిదిద్దడంలో, ప్రతిరోజూ విద్యార్థుల జీవితాలలో అర్థవంతమైన మార్పును తీసుకురావడంలో వారి అచంచలమైన నిబద్ధతను గుర్తిస్తూ, గీతం యొక్క అంకితభావం గల అధ్యాపక బృందానికి ఈ వేడుక ఒక హృదయపూర్వక నివాళి.

# హామీలు మరిచిన రేవంత్ సర్కార్

**- బీఆర్ఎస్ నేతల ఆగ్రహం**

**పోలీసులు, మున్సిపల్ ఉద్యోగులు, ఆటో డ్రైవర్లకు ఇచ్చిన హామీలు ఏమయ్యాయి?**

**బాలాపూర్ (మీడియాటుడే ప్రతినిధి ) సెప్టెంబర్ 06 న్యూస్**

మహేశ్వరం నియోజకవర్గం । బాలాపూర్ 62వ డివిజన్ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అధికారంలోకి వచ్చిన తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని బీఆర్ఎస్ నాయకులు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గారి ఆదేశాల మేరకు, మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే శ్రీమతి సబితా ఇంద్రారెడ్డి గారి ఆధ్వర్యంలో బాలాపూర్ 62వ డివిజన్‌లో రేవంత్ సర్కార్ హామీల అమలుపై నిరసన కార్యక్రమం నిర్వహించారు.

**పోలీసులకు ఇచ్చిన హామీలు ఏమయ్యాయి?**

పోలీసు శాఖలో పనిచేస్తున్న సిబ్బందికి వారానికి ఒకరోజు సెలవు ఇస్తామని ఇచ్చిన హామీ ఏమైందని బీఆర్ఎస్ నాయకులు ప్రశ్నించారు. అలాగే పోలీసు ఉద్యోగులు, వారి కుటుంబాల పిల్లలకు మెరుగైన విద్య అందించేందుకు రంగారెడ్డి, నల్గొండ జిల్లాల్లో ఉన్నత విద్యా పాఠశాలలు ఏర్పాటు చేసి నాణ్యమైన విద్యను ఉచితంగా అందిస్తామని చెప్పిన మాట ఏమైందని నిలదీశారు. పోలీసు సిబ్బందికి ఇస్తామని చెప్పిన టీఏ, డీఏలు, ప్రమోషన్లు, ఉద్యోగ విరమణ అనంతరం రావాల్సిన బకాయిలు తదితర అంశాలపై ప్రభుత్వం ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. "ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు గుర్తున్నాయా? అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీలను ఎందుకు అమలు చేయడం లేదు?" అంటూ పోలీసు సిబ్బంది తరఫున బీఆర్ఎస్ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు.

**ఈ సమస్యలపై బాలాపూర్ ఏసీపీ గారికి వినతిపత్రం అందజేశారు.**

**ఆటో డ్రైవర్లకు ఏడాదికి ?12,000 హామీ ఏమైంది?**

ఆటో డ్రైవర్లకు ఎన్నికల సమయంలో ఇచ్చిన సంవత్సరానికి ?12,000 ఆర్థిక సహాయం హామీని కూడా ప్రభుత్వం మరిచిపోయిందని నాయకులు విమర్శించారు. నెలకు ?1,000 చొప్పున అందజేస్తామని చెప్పి, ఇప్పటి వరకు ఏ నెల అయినా ఆటో డ్రైవర్ల కుటుంబాలకు ఆ ?1,000 అందించారా? అని ప్రశ్నించారు. ఆటో డ్రైవర్ల కుటుంబాలకు ఇచ్చిన హామీని అమలు చేయకుండా వెయ్యి రోజుల పాలన సంబరాలు జరుపుకోవడం విడ్డూరంగా ఉందని బీఆర్ఎస్ నాయకులు మండిపడ్డారు.

"ముందుగా ఆటో డ్రైవర్ల కుటుంబాలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోండి. ఆ తర్వాత వెయ్యి రోజుల సంబరాలు చేసుకోండి" అని డిమాండ్ చేశారు.

**మున్సిపల్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి**

మున్సిపల్ శాఖలో పనిచేస్తున్న ఉద్యోగులకు ఇచ్చిన హామీలను కూడా ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. మున్సిపల్ ఉద్యోగుల పిల్లలకు నాణ్యమైన విద్య అందించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవడంతో పాటు, ఉద్యోగులకు రావాల్సిన టీఏ, డీఏలు, ప్రమోషన్లు, పదవీ విరమణ అనంతరం రావాల్సిన బకాయిలను వెంటనే చెల్లించాలని కోరారు.

**బాలాపూర్ బస్తీ దవాఖానాలో వైద్య సేవలు మెరుగుపర్చాలి**

గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో బాలాపూర్‌ను డయాగ్నస్టిక్ హబ్‌గా అభివృద్ధి చేసి 134 రకాల పరీక్షలను ఉచితంగా అందించే విధంగా చర్యలు తీసుకున్నామని నాయకులు గుర్తుచేశారు. ప్రస్తుతం బస్తీ దవాఖానాలో



అవసరమైన మందులు, వైద్య పరీక్షలు అందుబాటులో లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా షుగర్‌కు సంబంధించిన మందులు కూడా అందుబాటులో లేవని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. తక్షణమే అన్ని రకాల అవసరమైన మందులు, డయాగ్నస్టిక్ సేవలు, ప్రజలకు అవసరమైన వైద్య సదుపాయాలను అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రభుత్వం సంబరాలు చేసుకోవడం సరికాదని, ప్రతి హామీని నెరవేర్చే వరకు ప్రజల పక్షాన బీఆర్ఎస్ పోరాటం కొనసాగిస్తుందని నాయకులు స్పష్టం చేశారు. ప్రజల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించకపోతే, ప్రజలను కలుపుకుని పెద్ద ఎత్తున ఉద్యమం నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బడంగ్‌పేట్ సర్కిల్ పరిధిలోని బాలాపూర్ డివిజన్, బడంగ్‌పేట్ డివిజన్, నాదర్‌గుల్ డివిజన్‌లకు చెందిన బీఆర్ఎస్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# యువజన భారీ ప్రదర్శన, బహిరంగ సభను జయప్రదం చేయండి

**ఏఐవైఎఫ్ - యువత తలుచుకుంటే ఏదైనా సాధించగలరు : ఏఐవైఎఫ్ మాజీ అధ్యక్షులు ఎల్లంకి మహేష్**

**మీడియా టుడే వలిగొండ సెప్టెంబర్ : 06**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని దుప్పల్లి గ్రామంలో ఏఐవైఎఫ్ ప్రచారజాత ను ప్రారంభించి జెండా ఊపిన ఏఐవైఎఫ్ మాజీ నాయకులు కామ్రేడ్ బాలగోని సత్యనారాయణఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా మాజీ అధ్యక్షులు ఎల్లంకి మహేష్ మాట్లాడుతూబీహార్‌లో విద్యార్థులు, నిరుద్యోగుల నిరసన సందర్భంగా ఆరేళ్ల బాలుడు మీడియా ముందు తనకు అర్థమైన రీతిలో విద్య, ఉద్యోగాలు, భవిష్యత్తుపై ప్రశ్నించిన ఘటనను ప్రస్తావిస్తూ, ఒక చిన్నారి ప్రశ్నను కూడా ప్రభుత్వ యంత్రాంగం సహించలేని పరిస్థితి ప్రజాస్వామ్యానికి ఆందోళనకర సంకేతమన్నారు. ప్రశ్నించడం నేరం కాదని, నిరసన వ్యక్తం చేయడం ప్రజాస్వామ్య హక్కు అని స్పష్టం చేశారు. "అరెస్ట్ చేయలేదు, భద్రత కోసం తరలించాం" అనే వివరణతో ప్రజల్లో తలెత్తిన సందేహాలు తొలగిపోవని, యువత ప్రశ్నలకు పోలీసు బలంతో కాకుండా పాలనలో జవాబుదారీతనంతో సమాధానం చెప్పాలని అని అన్నారు. దేశంలో లక్షలాది మంది యువత ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్నారు. అయితే ప్రభుత్వ శాఖల్లో భారీ సంఖ్యలో పోస్టులు ఖాళీగా ఉన్నాయి. దేశ ప్రధాని నరేంద్ర మోడీ ప్రతిఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని వాగ్దానం చేశారు, ఈ 12 సంవత్సరాల కాలంలో 24 కోట్ల ఉద్యోగాలు ఇవ్వాలి కానీ కనీసం 20 లక్షల ఉద్యోగాలు కూడా ఇవ్వకుండా యువతను మోసం చేసే ప్రధానిగా మిగిలారు. ఉద్యోగ ఉపాధి అవకాశాల కోసం, పకృతి సంపద ప్రజలకు దక్కాలని, "భగత్ సింగ్ నేషనల్ ఎంప్లాయిమెంట్ గ్యారంటీ యాక్ట్" ను (దీబీజు+ఊా) రూపొందించి అమలు చేయాలని ఏఐవైఎఫ్ డిమాండ్ చేస్తుందని అన్నారు. అలాగే సెప్టెంబర్ 8, 9, 10 తేదీలలో యాదగిరిగుట్టలో జరిగే ూా౯ఖీ తెలంగాణ రాష్ట్ర 3వ మహాసభలను విజయవంతం చేయాలని, యువత, విద్యార్థులు, ప్రజాస్వామ్యవాదులు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఎలగందుల అంజయ్య ఏఐవైఎఫ్ మాజీ నాయకులు మాట్లాడుతూ దేశ సంపద సహజ వనరులు పుష్కలంగా ఉన్నాయని మానవ వనరులకు కొదవలేదు అని అన్నారు. సాంకేతిక రంగాలలో విప్లవాత్మక మార్పులకు అనుగుణంగా యువతను, విజ్ఞానవంతులను చేసి సమాజాభివృద్ధిలో




భాగస్వాములను చెయ్యాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ మాజీ నాయకులు కట్ల యాదగిరి, నరిగె యాదయ్య, అంబటి అంజయ్య, ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు మొగుళ్ళ శేఖర్ రెడ్డి, ఏఐవైఎఫ్ మండల అధ్యక్ష కార్యదర్శులు మారోజు నరసింహ చారి, సుద్దాల సాయికుమార్, మండల సమితి సభ్యులు కన్నబోయిన పృధ్వీరాజ్, మెట్టు లక్ష్మీనారాయణ, మునుగోటి చంద్రం, ఏఐఎస్ఎఫ్ మండల కన్వీనర్ బాలగోని మత్స్యగిరి, కావేటి సుధాకర్ , నోముల నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్‌లో ఎమ్మార్పీఎస్‌కు కొత్త జోష్.. నూతన మండల కమిటీ ఎన్నిక

**మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు సంస్థాగత నిర్మాణానికి శ్రీకారం**

**కోరపాక అంజి మాదిగ ఆధ్వర్యంలో కమిటీ ఎన్నిక - నాయకత్వాన్ని బలోపేతం చేయాలని పిలుపు**



**మీడియా టుడే ప్రతినిధి,ఉప్పల్ సెప్టెంబర్ 06:** పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు, మండల ఇంచార్జ్ కోరపాక అంజి మాదిగ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ సంస్థాగత నిర్మాణంలో భాగంగా ఉప్పల్ ఎమ్మార్పీఎస్ మండల కమిటీ ఎన్నిక నిర్వహించారు. ఉప్పల్ నియోజకవర్గ కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశానికి జిల్లా ఇంచార్జ్లు తిప్పారపు లక్ష్మణ్ మాదిగ, కేశపాగ రాంచందర్ మాదిగ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. జిల్లా మాజీ అధ్యక్షులు పంగ ప్రణయ్ కుమార్ మాదిగ సమావేశానికి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఉప్పల్ మండలంలో పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ నాయకత్వాన్ని మరింత బలోపేతం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. అనంతరం ఉప్పల్ ఎమ్మార్పీఎస్ మండల నూతన కమిటీని ప్రకటించారు. మండల అధ్యక్షుడిగా మిద్దెపాక క్రాంతి మాదిగ, ప్రధాన కార్యదర్శిగా దాసరి యాదగిరి, ఉపాధ్యక్షులుగా చిలుకూరి శ్రీకాంత్, మోతె సురేష్ మాదిగ, కోరపాక యోగేష్ మాదిగ, జి. మహేష్ బాబులను ఎన్నుకున్నారు. ఈ కార్యవర్గ సభ్యులుగా తాళ్లపల్లి మహేష్, కందుల రాజు, చింత మధు తదితరులను నియమించారు. నూతన కమిటీ సభ్యులు ఎమ్మార్పీఎస్ సంస్థాగత బలోపేతానికి, పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో ముందుకు సాగేందుకు కృషి చేస్తామని తెలిపారు.

## లక్నెపల్లి లో ప్రత్యేక అవగాహన కల్పిస్తున్న ఎస్ఐఆర్ స్టేషన్ ను పరిశీలించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



**వరంగల్, సెప్టెంబర్ 6 (మీడియా టుడే):**
నర్సంపేట మండలం లక్ష్నపల్లిలో జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో నిర్వహిస్తున్న ఎస్ఐఆర్ పై ప్రత్యేక అవగాహన నిర్వహిస్తున్న పోలింగ్ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, ఐఏఎస్ ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా స్పెషల్ కంపెయిన్ డే లో పోలింగ్ కేంద్రాలలో ఎస్ఐఆర్ ప్రక్రియ నిర్వహణ, పనితీరును కలెక్టర్ పరిశీలించారు. ఓటర్లకు అందిస్తున్న సేవలు, సంబంధిత దరఖాస్తులు మరియు ప్రక్రియ పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని నిబంధనలకు అనుగుణంగా, ఫారం 6,7,8 లను అందుబాటులో ఉండేలా చూడాలని,నిర్దేశించిన సమయంలో ప్రజలకు అందుబాటులో ఉంటూ, ఎలాంటి లోపాలకు తావులేకుండా నిర్వహించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ప్రజలకు అవసరమైన సమాచారం అందిస్తూ, వారి సందేహాలను నివృత్తి చేసి ప్రక్రియను సజావుగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. శని,ఆదివారాల్లో నిర్వహించినాఎస్ఐఆర్ (ా×=) ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించనైనదని, మళ్ళీ ఈ నెల 12,13 తేదీలలో కుండా ఎస్ ఐ ఆర్ పై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ అవగాహన్ని ఏదేని సందేహాలు ఉన్న ఓటర్లు ఉపయోగించు కోవాలని వారు అన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ వెంట నర్సంపేట ఆర్డీవో ఉమారాణి, నర్సంపేట తహసిల్దార్ రవిచంద్ర రెడ్డి తదితరులు ఉన్నారు.

## 1000 రోజుల్లో పాలనపై విజయోత్సవ ర్యాలీ పదేళ్లలో చేయనిది 1000 రోజుల్లో చేశాం

**అచ్చంపేట ను అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలపడమే నా లక్ష్యం.**

**టిఆర్ఎస్ బిజెపి బాకీ కార్డు చేత పట్టుకుని ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ ప్రజా ప్రభుత్వం పై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారు.**

**ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ.**



**మీడియా టుడే నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (సెప్టెంబర్ 6):**
నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట పట్టణంలో కాంగ్రెస్ పార్టీ వెయ్యి రోజుల పాలనపై టిపిసిసి ఉపాధ్యక్షులు డిసిసి అధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ఆధ్వర్యంలో ఆదివారం నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట మండలంలోని హాజీపూర్ చౌరస్తా నుంచి అచ్చంపేట పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వరకు విజయోత్సవర్యాలని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అచ్చంపేట పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ అచ్చంపేటలో అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలబడమే నా లక్ష్యమని 10 ఏళ్లలో చేయనిది 1000 రోజుల్లో చేసి చూపించామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ ఫలాలు ఈ ప్రతిపక్ష నాయకులకు కంటికి కనపడుతలేదా అని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనలో ఇందిరమ్మ ఇల్లు, సన్నబియ్యం,కొత్త రేషన్ కార్డుల పంపిణీ అమలు చేసిందని, కాంగ్రెస్ ప్రజాపాలనకు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, రైతు భరోసా రుణమాఫీ, వంటి పథకాలతో ప్రజలకు ప్రభుత్వం అండగా నిలుస్తోందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ ముందుకు సాగుతోంది అన్నారు. ఇట్టి బైక్ ర్యాలీ కార్యక్రమంలో అచ్చంపేటనియోజకవర్గం నుండి అన్ని మండలాల కాంగ్రెస్ పార్టీ మరియు యూత్ కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని ఘనంగా సన్మానించిన మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వేపూరి తిరపతమ్మ సుధీర్.

**నడిగూడెం, సెప్టెంబర్ 06(మీడియా టుడే)-:**



ఆదివారం మునగాల మండలం కృష్ణ నగర్ నుండి నడిగూడెం రామాపురం మీదుగా నడుస్తున్న =9 లిఫ్ట్ వద్ద జరుగుతున్న పనులు పరిశీలించడానికి వచ్చిన రాష్ట్ర భారీ నీటు పారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ నలమాధ ఉత్తమ్ కుమార్ రెడ్డిని కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్ గజమాలతో మంత్రిని ఘనంగా సన్మానించారు. ఎమ్మెల్యేలు గా మంత్రిగా ఎంపీగా మాజీ పిసిసి అధ్యక్షుడిగా 32 సంవత్సరాలుగా అవినీతిలేకుండా ఇచ్చిన మాట నిలబెట్టుకుంటూ ప్రజలకు అందుబాటులో ఉంటూ రోజుకు 18 గంటలు రైతుల కోసం విద్యార్థుల కోసం అనునిత్యం అభివృద్ధి కోసం భావితరాల బాగు కోసం శ్రమిస్తూ సన్న బియ్యం రేషన్ కార్డులు ప్రాజెక్టులు రోడ్లు నవోదయ ఇంటిగ్రేటెడ్ స్కూల్ లు వంద పడకల ఆసుపత్రి నూతన కోర్టు భవనం ఎత్తిపోత పథకాలు సబ్ స్టేషన్ లు ద్వారా రెండు నియోజకవర్గాలను అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో నడుపుతున్న ఘనత మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి లకే దక్కుతుందని వారి నాయకత్వంలో రెండు నియోజకవర్గాలు మరింత అభివృద్ధి లో రాష్ట్రాల్లో నెంబర్ వన్ స్థానంలో దూసుకుపోతుందన్నారు వారి వెంట మండల పార్టీ అధ్యక్షుడు మొక్క బిక్షపతి సర్పంచ్ ఫోరం అధ్యక్షుడు బూత్కూరి వెంకటరెడ్డి ఉప సర్పంచ్ ఎలుగురి నాగరాజు వార్డ్ మెంబర్ లు దున్న శ్రీకాంత్ షేక్ నజియా రియాజ్ కృష్ణానగర్ సర్పంచ్ బేతంలలిత రాంరెడ్డి నాయకులు గుండు పెద్ద శ్రీను బడేటి వెంకటేశ్వర్లు కాసాని శివలింగం బాణాల నాగరాజు గోపి రెడ్డి లక్ష్మరెడ్డి గ్రామశాఖ అధ్యక్షులు సూరగని భద్రజి గౌడ్ నడిగూడెం యూత్ అధ్యక్షులు పల్లపు గోపాల్ భారీ వెంకన్న సూరగని వేంకటేశ్వర్లు ధరవత్ రాము నాయక్ బానోత్ సైదా నాయక్ ఆలవాల రామారావు సాయి బాల్ సింగ్ తదితరులు ఉన్నారు.

## కాలుష్యరహిత పటాన్‌చెరు కోసం పృథ్వీరాజ్ గారి సంకల్పం.. ఘనంగా "3కె రన్ -- రన్ ఫర్ నేచర్"

**పొల్యూషన్ ఫ్రీ పటాన్‌చెరు సీజన్-2కు విశేష స్పందన.. భారీగా పాల్గొన్న యువత, మహిళలు, విద్యార్థులు, ప్రజలు**




**పటాన్‌చెరు ప్రతినిధి, మీడియా టుడే, సెప్టెంబర్ 6 :**
పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో అవగాహన పెంపొందించడం, కాలుష్య నియంత్రణలో ప్రజల భాగస్వామ్యాన్ని పెంచడం, ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని ప్రోత్సహించడం లక్ష్యంగా ఎండీర్ ఫౌండేషన్ కో-ఫౌండర్ మాద్రి పృథ్వీరాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన "3కె రన్ -- పొల్యూషన్ ఫ్రీ పటాన్‌చెరు సీజన్-2 -- రన్ ఫర్ నేచర్" కార్యక్రమం ఆదివారం ఘనంగా జరిగింది. పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని జేపీ ఫార్మ్స్, ఓఆర్ఆర్ సర్వీస్ రోడ్ సమీపంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, ఎమ్మెల్సీ అంజిరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై జెండా ఊపి 3కె రన్‌ను ప్రారంభించారు. కార్యక్రమానికి నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు తరలివచ్చారు. యువత, మహిళలు, విద్యార్థులు, చిన్నారులు, సీనియర్ సిటిజన్లు, ప్రభుత్వ ఉద్యోగులు, పరిశ్రమల ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థల సభ్యులు ఉత్సాహంగా పాల్గొన్నారు. వివిధ పారిశ్రామిక ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రతినిధులు పాల్గొనడం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. "రన్ ఫర్ నేచర్" సందేశంతో సాగిన 3కె రన్‌లో పాల్గొన్న వారు పర్యావరణ పరిరక్షణకు సంబంధించిన ప్లకార్డులు, నినాదాలతో ప్రజల్లో చైతన్యం కల్పించారు. ఈ సందర్భంగా ఎండీర్ ఫౌండేషన్ కో-ఫౌండర్ మాద్రి పృథ్వీరాజ్ మాట్లాడుతూ, పారిశ్రామికంగా వేగంగా అభివృద్ధి చెందుతున్న పటాన్‌చెరులో ఆర్థిక అభివృద్ధితో పాటు పర్యావరణ పరిరక్షణకు కూడా సమాన ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు.

### మొక్కల పంపిణీ.. పర్యావరణ పరిరక్షణకు ప్రతీక

కార్యక్రమంలో పాల్గొన్న వారికి ధ్రువపత్రాలను అందజేయడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు ప్రతీకగా మొక్కలను పంపిణీ చేశారు."మొక్కలు నాటడం ప్రారంభం మాత్రమే.. దాన్ని పెంచి సంరక్షించడమే అసలైన బాధ్యత" అనే సందేశంతో ప్రతి ఒక్కరూ తమ పరిసరాల్లో మొక్కలను నాటి వాటిని సంరక్షించాలని నిర్వాహకులు సూచించారు. 3కె రన్ ద్వారా ఒకవైపు ఆరోగ్యంపై అవగాహన పెంచుతూ, మరోవైపు పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో బాధ్యతను పెంపొందించడం కార్యక్రమం ప్రధాన లక్ష్యంగా నిలిచింది. పటాన్‌చెరు నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు ఉత్సాహంగా రన్‌లో పాల్గొనడంతో కార్యక్రమ ప్రాంగణం సందడిగా మారింది. యువత పెద్ద సంఖ్యలో పాల్గొనడం, మహిళలు మరియు విద్యార్థులు ఉత్సాహంగా రన్‌లో పాల్గొనడం పర్యావరణ సందేశం పట్ల ప్రజల్లో పెరుగుతున్న ఆసక్తికి నిదర్శనంగా నిలిచింది. ఆరోగ్యం, పర్యావరణం రెండింటినీ కలిపి నిర్వహించిన ఈ కార్యక్రమం ప్రజల్లో సానుకూల స్పందనను తీసుకువచ్చింది. ఈ కార్యక్రమానికి మెడికల్ పార్ట్‌నర్‌గా సహకరించి, 3కె రన్‌లో పాల్గొన్న వారి ఆరోగ్య భద్రతకు అవసరమైన వైద్య సహాయాన్ని అందించిన అమెదా హాస్పిటల్స్ యాజమాన్యానికి, వైద్యులు మరియు సిబ్బందికి మాద్రి పృథ్వీరాజ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడంలో అమెదా హాస్పిటల్స్ అందించిన సహకారం ఎంతో అభినందనీయమని ఆయన పేర్కొన్నారు. 3కె రన్‌ను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ మాద్రి పృథ్వీరాజ్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు."ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసి ప్రోత్సహించిన ప్రజాప్రతినిధులకు, సహకరించిన అధికారులు మరియు పోలీసు శాఖకు, పరిశ్రమల ప్రతినిధులకు, స్వచ్ఛంద సంస్థలకు, వాలంటీర్లకు, నిర్వాహక బృందానికి, ముఖ్యంగా పెద్ద సంఖ్యలో పాల్గొన్న యువత, మహిళలు, విద్యార్థులు, చిన్నారులు, సీనియర్ సిటిజన్లు మరియు పటాన్‌చెరు ప్రజలందరికీ ప్రత్యేక ధన్యవాదాలు" అని పృథ్వీరాజ్ తెలిపారు."మీ అందరి సహకారం, ప్రోత్సాహం వల్లే 'రన్ ఫర్ నేచర్' కార్యక్రమం ఇంతటి విజయాన్ని సాధించింది. ఇది కేవలం ఒక 3కె రన్ కాదు.. పర్యావరణ పరిరక్షణపై మనందరం కలిసికట్టుగా తీసుకున్న బాధ్యతకు ప్రతీక" అని ఆయన అన్నారు. "ఇది ముగింపు కాదు.."పొల్యూషన్ ఫ్రీ పటాన్‌చెరు" లక్ష్యాన్ని ఒక్క కార్యక్రమానికే పరిమితం చేయకుండా నిరంతర ప్రజా ఉద్యమంగా ముందుకు తీసుకెళ్లేందుకు ఎండీర్ ఫౌండేషన్ కృషి చేస్తుంది. పచ్చదనం పెంపు, పరిశుభ్రత, ప్లాస్టిక్ నియంత్రణ, పర్యావరణ పరిరక్షణ, ఆరోగ్యంపై మరిన్ని అవగాహన కార్యక్రమాలను ప్రజల భాగస్వామ్యంతో నిర్వహిస్తాం" అని పృథ్వీరాజ్ తెలిపారు.

## శివాజీ సేన జిల్లా అధ్యక్షుడిగా శివచంద్ర.



**మీడియా టుడే అచ్చంపేట (సెప్టెంబర్ 6):**
నాగర్ కర్నూలు జిల్లా శివసేన అధ్యక్షుడిగా నియమితులైన ఎస్ శివచంద్రను అచ్చంపేట బిజెపి నాయకులు పూలమాలలతో శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హిందుత్వం, ధర్మం, గోమాత పరిరక్షణ, సమాజ రక్షణ, కోసం శివచంద్ర నిరంతరం పోరాడుతున్నారని కోరుకొని యాడారు. ఆయనకు బాధ్యత దక్కడం సంతోషకరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పద్మశాలి సంఘం వనభోజనాల కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

**మిర్యాలగూడ, సెప్టెంబర్ 6 (మీడియా టుడే):**



మిర్యాలగూడ పట్టణ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో పద్మశాలి బంధు మిత్రులతో నిర్వహించిన వనభోజనాల కార్యక్రమంలో మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పద్మశాలి సంఘం సభ్యులు, బంధు మిత్రులతో ఎమ్మెల్యే ఆత్మీయంగా ముచ్చటించి, వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. సమాజంలో ఐక్యత, పరస్పర సహకారం, ఆత్మీయతను పెంపొందించేలా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినంద నీయమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. పద్మశాలి సమాజ అభివృద్ధికి, సంక్షేమానికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ అందిస్తానని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ సుధాబాలకృష్ణ, వైస్ చైర్మన్ గుడిపాటి శిరీష నవీన్, పద్మశాలి సంఘం నాయకులు, సభ్యులు, బంధు మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## స్వగ్రామం చందాపూర్ గ్రామం బోనాల ఉత్సవంలో పాల్గొన్న డీఈవో

**మీడియా టుడే అచ్చంపేట (సెప్టెంబర్ 6):**



నాగర్కర్నూల్ జిల్లా అచ్చంపేట మండలం తన స్వగ్రామమైన చందాపూర్ లో శనివారం నిర్వహించిన బోనాల వేడుకల్లో జిల్లా విద్యాధికారి ఎలిమినేటి రమేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తుశ్రద్ధలతో నిర్వహించిన ఈ వేడుకలకు గ్రామస్తులు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో హెల్మెట్ సాయిబాబా ఎలిమినేటి శివప్రసాద్ భూపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైలం ప్రాజెక్టుకు నిలిచిన వరద నీరు.



**మీడియా టుడే అచ్చంపేట (సెప్టెంబర్ 6):**
శ్రీశైలం జలాశయానికి వరద నీరు నిలిచిపోయింది. ఇన్ఫ్లో పూర్తిగా నిలిచిపోయింది అవుట్ ఫ్లో 35,315 క్యూసెక్కులు జలాశయం ప్రస్తుత నీటిమట్టం 868.80 అడుగులు ఉంది కుడిగట్టు జల విద్యుత్ కేంద్రంలో విద్యుత్ ఉత్పత్తి నిలిచిపోయింది. ఎడమ గట్టు జల విద్యుత్ కేంద్రంలో విద్యుత్ ఉత్పత్తి కొనసాగుతుంది. నాగార్జునసాగర్ కు వరద కొనసాగుతోంది ఇన్ఫ్లో 30.370 క్యూసెక్కులు 21,0 0 0 కొనసాగుతుంది. ప్రస్తుత నీటిమట్టం 535.80 అడుగులకు ఉంది

## ఎర్రవల్లిలో కాంగ్రెస్ బాకీ కార్డుతో ఇంటింటి ప్రచారం

**కాంగ్రెస్ బాకీ కార్డు పేరుతో భజన చేస్తూ వినూత్న ప్రచారం**

**ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని డిమాండ్**

**-సర్పంచ్ కవిత రాంమోహన్ రెడ్డి**




**మర్కుక్,,సెప్టెంబర్ 06, మీడియా టుడే**
సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం ఎర్రవల్లిలో ఆదివారం గ్రామ సర్పంచ్ కవిత రాంమోహన్ రెడ్డి,ఉపసర్పంచ్ సబితా కర్ణాకర్,మాజీ ఫ్యాక్స్ వైస్ చైర్మన్ కమ్మరి బాలరాజు,గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు, చింతకాయల స్వామి బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు కాంగ్రెస్ బాకీ కార్డు పేరుతో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన 6 గ్యారెంటీలను 1000 రోజుల పాలనలో ఇచ్చిన 420 హామీలను అమలు చేయడంలో విఫలమైందని ఆరోపిస్తూ,ప్రజలకు ఎంత బాకీ పడ్డారో లెక్కలతో కూడిన కరపత్రాలను పంచారు.గోవిందా హరి గోవిందా అంటూ భజనలు చేస్తూ బాకీ కార్డులు పంచారు.ఈ ఈ కార్యక్రమంలో గ్రామ బిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు నర్సింహా రెడ్డి,బాలాచారి,వార్డు సభ్యులు,సీనియర్ నాయకులు గీసు మల్లేశం,నవీన్,వెంకట్ రెడ్డి,ఉస్మాన్,జహంగీర్,బాల్ నర్సయ్య,స్వామి,గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నీటిని విడుదల చేపిస్తా

**ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి**

**నీటిని విడుదల - చేపించాలని ఎమ్మెల్యేను కోరిన మార్కెట్ చైర్ పర్సన్ వేపూరిలి తిరుపతమ్మ సుధీర్**

**నడిగూడెం, సెప్టెంబర్ 06 (మీడియా టుడే)-:**
నడిగూడెం సాగర్ కాలువ ఎల్ 34 లిఫ్టు ద్వారా నీటిని విడుదల చేసి నడిగూడెం బస్టాండ్ చెరువుకు సారంగయ్య చెరువుల ను రెండు చెరువులను నింపాలని లిఫ్ట్ ఆపరేటర్ లేనందున నీటి విడుదలకు ఇబ్బంది ఉన్నదని సమస్య ను మార్కెట్ చైర్ పర్సన్ తిరుపతమ్మ సుధీర్ కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో వెంటనే స్పందించి అధికారులతో మాట్లాడతానని సంబంధిత అధికారులను కలవమని చెప్పడంతో నీటిపారుదల శాఖ జిల్లా అధికారి రాంప్రసాద్ ను కోదాడ వ్యవసాయమార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్ కలిశారు అనంతరం ఆపరేటర్ లేనందున నీటి విడుదల చేయకపోవడంతో చెరువులు పూర్తిగా ఎండిపోయి గ్రామాల్లో తాగినీటికి నీటి ఎద్దడి ఏర్పడి ప్రజలు ఇబ్బందులు పడతారని అవసరమైతే ఆపరేటర్ కు అయ్యే ఖర్చులు ఇస్తామని చైర్ పర్సన్ తిరుపతమ్మ సుధీర్ డి ఈ కి తెలిపారు వెంటనే డి ఈ నీటిని విడుదల చేపిస్తామన్నారు చైర్ పర్సన్ వెంట స్థానిక ఉపసర్పంచ్ ఎలుగూరి నాగరాజు వార్డ్ మెంబర్ లు దున్న శ్రీకాంత్ షేక్ నజియా రియాజ్ నాయకులు గుండు శ్రీను కాసాని శివలింగం యూత్ యూత్ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు పల్లపు గోపాల్ రాము నాయక్ తదితరులు ఉన్నారు



# కేసీఆర్ వెంటనే తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలి: టీపీసీసీ సభ్యులు దేప భాస్కర్ రెడ్డి



**బాలాపూర్ (మీడియాటుడే ప్రతినిధి ) సెప్టెంబర్ 06 న్యూస్**

మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కె. చంద్రశేఖర్ రావు (కేసీఆర్) తన ఎమ్మెల్యే పదవికి వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ ధర్నా చౌక్ వద్ద నిర్వహించిన 'మహా ధర్నా' కార్యక్రమానికి మహేశ్వరం నియోజకవర్గం నుంచి భారీగా కాంగ్రెస్ శ్రేణులు తరలివచ్చాయి. టీపీసీసీ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి నాయకత్వంలో వందలాది మంది కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా దేప భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజలు గెలిపించిన ప్రజాప్రతినిధిగా, ప్రతిపక్ష నాయకుడిగా కేసీఆర్ అసెంబ్లీ సమావేశాలకు హాజరుకాకుండా, ప్రజల సమస్యలపై మాట్లాడకుండా పూర్తి బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ప్రతిపక్ష నేతగా కేసీఆర్ రూ.1.24 కోట్లకు పైగా జీతభత్యాలు తీసుకున్నప్పటికీ తన బాధ్యతలను నిర్లక్ష్యం చేశారని ఆరోపించారు.ప్రజలకు అందుబాటులో ఉండకుండా తన కర్తవ్యాన్ని విస్మరించిన కేసీఆర్‌కు ఎమ్మెల్యేగా కొనసాగేందుకు అర్హత లేదని, వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని దేప భాస్కర్ రెడ్డి డిమాండ్ చేశారు.ప్రజాపాలన అందిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై బురదజల్లేందుకు బీఆర్ఎస్ నాయకులు ప్రయత్నిస్తున్నారని ఆయన ఆరోపించారు. అయితే కాంగ్రెస్ పార్టీ పిలుపు మేరకు కేసీఆర్ వైఖరికి నిరసనగా మహేశ్వరం నియోజకవర్గం నుంచి ప్రజలు, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి మహా ధర్నాను విజయవంతం చేశారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం ముఖ్య నాయకులు, మండల/డివిజన్ అధ్యక్షులు, యువజన కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్ విభాగాల నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ పరిశోధనలో డా. ప్రవీణ్ బర్మావత్‌కు విశిష్ట గుర్తింపు

**చిలీలోని ఖుజువీ నుంచి 'రికగ్నిషన్ ఫర్ ఎక్స్‌టర్నల్ ప్రాజెక్ట్స్--2026' పురస్కారం**

**కోదాడ, సెప్టెంబర్ 06 (మీడియా టుడే)–:**



శాంటియాగో, చిలీ: అంతర్జాతీయ పరిశోధన, బాహ్య నిధులతో కూడిన ప్రాజెక్టులు, శాస్త్రీయ సహకార రంగాల్లో విశేష కృషి చేసినందుకు చిలీలోని శాంటియాగోకు చెందిన యూనివర్సిడాడ్ టెక్నోలాజికా మెట్రోపాలిటానా (Universidad Tecnolgica Metropolitana (UTEM) అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. ప్రవీణ్ బర్మావత్ కు అరుదైన గుర్తింపు లభించింది. ఖుజువీ అందించే 'బాహ్య ప్రాజెక్టులకు గుర్తింపు 2026' (»Recognition for External Projects 2026' (Reconocimiento Proyectos Externos 2026)ను ఆయన అందుకున్నారు.ఖుజువీలోని ఐవజ్ఖుతీఖువవత్‌శీ ఎవ వీవఎఅఖ్ఖులో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న డా. ప్రవీణ్ బర్మావత్ ను ఈ ప్రత్యేక గుర్తింపు కార్యక్రమానికి వ్యక్తిగతంగా ఆహ్వానించారు. ఖుజువీ రెక్టర్, అలాగే జonsortium of State Universities of Chile (CUECH) అధ్యక్షురాలు మారిసోల్ డురాన్ శాంటిస్ (Marisol Durn Santis) ఆయనకు ఈ గుర్తింపును అందజేశారు.మూడు పోస్ట్‌డాక్టోరల్ ప్రాజెక్టులకు కీలక బాధ్యతలుడా. బర్మావత్ ఖుజువీలో మూడు ANID--FONDECYT పోస్ట్‌డాక్టోరల్ పరిశోధన ప్రాజెక్టులకు స్పాన్సరింగ్ ఇన్విస్టిగేటర్ (Investigador Patrocinante)గా వ్యవహరిస్తున్నారు. అధునాతన పదార్థాలు, థర్మల్ ఇంజినీరింగ్, శక్తి మార్పిడి, శక్తి నిల్వ వంటి కీలక సాంకేతిక రంగాలపై ఈ ప్రాజెక్టులు దృష్టి సారిస్తున్నాయి.అదేవిధంగా సౌదీ అరేబియాలోనికింగ్ ఫహద్ పెట్రోలియం, ఖనిజాల విశ్వవిద్యాలయం (KFUPM)తో కలిసి నిర్వహిస్తున్న అంతర్జాతీయ పరిశోధన ప్రాజెక్టులో ఆయన ఎక్స్‌టెర్నల్ ప్రిన్సిపల్ ఇన్విస్టిగేటర్ (ు×)గా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. పర్యావరణ అనువర్తనాల కోసం వీశవఅవ ఆధారిత అధునాతన పదార్థాల అభివృద్ధిపై ఈ పరిశోధన కొనసాగుతోంది.ఐ=ఐూ ప్రాజెక్టులోనూ అంతర్జాతీయ నిపుణుడిగాభారతదేశంలో రక్షణ పరిశోధన, అభివృద్ధి సంస్థ -- నౌకాదళ విజ్ఞాన, సాంకేతిక ప్రయోగశాల (DRDO--NSTL) నిధులతో, నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఆంధ్రప్రదేశ్ (బీ×ు ఆంధ్రప్రదేశ్) సహకారంతో జరుగుతున్న పరిశోధన ప్రాజెక్టులో డా. బర్మావత్ అంతర్జాతీయ నిపుణుడు, సహ-ప్రధాన పరిశోధకుడు (జుీ-ూ×)గా వ్యవహరిస్తున్నారు. సూపర్‌క్యావిటేటింగ్ టార్పెడోల పనితీరు, డైనమిక్స్‌పై ఈ ప్రాజెక్టు పరిశోధన సాగిస్తోంది.175కుపైగా పరిశోధనా పత్రాలుడా. ప్రవీణ్ బర్మావత్ ఇప్పటివరకు 175కుపైగా 'వెబ్ ఆఫ్ సైన్స్' ర్యాంక్‌లో సూచిక పరిశోధనా పత్రాలు ప్రచురించారు. రెండు మంజూరైన పేటెంట్లు ఆయన పేరిట ఉండగా, మూడు అకాడమిక్ పుస్తకాలకు ఎడిటర్‌గా వ్యవహరించారు. ఇంజినీరింగ్ పరిశోధన, సాంకేతిక ఆవిష్కరణ రంగాల్లో ఆయన చేస్తున్న నిరంతర కృషికి ఈ గుర్తింపు నిదర్శనంగా నిలిచింది.ఖుజువీ డిపార్ట్‌మెంట్ డి మెకానికా డైరెక్టర్ ప్రొఫెసర్ ఫెర్నాండో ఫ్యూయెంటెస్ గుటిరెజ్ (UTEM Departamento de Mecnica &iÕÃs¿£¼sY Prof. Fernando Fuentes Gutirrez) డా. బర్మావత్ ను అభినందించారు. విభాగ పరిశోధనా కార్యకలాపాలకు ఆయన అందిస్తున్న సహకారాన్ని ప్రశంసించారు. చిలీ, భారత్, సౌదీ అరేబియాతో పాటు అంతర్జాతీయ శాస్త్రీయ సమాజం మధ్య పరిశోధనా సంబంధాలను బలోపేతం చేయడంతో పాటు, బాహ్య నిధులతో కూడిన పరిశోధన, పోస్ట్‌డాక్టోరల్ పరిశోధన అభివృద్ధికి డా. బర్మావత్ చేస్తున్న కృషిని ఈ గుర్తింపు ప్రాధాన్యతను చాటిచెప్పింది.

# ముత్యాలమ్మ బోనాల పండుగ డీజే సాంగులతో మారుమోగిన రామాపురం

**చిలుకూరు సెప్టెంబర్ 06 (మీడియా టుడే–:)**



చిలుకూరు మండలంలో రామాపురం గ్రామంలో ఆదివారం బోనాల పండుగ ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా మహిళలు బోనాలతో ఊరేగింపుగా ఆలయానికి చేరుకొని అమ్మవారికి బోనం, పసుపు, కుంకుమ, చీర సారెలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు, ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని వానలు కురిసి పాడి పంటలు సమృద్ధిగా పండాలని అమ్మవారిని వేడుకున్నారు, ఈ కార్యక్రమంలో సర్పంచ్ వేమూరి సతీష్ కుమార్, ఉప సర్పంచ్ పాయిలి చంద్రశేఖర నరసింహారావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కీతా వెంకటేశ్వర్లు, మాజీ వైస్ ఎంపీపీ జనపనేని జానకి కృష్ణారావు, టిడిపి సీనియర్ నాయకులు వేమూరి సురేష్, మాజీ సర్పంచి తిపిరి శెట్టి కృష్ణ, సాక్షయ్య, రాయబారపు వెంకటేశ్వర్లు, పాయిలి కోటేశ్వరరావు, మాజీ సర్పంచ్ గంగా లింగయ్య, వార్డు నెంబర్ గన్న కోటేశ్వర్ వర్మ, కృష్ణయ్య, గన్న అశోక్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ నల్లబోతు సత్యనారాయణ,మాజీ గ్రామ శాఖ వేమూరి నాగేశ్వరరావు, బ్రహ్మయ్య, రామాలయం చైర్మన్ ఎడ్లపల్లి చిన్న వెంకయ్య, శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవాలయ చైర్మన్ నిగడాల వీరయ్య, నాయకులు, మహిళలు భక్తులు తదితరులు పాల్గొన్నారు

# విద్యా రంగంలో విశిష్ట సేవలకు డాక్టర్ కొల్లు శ్రీనివాస్ కు "శిక్షా రత్న పురస్కారం - 2026

**కాసరబాద గ్రామానికి చెందిన ప్రముఖ అధ్యాపకుడు డా. కొల్లు శ్రీనివాస్‌కు అరుదైన గౌరవం**

**నడిగూడెం, సెప్టెంబర్ 06(మీడియా టుడే)–:**



విద్యా రంగంలో విశిష్ట సేవలు అందిస్తున్న కాసరబాద గ్రామ నివాసి డా. కొల్లు శ్రీనివాస్‌కు ప్రతిష్ఠాత్మక "శిక్షా రత్న" అవార్డు లభించింది.డాక్టర్ శ్రీనివాస్ ప్రస్తుతం నడిగూడెం జూనియర్ కళాశాలలో సివిక్స్ లెక్చరర్ గా పనిచేస్తున్నాడుగురు పూజోత్సవాన్ని పురస్కరించుకొని కాన్హా శాంతి వనం వేదికగా ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో హార్ట్‌ఫుల్‌నెస్ అకాడమీ ఆఫ్ రీసెర్చ్ అండ్ ఇన్నోవేషన్ విశ్వవిద్యాలయం వారు ఈ అవార్డును ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉన్నత విద్యా మండలి చైర్మన్ వి. బాలకిష్టా రెడ్డి మరియు హరి విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ డా. ఎం. నర్సి రెడ్డి సమక్షంలో డా. శ్రీనివాస్ అవార్డును అందుకున్నారు.డా. శ్రీనివాస్ ప్రస్తుతం రాజనీతి శాస్త్ర అధ్యాపకుడిగా సేవలందిస్తూ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంలో ప్రత్యేక కృషి చేస్తున్నారు. అలాగే ూ× జిల్లా కోఆర్డినేటర్‌గా, ఇన్నోవేటివ్ టీచింగ్ ట్రైనర్‌గా బాధ్యతలు నిర్వహిస్తూ తోటి అధ్యాపకులకు ఆధునిక బోధనా పద్ధతులపై శిక్షణ అందిస్తున్నారు.అదేవిధంగా విద్యార్థులు మరియు యువతలో మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై అవగాహన కల్పించేందుకు యాంటీ డ్రగ్స్ తేర్‌నెస్ కార్యక్రమాలను నిర్వహిస్తూ సామాజిక బాధ్యతను చాటుతున్నారు.విద్యార్థుల సమగ్ర అభివృద్ధి, ఆధునిక బోధనా పద్ధతుల ప్రోత్సాహం, అధ్యాపకుల నైపుణ్యాభివృద్ధి, సామాజిక అవగాహన కార్యక్రమాల్లో డా. శ్రీనివాస్ చేస్తున్న సేవలను గుర్తించినందుకు ఈ అవార్డు దక్కడం పట్ల కాసరబాద గ్రామ ప్రజలు, విద్యార్థులు, అధ్యాపకులు మరియు మిత్రులు హర్షం వ్యక్తం చేశారు.శ్రీనివాస్ గారు నడిగూడెం గవర్నమెంట్ జూనియర్ కాలేజీలో సివిక్స్ లెక్చరర్ గా పనిచేస్తున్నరు

# కృష్ణ బృందావన్‌లో "హౌస్ ప్యానెల్ హ్యాట్రిక్ 55 ఓట్ల మెజారిటీతో ఘన విజయం



**అమీన్‌పూర్,సెప్టెంబర్6 (మీడియా టుడే):**

అమీన్‌పూర్ డివిజన్ పరిధిలోని కృష్ణ బృందావన్ కాలనీ అసోసియేషన్ ఎన్నికల్లో హౌస్ ప్యానెల్ ఘన విజయం సాధించింది. వరుసగా మూడోసారి హౌస్ ప్యానెల్ విజయం సాధించి హ్యాట్రిక్ నమోదు చేసింది. మొత్తం 307 ఓట్లు పోలవగా, హౌస్ ప్యానెల్‌కు 180 ఓట్లు లభించాయి. ప్రత్యర్థి ప్యానెల్‌పై 55 ఓట్ల మెజారిటీతో గెలుపొందింది.నూతన కార్యవర్గంలో అధ్యక్షుడిగా ప్రవీణ్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా ఉదయ్‌రెడ్డి, ఉపాధ్యక్షుడిగా శరత్, కోశాధికారిగా త్రినాథ్‌బాబు, జాయింట్ సెక్రటరీగా యోగేందర్‌రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీగా రేవంత్ ఎన్నికయ్యారు.హ్యాట్రిక్ విజయంతో కాలనీ వాసులు నూతన కార్యవర్గ సభ్యులను అభినందించారు. కాలనీ అభివృద్ధి, మౌలిక వసతుల కల్పనతో పాటు స్థానిక సమస్యల పరిష్కారానికి సమష్టిగా కృషి చేస్తామని నూతన కార్యవర్గ సభ్యులు తెలిపారు.

# కాంగ్రెస్ హామీలు నెరవేర్చాలి: గారకుంట తండాలో బిఆర్ఎస్ 'బాకీ కార్డుల' పంపిణీ

**మండల పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షుడు గుగులోతు సందీప్ నాయక్**




**గరిడేపల్లి: సెప్టెంబర్ 6: మీడియా టుడే:**

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చే ముందు ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని తక్షణమే నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ గరిడేపల్లి మండలం గారకుంట తండాలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో 'బాకీ కార్డుల' పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి గుంతకండ్ల జగదీష్ రెడ్డి, హుజూర్ నగర్ నియోజకవర్గ సమన్వయకర్త ఒంటెద్దు నరసింహారెడ్డి, యువ నాయకులు పిల్లుట్ల రఘు పిలుపు మేరకు ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.?మండల పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షుడు గుగులోతు సందీప్ నాయక్ ఆధ్వర్యంలో నాయకులు గ్రామంలోని వ్యవసాయ కూలీలు, మహిళల వద్దకు వెళ్లి బాకీ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా సందీప్ నాయక్ మాట్లాడుతూ:?కాంగ్రెస్ పార్టీ మహాలక్ష్మి పథకం కింద ప్రతి మహిళకు నెలకు ?2,500 తక్షణమే చెల్లించాలి.?విద్యార్థినులకు ఇచ్చిన హామీ ప్రకారం ఉచిత స్కూటీలను పంపిణీ చేయాలి.?కౌలు రైతులకు ఏడాదికి ?15,000 పెట్టుబడి సహాయం అందించాలి.?కళ్యాణలక్ష్మి పథకం కింద ఆర్థిక సాయంతో పాటు తులం బంగారం ఇవ్వాలి.?గత కేసీఆర్ ప్రభుత్వం విజయవంతంగా అమలు చేసిన 'కేసీఆర్ కిట్' పథకాన్ని యథావిధిగా కొనసాగించాలి.?ప్రజాసంక్షేమాన్ని విస్మరిస్తే బిఆర్ఎస్ ఆధ్వర్యంలో పోరాటాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు.?ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు నరేందర్ నాయక్, మాజీ అధ్యక్షుడు రవీందర్ నాయక్, బిఆర్ఎస్ నాయకులు పాండు, బాబు, దివాకర్, నెహ్రూ, శ్రీనులతో పాటు మహిళా నాయకురాళ్లు ప్రమీల, చిన్ని, కమిలి, సాలి మరియు గ్రామస్తులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహానికి కాంగ్రెస్ బాకీల వినతిపత్రం అందజేత కాంగ్రెస్ బాకీ కార్డు పేరుతో బిఆర్ఎస్ ప్రచారం


**మర్కూక్ సెప్టెంబర్ 06మీడియా టూ డే**



సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం పాములపర్తి గ్రామంలో ఆదివారం మాజీ ఎంపీపీ పాండు గౌడ్,సర్పంచ్ భవాని బాలకిషన్,బిఆర్ఎస్ మండల బిసి సెల్ అధ్యక్షుడు మ్యాకల కనకయ్య ముదిరాజ్,ఉపసర్పంచ్ జట్టు సుధాకర్ బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు కాంగ్రెస్ బాకీ కార్డు పేరుతో అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన 6 గ్యారెంటీలను 1000 రోజుల పాలనలో అమలు చేయలేదని ఆరోపిస్తూ,ప్రజలకు ఎంత బాకీ పడ్డారో లెక్కలతో కూడిన కరపత్రాలను పంచారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు మ్యాకాల శ్రీనివాస్,కొండనోళ్ల కరుణాకర్,నిరుడి రాజు,బిఆర్ఎస్ నాయకులు ఎడెల్లి మల్లేశం,సోమ వెంకటేశం,దుర్గా ప్రసాద్ గౌడ్,చెక్కల చంద్రం,పాములపర్తి కరుణాకర్,నాగ శేఖర్,రాజు,దొండ మహేష్, కాళిదాస్, దుర్గేష్,బిఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ వైఫల్యాలపై భవానందాపూర్ బీఆర్ఎస్ వినూత్న నిరసన

**ఇంటింటికీ 'ప్రభుత్వ బాకీ కార్డుల' పంపిణీ**



**మార్కుక్ సెప్టెంబర్ 06మీడియా టూ డే**

సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం భవానందాపూర్ గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం రోజు కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని ఆరోపిస్తూ, ప్రభుత్వం ప్రజలకు బాకీ పడ్డ పథకాలు, హామీల వివరాలతో కూడిన కార్డులను గ్రామంలోని ఇంటింటికీ తిరిగి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ నరిగే సత్తమ్మ రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు 1000 రోజులు గడుస్తున్నా, ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా సక్రమంగా అమలు చేయలేదని మండిపడ్డారు. ప్రజలను మోసపూరిత మాటలతో నమ్మించి గద్దెనెక్కిన కాంగ్రెస్ నేడు ప్రజల సంక్షేమాన్ని గాలికొదిలేసిందన్నారు.అధికార పార్టీలో ఉన్న నర్సారెడ్డికి నిజంగా దమ్ముంటే ప్రభుత్వంతో మాట్లాడి గజ్వేల్ నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేక నిధులు తీసుకురావాలని ఆ పని చేతకాకపోతే రాజకీయాల నుంచి శాశ్వతంగా తప్పుకోవాలని డిమాండ్ చేశారు.గత పదేళ్లలో కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణలో జరిగిన అభివృద్ధి,సంక్షేమ పథకాలు తప్ప కాంగ్రెస్ పార్టీ కొత్తగా సాధించిందేమీ లేదని తేల్చిచెప్పారు. ప్రస్తుత పాలనతో విసిగిపోయిన ప్రజలు మళ్లీ కేసీఆర్ నాయకత్వాన్నే కోరుకుంటున్నారని స్పష్టం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరిచి ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని తక్షణమే అమలు చేయాలని బీఆర్ఎస్ శ్రేణులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, పాలకవర్గ సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు తదిరులు పాల్గొన్నారు.

# అక్టోబర్ 7 న చలో అమరావతి ఎమ్మార్పీఎస్ జాతీయ మహా సభను విజయవంతం చేద్దాం

**అసమానతలు లేని సమాజాన్ని నిర్మిద్దాం**




యాదాద్రి భువనగిరి జిల్లా ఇంచార్జి బిర్రు మహేందర్ మాదిగ

మీడియా టుడే, సెప్టెంబరు06/ఆలేరు ఆర్సీ ప్రతినిధి ఎన్ ఆర్ ఆర్:

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం ఆత్మకూరు(ఎం) మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్ పి మండల స్థాయి సమావేశం ఎంఎస్పీ మాజీ జిల్లా అధ్యక్షులు ఆలేరు నియోజకవర్గం,మండల ఇంచార్జీ నల్ల చంద్ర స్వామి మాదిగ, మండల కో ఇంచార్జీ మందుల లింగ స్వామి మాదిగ ల ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ ఎం ఎస్ పి యాదాద్రి భువనగిరి జిల్లా ఇంచార్జ్ బిర్రు మహేందర్ మాదిగ హాజరై మాట్లాడుతూ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు అక్టోబర్ 7 న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతిలో జరుగబోయే జాతీయ ఎంఆర్పిఎస్ ఎంఎస్పి నూతన మండల కమిటీ సదస్సును జయప్రదం చేయాలని పిలుపునివ్వడం జరిగింది.అసమానతలు లేని సమాజ నిర్మాణంకై ముందుకు నడువాలని అన్నారు. విశిష్ట అతిథిగా హాజరైన ఎంఎస్పీ మాజీ జిల్లా అధ్యక్షులు ఎమ్మార్పియస్ ఆలేరు నియోజకవర్గం ఇంచార్జీ నల్ల చంద్ర స్వామి మాదిగ మాట్లాడుతూ పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ పిలుపు మేరకు సామాజిక,ఆర్థిక అసమానతల పై భవిష్యత్ ఉద్యమం జరుగుతుంది అని సమాజం లో అందరిని కలిపి ఉద్యమాలకు సిద్ధం చేయాలని అన్నారు. అనంతరం ఎమ్మార్పియస్ ఎంఎస్పీ, ఎమ్మెసేఫ్,మాదిగ మహిళ సమాఖ్య,మండల కమిటి, పట్టణ కమిటీల ఎన్నిక జరిగింది.నూతన ఆత్మకూరు (ఎం)మండల ఎమ్మార్పియస్‌మండల కమిటీ అధ్యక్షులుగా మామిడి అనిల్ మాదిగ , అధికార ప్రతినిధిగా వస్తుప్పుల నరేష్ మాదిగ, ప్రధాన కార్యదర్శి గురుకు విజయ్ మాదిగ, ఉపాధ్యక్షులుగా పత్తెపురం వంశీ మాదిగ; ఎంఎస్పీ ఆత్మకూరు(ఎం) మండల కమిటీ అధ్యక్షులుగా జిట్టా యాదగిరి మాదిగ,అధికర ప్రతినిధిగా మందుల విజయ్ మాదిగ,ప్రధాన కార్యదర్శిగా కూరెళ్ల రవి మాదిగ,మాదిగ మహిళ సమాఖ్య అధ్యక్షులుగా గురుకు సంతోష మాదిగ,అధికార ప్రతినిధిగా దుప్పెల్లి సరిత మాదిగ,ప్రధాన కార్యదర్శిగా వేముల భాగ్యమ్మ మాదిగ,మాదిగ విద్యార్థి సమాఖ్య అధ్యక్షులుగా గాదె మోహన్ మాదిగ;పట్టణ అధ్యక్షులుగా ఇంజమూరి నరేష్ మాదిగ,అధికార ప్రతినిధిగా గట్టు రాజేష్ మాదిగ,ప్రధాన కార్యదర్శిగా గట్టు అజయ్ మాదిగలు ఎన్నికయ్యారు.మాదిగ ఉద్యోగ సమాఖ్య బాధ్యులుగా వేముల నర్సింహ్మా మాదిగ, మేడి రామ్ లక్ష్మణ్ మాదిగ;సోషల్ మీడియా కన్వీనర్ గా బద్దుల మనోజ్ మాదిగ,జిల్లా కమిటీకి, నియోజకవర్గం కమిటీకి గట్టు రాములు మాదిగ,భూషి చంద్రయ్య మాదిగ, తుమ్మలగూడెం యాదయ్య మాదిగ, గట్టు జ్ఞానేశ్వర్ మాదిగ,గురుకు యాదగిరి మాదిగ లు ఎన్నికయ్యారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పియస్ నాయకులు మాదిగ ప్రజా ప్రతినిధులు గడ్డం ముత్తమ్మ, కానుకుంట్ల యాదగిరి మాదిగ, సుంకిశాల ఎల్లయ్య మాదిగ, వస్తుపుల జంగులు మాదిగ, గట్టు శేఖర్ మాదిగ,గట్టు రాజు మాదిగ, కొంగరి విద్యాసాగర్ మాదిగ,వేముల గణేష్ మాదిగలు ఎన్నికైనారు.

# మొరిగాడా వెంకటేష్ గౌడ్ అనారోగ్యానికి గురైన విషయం తెలుసుకుని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్య గౌడ్

**మీడియా టుడే, సెప్టెంబరు06/ఆలేరు ఆర్సీ ప్రతినిధి ఎన్ ఆర్ ఆర్:**



యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలో సీనియర్ బిఆర్ఎస్ నాయకులు మొరిగాడా వెంకటేష్ గౌడ్ ఇటీవల అనారోగ్యానికి గురికావడంతో తెలుసుకుని వారి ఇంటికి వెళ్లి పరామర్శించిన ఆలేరు మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బూడిద బిక్షమయ్య గౌడ్,బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కల్లూరు రామచంద్రారెడ్డి మరియు బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



మీడియా టుడే,సెప్టెంబరు06/ ఆలేరు ఆర్సీ ప్రతినిధి ఎన్ ఆర్ ఆర్:

పాధ్యాయుల సేవలను, వారి త్యాగాలను స్మరించుకుంటూ ప్రెసిడెన్సీ గ్రూప్ అఫ్ స్కూల్స్ , అకాడమిక్ హేఈష్ట్స్ స్కూల్ మరియు హ్యాపీ మీడోస్ ప్లే స్కూల్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను భువనగిరి విద్యానగర్‌లోని హ్యాపీ మీడోస్ ప్లే స్కూల్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలల్లో 10వ తరగతి విద్యార్థులు సెల్ఫ్ గవర్నమెంట్ డే " కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. విద్యార్థులు తమ ఉపాధ్యాయుల పాత్రలను స్వయంగా పోషిస్తూ తరగతులను నిర్వహించడం, పాఠాలు బోధించడం ద్వారా ఉపాధ్యాయుల బాధ్యతలు, కర్తవ్యాలు మరియు వారు ఎదుర్కొనే సవాళ్లను ప్రత్యక్షంగా అనుభవించారు. తమకు విద్యాబుద్ధులు నేర్పుతున్న ఉపాధ్యాయుల పాత్రను పోషించడం తమ జీవితంలో ఎన్నటికీ మరచిపోలేని అనుభూతి అని విద్యార్థులు పేర్కొన్నారు. అలాగే ప్రతి పాఠశాలలో తమ ఉపాధ్యాయులతో పాటు ఆయాలు, డ్రైవర్లు, వాచ్‌మెన్లు, పారిశుద్ధ్య సిబ్బంది తదితర సబ్‌స్టాఫ్ సభ్యులను కూడా విద్యార్థులు ఘనంగా సత్కరించారు. పాఠశాల అభివృద్ధి మరియు విద్యార్థుల సంక్షేమంలో ప్రతి ఒక్కరి పాత్ర ఎంతో విలువైనదని ఈ సందర్భంగా విద్యార్థులు తెలిపారు. విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ, "ఒక విద్యార్థి జీవితాన్ని సరైన మార్గంలో తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుడి పాత్ర ఎంతో అమూల్యమైనది. ఉపాధ్యాయులు అందించే జ్ఞానం, విలువలు మరియు మార్గదర్శకత్వం మా భవిష్యత్తుకు పునాది" అని పేర్కొన్నారు. తమ ఉపాధ్యాయుల పాత్రను పోషించే అరుదైన అవకాశాన్ని కల్పించినందుకు పాఠశాల చైర్‌పర్సన్ తీగల జయలక్ష్మికి విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు.కేంద్ర కార్యాలయంలో సిబ్బందికి సత్కారం.పాఠశాల సమయాలు ముగిసిన అనంతరం నాలుగు పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బందిని హ్యాపీ మీడోస్ ప్లే స్కూల్ , విద్యానగర్, భువనగిరిలోని కేంద్ర కార్యాలయానికి ఆహ్వానించి ప్రత్యేకంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలల చైర్‌పర్సన్ తీగల జయలక్ష్మి ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు మరియు సిబ్బందిని ఘనంగా సత్కరించి, కృతజ్ఞతకు గుర్తుగా బహుమతులను అందజేశారు. పాఠశాలల అభివృద్ధిలో ఉపాధ్యాయులు మరియు ప్రతి సిబ్బంది అందిస్తున్న సేవలను ఆమె అభినందించారు. ఈ కార్యక్రమానికి ప్రెసిడెన్సీ గ్రూప్ అఫ్ స్కూల్స్ వ్యవస్థాపకులు బాలాజీ మరియు ప్రముఖ విద్యావేత్త, న్యాయవాది రహీం ప్రత్యేక అతిథులుగా హాజరై కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. వారు ఉపాధ్యాయులందరికీ ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ, సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత గొప్పదని పేర్కొన్నారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ తీగల జయలక్ష్మి మాట్లాడుతూ, పాఠశాల అభివృద్ధికి ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది అందరూ ఒక కుటుంబంలా కలిసి పనిచేస్తున్నారని, వారి కృషి మరియు అంకితభావమే విద్యార్థుల విజయానికి ప్రధాన బలమని అన్నారు. ప్రతి ఉపాధ్యాయుడు విద్యార్థులకు కేవలం పాఠ్యాంశాలను మాత్రమే కాకుండా మంచి విలువలు, క్రమశిక్షణ, మానవత్వం మరియు జీవితాన్ని ఎదుర్కొనే ధైర్యాన్ని అందించాలని ఆకాంక్షించారు. ఉపాధ్యాయులందరికీ హృదయపూర్వక ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ కార్యక్రమాన్ని ఘనంగా ముగించారు.

## కాంగ్రెస్ మోసపూరిత పాలనపై పల్లెల్లో విధ్వంసం పడకేసిన పారిశుద్ధ్యం

### బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ పనకబండ గ్రామం




మీడియా టుడే, సెప్టెంబరు06/ఆలేరు ఆర్సీ ప్రతినిధి ఎన్ ఆర్ ఆర్:

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పనకబండ గ్రామంలో ఆదివారం రోజు బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో 1000 రోజుల కాంగ్రెస్ మోసపూరిత పాలనపై పల్లెల్లో విధ్వంసం పడకేసిన పారిశుధ్యానికి గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద నిరసన తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు లోతుకుంట స్వామి గ్రామ సర్పంచ్ లోతుకుంట రేణుక అనిల్ కుమార్ మాజీ సర్పంచ్ బత్తిని తిరుమలేష్ గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి బత్తిని మహేష్ వార్డ్ మెంబెర్ బత్తిని మల్లేష్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ పోన్నె బోయిన మచ్చగిరి బిఆర్ఎస్ పార్టీ నాయకులు పైళ్ల బుచ్చయ్య పైళ్ల రమేష్ నల్లబోగుల ఉప్పలయ్య లోతకుంట మచ్చగిరి బత్తిని సోమయ్య బత్తిని మురళి పైళ్ల మచ్చగిరి బత్తిని రామలింగయ్య లోతుకుంట నరేందర్ ఎండి అక్బర్ బశిపాక సైదులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పెండింగ్ సమస్యలపై అసెంబ్లీలో చర్చించాలి

### అసెంబ్లీలో ప్రస్థావించ కుంటే ఎమ్మెల్యేలను నిలదీస్తాం

### సీపీఎం జిల్లా కార్యదర్శి జహంగీర్

మీడియా టుడే, సెప్టెంబరు06/ఆలేరు ఆర్సీ ప్రతినిధి ఎన్ ఆర్ ఆర్:



యాదాద్రి భువనగిరి జిల్లాలో పెండింగ్ ప్రాజెక్టుల సమస్య తీవ్రంగా ఉన్నది. అరకొర నిధులు ఇచ్చి చేతులు దులుపుకోవడం పాలకులకు పరిపాటిగా మారింది. రేపటి నుండి జరుగనున్న అసెంబ్లీ సమావేశాల్లో భువనగిరి జిల్లా సాగునీటి అంశంపై చర్చించాలని కోరారు. చర్లగూడెం రిజర్వాయర్ పై అసెంబ్లీ లో స్పష్టమైన ప్రకటన చేయాలి. రాచకొండ లిఫ్ట్ ఇరిగేషన్ విషయం మునుగోడు ఎమ్మెల్యే గారు అసెంబ్లీలో ప్రస్తావించాలి. బస్వాపురం ప్రాజెక్టు నిర్వాసితులకు పెండింగ్ లో ఉన్న నష్టపరిహారం, అలాగే ప్రాజెక్టు పనులు ఎప్పటి వరకు పూర్తి అవుతాయో భువనగిరి ఎంఎల్ఏ స్పష్టమైన ప్రకటన ప్రభుత్వం నుండి రాబట్టాలి. గందమల్ల రిజర్వాయర్ పనులు చేపట్టేందుకు ఈ నిధులు ఏమాత్రం సరిపోవు, పూర్తి స్థాయి నిధులు సాధించ కుంటే బస్వాపూర్ లాగానే గందమల్ల మిగిలి పోతుందని అన్నారు. భువనగిరి జిల్లా పరిధిలో మూసీ ప్రక్షాళన అలాగే గోదావరి జలాలు అనుసంధానం, ఫీడర్ ఛానల్స్ ఏర్పాటు విషయంపై అసెంబ్లీలో చర్చించాలని డిమాండ్ చేశారు. నిధులు లేక పనులు ఆగిపోయిన బునాదిగానికాల్వ, ధర్మారెడ్డిపల్లి, పిల్లాయిపల్లి కాల్వలకు నిధుల సంగతి అసెంబ్లీలో ప్రస్థావించాలని కోరుచున్నాము. శామీర్ పేట చెరువు ను రిజర్వాయర్ చేసి కొండపోచమ్మ ద్వారా భువనగిరి ప్రాంతానికి నీరందించే విషయంలో జిల్లా శాసనసభ్యులు పట్టుపట్టాలని కోరుచున్నాము. ఈ సమస్యలన్ని ప్రస్థావిస్తూ ఆగస్టు 31న ఇందిరాపార్క్ ధర్నా చౌక్ వద్ద వందలాది మంది రైతులతో సీపీఎం మహాధర్నా నిర్వహించిందని గుర్తు చేశారు. భాధ్యత కలిగిన పార్టీగా సీపీఎం ప్రజల తరుపున నిరంతరం పోరాటం కొనసాగిస్తుందని, జిల్లా నీటివనరుల సాధనలో అన్ని పార్టీలు, సంఘాలు కూడా గళమెత్తలని కోరారు.

## రోటరీ క్లబ్ ఆఫ్ భువనగిరి సెంట్రల్ ఆధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం



మీడియా టుడే,సెప్టెంబరు 06/ఆలేరు ఆర్సీ ప్రతినిధి ఎన్ ఆర్ ఆర్:

రోటరీ క్లబ్ ఆఫ్ భువనగిరి సెంట్రల్ ఆధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. విద్యారంగానికి అంకితభావంతో సేవలందిస్తున్న 10 మంది ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించి, జ్ఞాపికలు మరియు ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమానికి రోటరీ క్లబ్ ఆఫ్ భువనగిరి సెంట్రల్ అధ్యక్షులు ఎం ఏ రహీమ్ అధ్యక్షత వహించారు. సన్మానించబడిన ఉత్తమ ఉపాధ్యాయులు బుస్సా రమేష్,అలీ,చంద్రయ్య, లక్ష్మీనారాయణ రజనీకాంత్, కృష్ణ ,ఉపేందర్ రావ్ ,శ్రీదేవి రాజు, శంకర్, ఈ సందర్భంగా మాట్లాడుతు ఉపాధ్యాయులు సమాజానికి మార్గదర్శకులు, విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే శిల్పులని ఈ సందర్భంగా వక్తలు పేర్కొన్నారు. ఉత్తమ సేవలు అందిస్తున్న ఉపాధ్యాయులను గుర్తించి సన్మానించడం ద్వారా విద్యారంగానికి మరింత ప్రోత్సాహం లభిస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా రోటరీ నాయకులు డా. యెంపల్ల బుచ్చిరెడ్డి -- చైర్మన్, మెంబర్‌షిప్, కాకతీయ రీజియన్, గడ్డం జ్ఞాన ప్రకాష్ రెడ్డి -- చైర్మన్, సోషల్ మీడియా, కాకతీయ రీజియన్, కార్యదర్శి బద్దం శ్రీనివాస్ రెడ్డి, పాస్ట్ ప్రెసిడెంట్లు దిడ్డి బాలాజీ, జిల్లాల కొండల్ రెడ్డి, సభ్యులు ఎం.డి. హనీఫ్ మేమన్, కోశాధికారి కొంతం పద్మారెడ్డి, సీనియర్ సభ్యులు గుమ్ముల మల్లేశం,సిద్దిరాములు, గూడూరు బాల్‌రెడ్డి,ఎస్.పీ. ఉపేందర్ రావు, నాగం కొండల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. ఉపాధ్యాయులు సమాజానికి మార్గదర్శకులు, విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే శిల్పులని ఈ సందర్భంగా వక్తలు పేర్కొన్నారు. ఉత్తమ సేవలు అందిస్తున్న ఉపాధ్యాయులను గుర్తించి సన్మానించడం ద్వారా విద్యారంగానికి మరింత ప్రోత్సాహం లభిస్తుందని తెలిపారు.



## డా. భాస్కర్ రావు పానకంటికి ప్రతిష్టాత్మక శిక్షా రత్న అవార్డు - అకడమిక్ లీడర్ షిప్ విభాగంలో జాతీయ గుర్తింపు

యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే,సెప్టెంబర్ 06,రామన్నపేట,ప్రతినిధి




హైదరాబాద్, సెప్టెంబర్ 6: విద్యా రంగంలో విశిష్ట సేవలు అందిస్తున్న ప్రముఖులకు అందించే ప్రతిష్టాత్మక శిక్షా రత్న అవార్డ్స్ - 2026 లో డా. భాస్కర్ రావు పానకంటి కి అరుదైన గౌరవం దక్కింది. హైదరాబాద్ లోని కాన్హా శాంతి వనంలో ఉన్న హరి యూనివర్సిటీలో నేడు (సెప్టెంబర్ 6) జరిగినవి. గ్రాండ్ వేడుకలో ఆయనకు ఎక్సలెన్సీ అకాడమిక్ లీడర్స్ షిప్ అవార్డు విభాగంలో సర్టిఫికెట్ ఆఫ్ ఆనర్ ను ప్రదానం చేశారు. విద్యను బలోపేతం చేయడంలో, విద్యార్థులను ప్రేరేపించ డంలో, మెరుగైన భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఆయన చేసిన అంకితభావం,ఆదర్శవంతమైన కృషి,విశేష సేవలను గుర్తించి ఈ అవార్డును అందజేశారు. మహర్షి యూనివర్సిటీ టైటిల్ స్పాన్సర్ గా,సూపర్ ఎల్ ఎ ఫౌండేషన్,స్టడీ9 మీడియా ఆధ్వర్యంలో ఈ అవార్డుల వేడుక ఘనంగా జరిగింది. సూపర్ ఏ ఎల్ ఫౌండేషన్ ఫౌండర్ నిఖిలు గుండా,1ఫాక్సిమ్ జిమెక్స్ ప్రోపిన్న హరి యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డా,,మల్లిరెడ్డి నర్సిరెడ్డి,స్టడీ9 మీడియా ఫౌండర్ భూపల్లి మహేష్ చేతుల మీదుగా ఈ సర్టిఫికెట్ ను అందజేశారు. ఈ సందర్భంగా డా,,భాస్కర్ రావు పానకంటిని పలువురు విద్యావేత్తలు, ప్రముఖులు అభినందించారు.

## ప్రజా సమస్యల పరిష్కారంలో అధికార,ప్రతిపక్ష పార్టీలు విఫలం - సిలివేరి ఇంద్రగౌడ్

మర్కూక్ సెప్టెంబర్ 06మీడియా టూ డే



ప్రజా సమస్యల పరిష్కారంలో రాష్ట్రంలోని అధికార కాంగ్రెస్ పార్టీ, ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్ఎస్ పార్టీలు పూర్తిగా విఫలమయ్యాయని తెలంగాణ రక్షణ సేన (టి ఆర్ ఎస్ ) పార్టీ సీనియర్ నాయకులు సిలివేరి ఇంద్ర గౌడ్ విమర్శించారు. ఆదివారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గ కేంద్రంలో ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా సిలివేరి ఇంద్ర గౌడ్ మాట్లాడుతూ ప్రజలు ఎదుర్కొంటున్న అనేక నిత్యావసర, మౌలిక సమస్యలను పరిష్కరించడంలో అటు అధికార పక్షం, ఇటు ప్రతిపక్షం పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని మండిపడ్డారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం కాలయాపన చేస్తోందని, అదే సమయంలో ప్రజా సమస్యలపై అసెంబ్లీ లోపల, బయట గళం విప్పాల్సిన బీఆర్ఎస్ పార్టీ తన బాధ్యతను విస్మరించిందని ఆరోపించారు. రాజకీయ ప్రయోజనాల కోసమే ఇరు పార్టీలు పరస్పర విమర్శలకు ప్రాధాన్యత ఇస్తున్నాయే తప్ప, క్షేత్రస్థాయిలో ప్రజలు పడుతున్న ఇబ్బందులను పట్టించుకునే నాథుడే కరువయ్యాడని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికార, ప్రతిపక్ష పార్టీలు తమ రాజకీయ స్వార్థాన్ని పక్కనబెట్టి, ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేయాలని, లేనిపక్షంలో ప్రజలే తగిన బుద్ధి చెబుతారని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టి ఆర్ ఎస్ పార్టీ శ్రేణులు,తదితరులు పాల్గొన్నారు.

## 1000 రోజులు గడిచినా కొడకండ్లకు అభివృద్ధి ఏదీ

జనగామ జిల్లా కొడకండ్లమీడియాటుడే సెప్టెంబర్ 06:



కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 1000 రోజులు గడుస్తున్నా కొడకండ్ల మండలంలో పలు అభివృద్ధి పనులు ముందుకు సాగడం లేదని బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు హయాంలో మంజూరు అయిన టెక్స్టైల్ పార్కు ఇప్పటికీ అతీగతీ లేదన్నారు. రామవరం--రామేశ్వరం, కొడకండ్ల పోలీస్ స్టేషన్--మామిడాల, పాకాల--మంచుప్పుల రోడ్లకు కంకర వేసి రెండేళ్లు గడుస్తున్నా పనులు పూర్తి కాలేదని తెలిపారు. మండల కేంద్రంలో క్రీడా మైదానం లేక యువత ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. టెక్స్టైల్ పార్క్ పనులను వెంటనే ప్రారంభించి పూర్తి చేయాలి. రామవరం--రామేశ్వరం రోడ్డు పనులను తక్షణమే పూర్తి చేయాలి. కొడకండ్ల పోలీస్ స్టేషన్--మామిడాల రోడ్డు పనులు పూర్తి చేయాలి. పాకాల--మంచుప్పుల రోడ్డు పనులను వెంటనే చేపట్టాలి. కొడకండ్ల మండల కేంద్రంలో క్రీడా మైదానం ఏర్పాటు చేయాలి. 1000 రోజుల పాలనలో కొడకండ్లకు చేపట్టిన అభివృద్ధి పనులపై ఎమ్మెల్యే ప్రజలకు స్పష్టమైన సమాధానం ఇవ్వాలి. పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేయకపోతే ప్రజల తరఫున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని బీఆర్ఎస్ నాయకులుహెచ్చరించారు. మండల పార్టీ మాజీ అధ్యక్షులు సిందే రామోజీ,, మార్కెట్ కమిటీ చెర్మన్ పేరం రాము, దుబ్బాక భాస్కర్ రెడ్డి, మాసరం వెంకట్ నారాయణ, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నరు


## కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలు లో విఫలం

### మాజీ ఎంపీ నామ -ప్రభుత్వ వైఫల్యాలపై గ్రామాల్లో చర్చ జరగాలి

### కేసీఆర్ నాయకత్వంలోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యం

### కేసీఆర్ పదేళ్ల పాలనలోనే పల్లెలు, పట్టణాల అభివృద్ధి

### కాంగ్రెస్ మూడేళ్ల పాలనలో పల్లెల్లో, పట్టణాల్లో పారిశుధ్యం అధ్వానంగా తయారైంది




మీడియా టుడే ఖమ్మం (అర్బన్) :

ఖమ్మం : కాంగ్రెస్ వెయ్యి రోజుల విఫల పాలనలో పల్లెల విధ్వంసం, పడకేసిన పారిశుద్ధ్యంపై నిరసన కార్యక్రమ ర్యాలీ లో బీఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు పాల్గొన్నారు. ర్యాలీ అనంతరం బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఆర్జెసి కృష్ణ,లకావత్ గిరిబాబు ఆధ్వర్యంలో ప్రైవేట్ ఫంక్షన్ హాల్ ఏర్పాటు చేసిన కార్యక్రమం లో మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ తో కలసి మాజీ ఎంపీ నామ పాల్గొన్నారు. ఈ సంధర్భంగా నామ మాట్లాడుతూ గత ఎన్నికల సమయంలో ప్రజలకు లేనిపోని మాయమాటలు, మోసపూరిత హామీలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం తన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని నామ నాగేశ్వరరావు తీవ్రంగా విమర్శించారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు గడుస్తున్నా ఎన్నికల ముందు మహిళలకు, యువతకు,విద్యార్థులకు,రైతులకు, ఉద్యోగులకు ఇచ్చిన హామీలను ఏ ఒక్కటీ పూర్తిగా నెరవేర్చలేకపోయారని మండిపడ్డారు. కేసీఆర్ పాలనలో రైతు సంక్షేమం కోసం లక్ష కోట్లు ఖర్చు చేశారని ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా,రైతు భీమా పథకాలను అమలు చేయడం లో విఫలమైందని విమర్శించారు కనీసం రైతులకు ఎరువులు కూడా ఇవ్వలేని దుస్థితిలో ప్రభుత్వం ఉందని ఆరోపించారు. అన్ని రకాల పెన్షనులు పెంచి అందిస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన వెయ్యి రోజులు గడుస్తున్నా ఆ హామీ నెరవేర్చలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.కేసీఆర్ పాలనలో ఆడబిడ్డలకు అండగా నిలిచిన కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వీర్యం చేస్తోందని అన్నారు. పల్లెల్లో, పట్టణాల్లో పారిశుధ్యం కోసం నాడు కేసీఆర్ హయంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుందని కానీ కాంగ్రెస్ మూడేళ్ల పాలనలో పల్లెల్లో పారిశుధ్యం అధ్వానంగా తయారైందని తెలియజేశారు. ?కేసీఆర్ పాలన సువర్ణ యుగం రాష్ట్ర ఏర్పాటుకు ముందు కాంగ్రెస్ పాలనలో తెలంగాణ ప్రాంతం లో తాగు, సాగునీటి కష్టాలు ఉండేవని వాటితో పాటుగా తీవ్ర విద్యుత్ సంక్షోభం ఉండేదని మాజీ ఎంపీ నామ గుర్తు చేశారు.ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు తరువాత కేసీఆర్ పదేళ్ల పాలనలో తెలంగాణ పల్లెలు, పట్టణాలు ఎంతో అభివృద్ధి చెందాయని ప్రతి గ్రామంలో వైకుంఠ ధామాలు, 24 గంటలు విద్యుత్, సాగునీరు,తాగునీరు అందించారని అ ఘనత ఒక్క కేసీఆర్ కే దక్కుతుందని తెలిపారు.?ఖమ్మం జిల్లా అభివృద్ధి బిఆర్ఎస్ హయాంలోనే మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఆధ్వర్యంలో ఖమ్మం నగరం మునుపెన్నడూ లేని విధంగా అభివృద్ధి చెందిందని మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు. సైకిళ్లు,మోటార్ సైకిళ్లపై ప్రతి డివిజన్ ప్రతి వీధి తిరిగి ప్రజల సమస్యలు పరిష్కారం చేసిన నాయకుడు అజయ్ కుమార్ అన్నారు. జిల్లాకు ముగ్గురు మంత్రులు ఉన్నప్పటికీ ఖమ్మం అభివృద్ధిని పూర్తిగా పక్కన పెట్టారని, ప్రజా సమస్యలను పట్టించుకోవడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలపై జరుగుతున్న దాడులను ఎదుర్కొంటామని,నిరంతరం ప్రజా సమస్యలపై పోరాడతామని స్పష్టం చేశారు. ఉమ్మడి జిల్లా అభివృద్ధి పై ముగ్గురు మంత్రులతో చర్చకు సిద్ధం అని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే చంద్రావతి,డీసీసీబీ మాజీ చైర్మన్ కూరాకుల నాగభూషణం, మనీషా లక్ష్మి మదన్ లాల్, బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రోడ్ల సమస్యలపై మంత్రి జూపల్లికి విఠల్ రెడ్డి వినతి

తానూర్,సెప్టెంబర్ 06():



మండలంలోని ఝరి బి గ్రామం సహా పలు గ్రామాల రోడ్డు సమస్యలను పరిష్కరించాలని ముధోల్ మాజీ ఎమ్మెల్యే జి.విఠల్ రెడ్డి.. జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావును కోరారు, బోల్సా -ఝరి బి మార్గంలో రెండేళ్ల క్రితం కూలిన లో లెవెల్ వంతెన స్థానంలో హై లెవెల్ బ్రిడ్జి నిర్మించి, రోడ్డు పునరుద్ధరించాలని విన్నవించారు, దీనివల్ల ఝరి బి, బోల్సా, వాడ్ ఝరి, తండా ప్రజల రవాణా కష్టాలు తీరతాయన్నారు, అలాగే శివుని -శివుని తండా 2, తానూర్ -మొగిలి రోడ్డు పనులను త్వరగా ప్రారంభించాలని కోరారు.

# పద్మశాలీల కులదైవమైన శ్రీశ్రీశ్రీ మద్దెలమ్మ తల్లి అమ్మవారికి ఘనంగా బోనాలు

**మీడియా టుడే వలిగొండ సెప్టెంబర్ : 06**



యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ పట్టణ కేంద్రంలో ఆదివారం రోజు పద్మశాలీల కులదైవమైన శ్రీశ్రీశ్రీ మద్దెలమ్మ తల్లి అమ్మవారికి ఘనంగా బోనాలు నిర్వహించారు. వలిగొండ పద్మశాలి కుల శెట్టి అయిటిపాముల కుమార్ అమ్మవారికి బోనంతో బయలుదేరగా పట్టణంలోని పద్మశాలీలు ప్రతి కుటుంబం నుండి అమ్మవారికి బోనంను సమర్పించుటకు ఆడపడుచులు మహిళలు బోనం నెత్తినెత్తుకొని గ్రామం పురవీధుల గుండా ఊరేగింపుగా శ్రీశ్రీశ్రీ శీతల పరమేశ్వరి అమ్మ వారి చుట్టూ తిరిగి శ్రీశ్రీశ్రీ మద్దెలమ్మ అమ్మవారి దేవాలయానికి బోనాలతో ఊరేగింపుగా మహిళలు ఆడపడుచులు బోనాలతో బయలుదేరుతూ రాజీవ్ గాంధీ చౌరస్తాలో వద్ద బాణసంచా కాల్చి డప్పు చప్పుళ్ళు డిజె మోతలతో ఘనంగా బోనాలను శ్రీ మద్దెలమ్మ తల్లి అమ్మవారికి బోనాలు సమర్పించుటకు బయలుదేరి వెళ్లి అమ్మవారి ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి అమ్మవారికి బోనం సమర్పించారు. ఈ బోనాల పండుగలో ఆకర్షణగా శ్రీశ్రీశ్రీ మద్దెలమ్మ తల్లి అమ్మవారికి పద్మశాలీల కులదైవం అయిన అమ్మవారికి బోనాల ఊరేగింపు మొదలుకొని బోనాలు శ్రీ అమ్మ తల్లి వరకు వెళ్లే వరకు మగ్గం పై నేసిన చీరను అమ్మవారికి సమర్పించడం జరిగినది. ఈ బోనాలు ఉత్సవాలలో ఆకర్షణగా మగ్గంపై అమ్మవారికి చీర నేయడం ఆకర్షణగా నిలిచినది. అమ్మవారికి మగ్గం చీర నేయడానికి సహకరించిన వలిగొండ గ్రామ పంచాయతీ వార్డు మెంబర్ సుంకి భావన మహేందర్ అదేవిధంగా మగ్గం నేయడానికి ట్రాక్టర్ పై రవాణా సహకారం చేసిన ఐటిపాముల సత్యనారాయణ లు శ్రీ మద్దెలమ్మ అమ్మవారి ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమం గంజి బాల నరసింహ అతని కుమారుడు గంజి ఉపేందర్ కుటుంబ సభ్యులు ఈ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అదేవిధంగా భక్తులకు త్రాగునీరు అందించిన కూరపాటి భూమయ్య ఈ కార్యక్రమంలో పద్మశాలి కుల శెట్టి అయిటిపాముల కుమార్ పద్మశాలి సంఘం అధ్యక్షులు గంజి వెంకటేశ్వర్లు శ్రీ లక్ష్మీనరసింహస్వామి సిల్క్ చేనేత సహకార సంఘం అధ్యక్షులు దొంత శ్యాంసుందర్ పద్మశాలి కుల పెద్దలు గంజి నారాయణ దొంత శంకరయ్య సాయిని యాదగిరి గర్దాసు నరసింహ జెల్లా నరేందర్, లెనిన్ మిర్యాల భాస్కర్ శ్రీనివాస్ మిర్యాల వెంకటేశం సుధాకర్ అయిటిపాముల రాజు జిల్లా చిరంజీవి అయిటిపాముల దయానంద్ తదితరులు పాల్గొన్నారు.

# ములుగు పట్టణ కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్‌గా కేకర్ల అశోక్ ఎన్నిక

**ములుగు మున్సిపాలిటీ సెప్టెంబర్06 (మీడియా టుడే)**



ములుగు మున్సిపాలిటీ పట్టణ కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్‌గా శ్రీ కేకర్ల అశోక్ గారు నియమితులయ్యారు .ములుగు మున్సిపాలిటీ పరిధి నుంచి ఆయనను పార్టీ బాధ్యతలకు ఎంపిక చేయడం పట్ల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా కేకర్ల అశోక్ గారికి పలువురు నాయకులు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు. ఆయన నాయకత్వంలో ములుగు పట్టణంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం కావాలని, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ ప్రజలకు మరింత సేవ చేయాలని ఆకాంక్షించారు.నూతనంగా బాధ్యతలు స్వీకరించినకేకర్ల అశోక్ గారు మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన పార్టీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.పార్టీ బలోపేతానికి, ప్రజా సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు.కేకర్ల అశోక్ గారికి పలువురి అభినందనలు, శుభాకాంక్షలు వెల్లువెత్తాయి.


# బాధిత కుటుంబానికి అండగా మా ఫౌండేషన్ మా ఫౌండేషన్ ఫౌండర్ పస్తం కృష్ణ



**తొర్రూరు,సెప్టెంబర్06(మీడియా టుడే)**

మహబూబాబాద్ జిల్లా,తొర్రూరు మండలం సోమారం గ్రామంలో ఇటీవల చోటుచేసుకున్న ఇల్లు అగ్నిప్రమాదంలో సర్వస్వం కోల్పోయిన బాధిత కుటుంబానికి మా ఫౌండేషన్' అండగా నిలిచింది. అగ్ని ప్రమాదంలో నష్టపోయిన బాధిత కుటుంబానికి మా ఫౌండేషన్ తొర్రూరు సభ్యులు 25 కేజీల బియ్యం, కూరగాయలు, పప్పులు, ఉప్పుతో పాటు బట్టలు మరియు ఇతర నిత్యావసర వస్తువులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మా ఫౌండేషన్ ఫౌండర్ పస్తం కృష్ణ మాట్లాడుతూ... ఆపదలో ఉన్న వారికి తమ వంతు సహాయం అందించడం మానవీయ బాధ్యతని, బాధిత కుటుంబానికి ధైర్యం చెప్పి ప్రాథమిక అవసరాల కోసం ఈ సహాయం అందించామని తెలిపారు. బాధితులకు సహాయం చేసేందుకు దాతలు కూడా ముందుకు రావలసిందిగా కోరారు.ఈ కార్యక్రమంలో 'మా ఫౌండేషన్' ప్రతినిధులు, సభ్యులు మరియు మేరా తొర్రూరు ఇంస్టాగ్రామ్ మస్తాన్ పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాద బాధితుడిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి



తానూర్, సెప్టెంబర్ 06(): మండలం బోసి గ్రామానికి చెందిన రాము అనే యువకుడు రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి, నిజామాబాద్‌లోని డ్రీమ్‌ల్యాండ్ హోప్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి ఆసుపత్రికి వెళ్లి బాధితుడిని పరామర్శించారు. వైద్యులతో మాట్లాడి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని, కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఉత్తం భలేరావు, పోశెట్టి, నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

# క్యాన్సల్ నిర్ధారణ శిబిరం నిర్వహించడం అభినందనీయం

## మున్సిపల్ చైర్మన్ తూనం శ్రవణ్.



**తొర్రూర్,సెప్టెంబర్ 6 (మీడియా టుడే)**

బసవ తారకం విండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ సేవలను ఉపయోగించుకోవాలని పట్టణం లోని లయన్స్ క్లబ్ ఆఫ్ తొరూర్ వారి ఆధ్వర్యంలో బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ , రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ వారి సహకారంతో క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు నిర్వహణ శిబిరమును కార్యక్రమానికి లయన్స్ క్లబ్ అధ్యక్షులు లయన్ నాళ్ళ కృష్ణమూర్తి అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చినటువంటి తొరూరు మున్సిపల్ చైర్మన్ తూణం శ్రవణ్ మాట్లాడుతూ ఇటువంటి పేరు పొందిన క్యాన్సర్ హాస్పటల్ సేవలు మన తొరూర్ ప్రాంతానికి తీసుకువచ్చిన లయన్స్ క్లబ్ సభ్యులందరికీ పేరుపేరునా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసుకుంటూ ఈ సేవల్ని మన ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకొని క్యాన్సర్ అనే మహమ్మారిని తుదిలోనే మట్టుపెట్టాలని ఈ పరీక్షల ద్వారా రోగ నిర్ధారణ చేసుకొని తగిన మందులు వాడి రోగాన బారిన పడకుండా ప్రజలు తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని అన్నారు బసవతారకం 2 అమెరికన్ క్యాన్సర్ హాస్పటల్ డాక్టర్ నాల్ల ప్రత్యూష మాట్లాడుతూ తమ హాస్పిటల్ రజితోత్సవాల సందర్భంగా ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రంలో ఉచిత సేవలు అందిస్తున్నామని అందులో భాగంగా తొరూరు ప్రాంతంలో ప్రజలు ఆదివారం రోజున ప్రత్యేక నిర్ధారణ శిబిరం తమ హాస్పిటల్ అనుమతి మేరకు నిర్వహించామన్నారు. ఈ శిబిరాలను ఉపయోగించుకోవాలని తద్వారా ముఖ్యంగా మహిళ లు వారికి వచ్చే రొమ్ము క్యాన్స రు గర్భాశయ క్యాన్సరు తదితర క్యాన్సర్ ను ప్రాథమిక దశలోనే గుర్తించి తగు జాగ్రత్తలు తీసుకుంటే భయపడవలసిన అవసరం లేదన్నారు.ఎస్సీ ఎస్టీ సెల్ విజిలెన్స్ సభ్యులు పంజా కల్పన మాట్లాడు తూ ఇంత మంచి సేవలు లయన్స్ క్లబ్ మన ప్రాంత ప్రజలకు అందించడం అభినందనీయ మని అన్నారు..అధ్యక్షులు నాళ్ళ కృష్ణమూర్తి మాట్లాడుతూ ఈ శిబిరంలో 232 మందికి నిర్ధారణ పరీక్షలు చేయగా ఐదుగురికి క్యాన్సర్ ఉన్నదని నిర్ధారణ అయింది అన్నారు.సమయాభావం వలన సుమారు 200 మంది తిరిగి వెళ్లారని చెప్పారు. ఈ కార్యక్రమం లో గవర్నర్ నరహరి సుధాకర్ రెడ్డి రమేష్ ఆర్సి డా రామ్ నర్సయ్య, నాగవాణి, క్యాన్సర్ హాస్పటల్ డాక్టర్స్ డాక్టర్ రష్మీ, డాక్టర్ రవిశంకర్,డాక్టర్ ప్రదీప్ రెడ్డి తో 15 మంది సభ్యులు లైన్స్ క్లబ్ పూర్వపు గవర్నర్లు లయన్ డాక్టర్ కే రాజేందర్ రెడ్డి , తమ్మెర లక్ష్మీ నరసింహారావు, క్యాంపు చైర్మన్ డాక్టర్ కె.యాదగిరి రెడ్డి , కో చైర్మన్ తమ్మెర విశ్వేశ్వరరావు , జిల్లా బాధ్యులు రేగురి వెంకన్న , జోన్ చైర్మన్ డాక్టర్ ఎస్ రామ నర్సయ్య, క్లబ్బు కార్యదర్శి వెంకటేశ్వర్ రెడ్డి, కోశాధికారి రమణారెడ్డి, ముడుపు రవీందర్ రెడ్డి, మల్యాల వెంకటేశ్వరరావు,తమ్మెర వీరభద్రరావు,తమ్మి ఉపేందర్ రావు టి వెంకన్న , గోవిందరాజు ,వికాస తరంగిణి తొర్రూర్ చైర్మన్ కుందూరు గీతారెడ్డి,పి ఆర్ ఓ ఇమ్మడి రాంబాబు సభ్యులు, ప్రసూన విజయలక్ష్మి,శైలజ రేణుక,స్వరూప, రాణి,గీతా ,రాణి తదితరులు పాల్గొన్నారు.

# వలిగొండ మండల కేంద్రంలో ఘనంగా జిట్టా బాలకృష్ణారెడ్డి 2వ వర్ధంతి వేడుకలు

## స్వర్గీయ జిట్టా బాలకృష్ణారెడ్డి ఘనంగా నివాళులర్పించిన అభిమానులు

**మీడియా టుడే వలిగొండ సెప్టెంబర్ : 06**

తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు స్వర్గీయ జిట్టా బాలకృష్ణారెడ్డి 2వ వర్ధంతి కార్యక్రమాన్ని ఆదివారం వలిగొండ మండల కేంద్రంలోని రాజీవ్ చౌరస్తా వద్ద జిట్టా అభిమానుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పలు పార్టీల నాయకులు మాట్లాడుతూ జిట్ట బాలకృష్ణారెడ్డి తెలంగాణ కోసం తన జీవితాన్ని త్యాగం చేశాడని ఆయన ఎంతోమందికి ఆదర్శ ప్రాయుడని వారన్నారు. అంతేగాక తెలంగాణ రాష్ట్రం ఏర్పడడం కోసం తనదైన శైలిలో భువనగిరి గడ్డ నుండి ఉద్యమాన్ని మొదలుపెట్టి పల్లె పల్లెలు నుండి ఢిల్లీ వరకు తీసుకెళ్లిన గొప్ప నాయకుడు బాలకృష్ణారెడ్డి అని వారు గుర్తు చేశారు. ఆయన తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సాధనలో ప్రధాన భూమిక పోషించి సర్వస్వం కోల్పోయి చివరకు ఆస్తులను కూడా పోగొట్టుకుని ఎన్నో ఒడుదుడుకులను ఎదుర్కొన్న గొప్ప నాయకుడు బాలకృష్ణారెడ్డి అని వారన్నారు. బాలకృష్ణారెడ్డి అడుగుజాడల్లో నడవాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువురు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బత్తిని సహదేవ్ గౌడ్ డిసిసి ప్రధాన కార్యదర్శి మస్కు నరసింహ, జిట్టా అభిమానులు చిలుకూరు సత్తిరెడ్డి, బొల్లు శ్రీనివాస్, నానంచర్ల రమేష్, ఎండి సమ్మద్, కంకల శ్రీను, మోహన్, లగ్గోని వెంకటేశం, కూర వెంకటేశం, కొండూరు సత్తయ్య, సురేష్ మాజీ ఎంపీపీ బడుగు సత్యనారాయణ, తెలంగాణ ఉద్యమకారుల పోరం ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు శీలం స్వామి, బత్తిని రవీందర్, కాసుల వెంకన్న



గౌడ్, కొండూరు సాయి, ఉద్యమకారుల పూర్వం మండల అధ్యక్షులు మారగొని శ్రీనివాస్ గౌడ్, బీసీ సంఘం మండల అధ్యక్షులు సాయిని యాదగిరి కంకల కిష్టయ్య సీనియర్ పాత్రికేయులు పడమటి దామోదర్ రెడ్డి రాపోలు సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

# రాంటెక్ శివారులో చిరుత.. జాగ్రత్త!

- పరిసర గ్రామాలకు అటవీశాఖ అధికారులు హెచ్చరిక.
- సిరల గ్రామం అటవీ ప్రాంతంలో ఆరు నెలలు నుంచి చిరుత సంచారం.
- వారం రోజులు పాటు పశువులు బయట కట్టవద్దు. రేంజ్ ఆఫీసర్ శంకర్.

**భైంసా సెప్టెంబరు 6 మీడియా టుడే జిల్లా ప్రతినిధి**



ముధోల్ రాంటెక్ గ్రామ శివారులో చిరుత పులి సంచారం కలకలం రేపింది.అదే గ్రామానికి చెందిన దేవ్కే బాబాసాహెబ్ గోవింద్ ఆదివారం వ్యవసాయ క్షేత్రం వైపు వెళ్తుండగా పొలంలో చిరుత పులి కనిపించింది. దీంతో భయాందోళనకు గురైన వారు వెంటనే గ్రామస్థులకు సమాచారం అందించారు. విషయం తెలుసుకున్న గ్రామస్థులు కర్రలు చేతబట్టి అప్రమత్తమయ్యారు. వెంటనే గ్రామ ప్రజలు అటవీశాఖ అధికారులు సమాచారం ఇవ్వడంతో అదే రాత్రి భైంసా రేంజ్ అధికారి శంకర్, ఫారెస్ట్ సెక్షన్ అధికారి రవి కుమార్, బీట్ అధికారి సంజీవ్ రాంటెక్ గ్రామానికి చేరుకున్నారు. చిరుత సంచరించిన ప్రాంతాన్ని పరిశీలించి పాదముద్రలను సేకరించారు. పాదముద్రలను పరిశీలించిన అధికారులు చిరుత పులి సంచారం జరిగినట్లు నిర్ధారించారు.వ్యవసాయ పనులకు వెళ్లే రైతులు ఒంటరిగా కాకుండా గుంపులుగా వెళ్లాలని రేంజ్ అధికారి శంకర్ సూచించారు. తప్పనిసరిగా కర్రలు వెంట తీసుకెళ్లాలని, అప్రమత్తంగా ఉండాలని కోరారు. రాత్రి వేళ పశువులను బయట కట్టకుండా కొట్టాల్లోనే కట్టివేయాలని సూచించారు.చిరుత సంచారం నేపథ్యంలో మచ్కల్, హంగీర్గా, ఇలేగాం, బడగం, చీరాల, ముద్గల్, దేగాం గ్రామాల ప్రజలు వారం రోజుల పాటు అప్రమత్తంగా ఉండాలని అటవీశాఖ అధికారులు సూచించారు. చిరుత పశువులపై దాడి చేసి నష్టం కలిగించినట్లయితే ప్రభుత్వ నిబంధనల ప్రకారం సాయ సహకారాలు అందిస్తామని రేంజ్ అధికారి శంకర్ తెలిపారు...

# హామీలు ఎక్కడ? కాంగ్రెస్‌కు బాకీ కార్డులు

## ఆరు గ్యారెంటీలు.. 420 హామీల అమలులో విఫలం: బీఆర్ఎస్ ఆరోపణ



త్రిపురారం: సెప్టెంబర్ 6 **మీడియా టుడే (నల్గొండ జిల్లా బ్యూరో)** కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందని ఆరోపిస్తూ త్రిపురారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. మాజీ ట్రైకర్ చైర్మన్ ఇస్లావత్ రామచంద్రనాయక్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రకటించిన ఆరు గ్యారెంటీలతో పాటు 420 హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిందని బీఆర్ఎస్ నాయకులు విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ పార్టీకి బాకీ కార్డులను ప్రజలకు అందజేశారు.

**పారిశుద్ధ్యంపై బీఆర్ఎస్ దృష్టి**

అనంతరం బీఆర్ఎస్ నాయకులు బాబు సాయిపేట గ్రామంలో పర్యటించి గ్రామంలోని పారిశుద్ధ్య పరిస్థితులను పరిశీలించారు. గ్రామంలో పారిశుద్ధ్య సమస్యలపై సంబంధిత కార్యదర్శితో మాట్లాడి, ప్రజలు ఇబ్బందులు పడకుండా తక్షణమే చర్యలు చేపట్టాలని కోరారు. పారిశుద్ధ్య లోపాలతో ప్రజలు అనారోగ్యాల బారిన పడుతున్నారని పేర్కొంటూ, గ్రామంలో పారిశుద్ధ్య చర్యలను మెరుగుపరచాలని డిమాండ్ చేశారు.

# వడ్గావ్ హెచ్ఎం వార్లే మహేష్‌కు ఘన సన్మానం



**తానూర్,సెప్టెంబర్ 06():** మండలంలోని వడ్గావ్ ప్రాథమిక పాఠశాల హెచ్ఎం వార్లే మహేష్ మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం అందుకున్నారు,ఈ సందర్భంగా ఆదివారం వడ్గాం బుద్ధ విహార్‌లో కమిటీ ఆధ్వర్యంలో ఆయనను, మరో ఉపాధ్యాయుడిని శాలువాలతో ఘనంగా సన్మానించారు, అంకితభావంతో పాఠశాల రూపురేఖలు మార్చి, విద్యార్థుల సంఖ్యను పెంచినందుకు గ్రామస్తులు మహేష్‌ను అభినందించారు,ఈ కార్యక్రమంలో సర్పంచ్ సుమన్ బాయి - గోవింద్ పటేల్, గ్రామస్థులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

# విద్యార్థుల్లో మేధాశక్తి, ఏకాగ్రతకు చదరంగం ఎంతో ముఖ్యం

## జగిత్యాలలో జీనియస్ చెస్ అకాడమీ ప్రారంభం

## ఎమ్మెల్యే సంజయ్‌కుమార్



**జగిత్యాల మీడియా టుడే- సెప్టెంబర్ 6**

విద్యార్థుల్లో మేధాశక్తి, ఏకాగ్రతకు చదరంగం ఎంతో ముఖ్యమని జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పేర్కొన్నారుపట్టణంలో విద్యార్థులకు చదరంగంలో మెరుగైన శిక్షణ అందించేందుకు ఏర్పాటు చేసిన జీనియస్ చెస్ అకాడమీని ఆదివారం ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ మాట్లాడుతూ.. చదరంగం ఆటతో విద్యార్థుల్లో మేధాశక్తితో పాటు ఏకాగ్రత, ఆలోచనా సామర్థ్యం, నిర్ణయాలు తీసుకునే నైపుణ్యం పెరుగుతాయని అన్నారు. చిన్నతనం నుంచే పిల్లలను చదరంగం వైపు ప్రోత్సహించాలని తల్లిదండ్రులకు సూచించారు. చదరంగంపై ఆసక్తి ఉన్న విద్యార్థులకు సరైన శిక్షణ అందితే రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించే అవకాశాలు ఉంటాయని పేర్కొన్నారు.ప్రత్యేక ఆహ్వానితులుగా ఎమ్మెల్సీ ఎల్. రమణ, మాజీ మంత్రి టి. జీవన్‌రెడ్డి పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ జగిత్యాలలో జీనియస్ చెస్ అకాడమీ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ప్రతిభ ఉన్న విద్యార్థులను గుర్తించి వారికి నాణ్యమైన శిక్షణ అందిస్తే భవిష్యత్‌లో జాతీయ, అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులుగా తీర్చిదిద్దేందుకు ఈ అకాడమీ మంచి వేదికగా ఉపయోగపడుతుందని అన్నారు.అకాడమీ డైరెక్టర్, సీనియర్ కోచ్ కంకటి అనూప్‌కుమార్ మాట్లాడుతూ విద్యార్థుల్లోని చెస్ ప్రతిభను వెలికితీసి, క్రమబద్ధమైన శిక్షణ అందించడమే లక్ష్యమన్నారు.కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సమీండ్ల వాణి శ్రీనివాస్, మాజీ జెడ్పీ చైర్మన్ వసంత సురేష్, మున్సిపల్ మాజీ చైర్మన్ ఏ. జ్యోతి లక్ష్మణ్, డీసీసీ అధ్యక్షుడు నందయ్య, అకాడమీ నిర్వాహకులు సంగీత, డాక్టర్ నవీన్, వ్యవస్థాపకులు కంకటి కనకయ్య, కోఆర్డినేటర్ సుజన్‌కుమార్, సతీష్‌బాబు, కౌన్సిలర్లు, సర్పంచులు, చెస్ కోచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

# కొలనుపాకలో గౌడ సంఘం ఆధ్వర్యంలో కులదైవమైన శ్రీసూరమాంబ సహిత కంఠమహేశ్వర రేణుక ఎల్లమ్మ బోనాలు

**మీడియా టుడే, సెప్టెంబరు06/ఆలేరు ఆర్సీ ప్రతినిధి ఎన్ ఆర్ ఆర్:**



యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొలనుపాక గ్రామం ఆదివారం రోజు శ్రావణమాసం సందర్భంగా గౌడ సంఘం ఆధ్వర్యంలో కులదైవమైన శ్రీ సూరమాంబ సహిత కంఠమహేశ్వరుడు, శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లికి బోనాలు సమర్పించి తమ మొక్కులను చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో భైరి విజయలక్ష్మి, నిహారిక, హిమశ్రీ, కళ్యాణి, ప్రీతి, దూడల పోచమ్మ, ఉమా, సుజాత, రాధ, రేవతి, పార్వతి సాహితి, నలవాల సోమలింగం గౌడ్, దూడల నర్సింలు గౌడ్, భైరి విశ్వనాథం గౌడ్, పార్వతి రమేష్ గౌడ్, తదితరులు, పాల్గొన్నారు.

## ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులుగా రెండవసారి బుగుడాల రాములు ఏకగ్రీవ ఎన్నిక



**నారాయణఖేడ్** ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులుగా సిక్స్ టీవీ రిపోర్టర్ బుగుడాల రాములు రెండవసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు ఆదివారం నాడు నారాయణఖేడ్ పట్టణంలోని కింగ్ ప్యాలెస్ ఫంక్షన్ హాల్ లో టీయూడబ్ల్యూజేయు యూనియన్ డివిజన్ కమిటీ ఎన్నికలు నిర్వహించారు ఎన్నికలకు టియుడబ్ల్యూజేయు యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పైసల్ జిల్లా అధ్యక్షులు బండారి యాదగిరి ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షులు ఆసిఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాహు ఫ్ తదితరులు పాల్గొన్నారు తన ఎన్నికకు సహకరించిన డివిజన్ కమిటీ టియుడబ్ల్యూజేయు సభ్యులకు రాష్ట్ర ఉపాధ్యక్షులు పైసల్ కు జిల్లా అధ్యక్షులు బండారి యాదగిరికి ఎలక్ట్రాన్ మీడియా అధ్యక్షులు ఆసిఫ్ కు ప్రధాన కార్యదర్శి రాహుఫ్ రెండోసారి ఎలక్ట్రాన్ మీడియా నారాయణఖేడ్ డివిజన్ అధ్యక్షులుగా ఎన్నికైన రాములు ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారుళి

## ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం



**మీడియా టుడే, సెప్టెంబరు06/ఆలేరు ఆర్సీ ప్రతినిధి ఎన్ ఆర్ ఆర్:**
యాదాద్రి భువనగిరి జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డులు అందుకున్న జడ్పీహెచ్ఎస్ మోత్కూర్ ఉపాధ్యాయుడు ఇండ్ల రాంప్రసాద్, జడ్పీహెచ్ఎస్ పాటిమట్ల ఉపాద్యాయుడు దర్శనం వెంకన్న,మరియు ఎంపీ యుపిఎస్ కాంచనపల్లి ఉపాద్యాయుడు కూరెళ్ల యాకస్వామిలకు శుభాకాంక్షలు తెలియచేస్తూ మోత్కూర్ పట్టణ కేంద్రంలో ఘనంగా శాలువాలతో సన్మానించి ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా స్థాయి అవార్డులు రావడం ఈ ప్రాంతానికే గర్వకారణం అని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చిప్పలపల్లి మహేంద్రనాథ్, బిఆర్ఎస్ నాయకులు మర్రి అనిల్ అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా నాయకులు దాసరి తిరుమలేష్, కూరెళ్ల పరమేష్, ప్రభుత్వ ఉపాధ్యాయులు మందుల కృష్ణయ్య,కూరెళ్ల రవి, దళిత నాయకులు కూరెళ్ల రమేష్, చుక్క అశోక్, కొంపెల్లి మల్లేష్, కూరెళ్ల శ్రీశైలం, కూరెళ్ల నర్సింహా, చెడిపెల్లి ఆనంద్ మరియు కందుకూరి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## మీడియా ప్రజల గొంతుకగా నిలవాలి

M1 TV ప్రాంతీయ కార్యాలయాన్ని ప్రారంభించిన అల్లం స్వప్న బాల కిషోర్ రెడ్డి



నాగరాజు, వరంగల్,మీడియా టుడే,సెప్టెంబర్ 06
సమాజంలో జరుగుతున్న విషయాలను ప్రజలకు చేరవేయడంలో, ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో మీడియా పాత్ర ఎంతో కీలకమని ప్రముఖ పారిశ్రామికవేత్త అల్లం స్వప్న బాల కిషోర్ రెడ్డి అన్నారు.ఆదివారం వరంగల్‌లో వీ1 ఎం ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రాంతీయ కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమానికి అల్లం స్వప్న బాల కిషోర్ రెడ్డి, జిల్లా నాయకులు అల్లం మర్రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్యాలయాన్ని ప్రారంభించిన అనంతరం మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ.. ప్రజలకు వాస్తవాలను అందిస్తూ, సమాజ అభివృద్ధికి మీడియా ఒక బలమైన వారధిగా నిలవాలని ఆకాంక్షించారు.ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి, బాధితుల తరఫున ప్రజల గొంతుకగా నిలవడం మీడియా బాధ్యత అని పేర్కొన్నారు. బాధ్యతాయుతమైన జర్నలిజంతో ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలని మీడియా ప్రతినిధులకు సూచించారు.ఈ సందర్భంగా వీ1 ఎం సీఈఓ అమరేంద్ర చారి, డీఎం బేతి రాజు, ఆర్‌సీవోలు ముదిగొండ శ్రీనివాస్, బేతి ఆకాశ్‌లను అల్లం స్వప్న బాల కిషోర్ రెడ్డి, జిల్లా నాయకులు అల్లం మర్రెడ్డి ఘనంగా సన్మానించారు. శాలువాలతో సత్కరించి, వస్త్రాలు అందజేసి వారి సేవలను అభినందించారు.వీ1 ఎం ప్రాంతీయ కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన నిర్వాహకులకు వారు కృతజ్ఞతలు తెలిపారు. మీడియా రంగంలో సేవలందిస్తున్న ప్రతి ఒక్కరినీ అభినందిస్తూ, భవిష్యత్తులో ప్రజా సమస్యలకు మరింత ప్రాధాన్యతనిస్తూ సమాజానికి సేవ చేయాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కందికొండ రాజు, సాయిలి మధు, బోయ అశోక్, వీ1 ఎం ప్రతినిధులు, మీడియా మిత్రులు, జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

## నూనెముంతల బుచ్చిరాములు కుటుంబ సభ్యులను పరామర్శించిన సూదగాని హరిశంకర్ గౌడ్



**మీడియా టుడే, సెప్టెంబరు06/ఆలేరు ఆర్సీ ప్రతినిధి ఎన్ ఆర్ ఆర్:**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండలం ఖప్రాయపల్లిలో ఆత్మీయులు నూనెముంతల భానుగౌడ్ తండ్రి నూనెముంతల బుచ్చి రాములు గౌడ్(మాజీ సర్పంచ్) ఇటీవల ఆకస్మికంగా మృతి చెందడం జరిగింది.వారి మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలియజేసి, ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి, చిత్ర పటానికి నివాళు లర్పించిన సుదగాని ఫౌండేషన్ చైర్మన్ సుదగాని హరిశంకర్ గౌడ్.

# వంటా-వార్పుతో కాంగ్రెస్ పాలనపై బీఆర్ఎస్ సమరభేరి

### కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలనపై పెగడపల్లిలో వంటా-వార్పుతో వినూత్న నిరసన

**మీడియా టుడే: బోధన్:**
**(సెప్టెంబర్ 6): నిజామాబాద్ జిల్లా:**
తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా బీఆర్ఎస్ రాష్ట్రవ్యాప్తంగా చేపడుతున్న నిరసన కార్యక్రమాల్లో భాగంగా పెగడపల్లి గ్రామంలో శనివారం వంటా-వార్పు నిరసన కార్యక్రమం నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జి ఆయేషా ఫాతిమా అమెర్ ఆధ్వర్యంలో గ్రామ బస్‌స్టాండ్ వద్ద పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బహిరంగ ప్రదేశంలో పొయ్యిలు ఏర్పాటు చేసి వంటలు చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వంపై వినూత్న రీతిలో నిరసన వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిస్థాయిలో అమలు చేయడంలో విఫలమైందని బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. ఆయేషా ఫాతిమా అమెర్ మాట్లాడుతూ మహిళలు, రైతులు, యువత, విద్యార్థులు సహా అన్ని వర్గాల ప్రజలకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. పెండింగ్‌లో ఉన్న ప్రజా సమస్యలకు తక్షణ పరిష్కారం చూపాలని కోరారు. ప్రజల సమస్యలను ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తే రానున్న రోజుల్లో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ వంటా-వార్పు నిరసన కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, మహిళా కార్యకర్తలు, యువజన నాయకులు, పార్టీ కార్యకర్తలు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## ఫోటో రైట్ జంగా వెంకటయ్యను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావు



**మిర్యాలగూడ, సెప్టెంబర్ 6 (మీడియా టుడే):**
మిర్యాలగూడ మండలంలోని గోగువారిగూడెం మాజీ ఉపసర్పంచ్ జంగా వెంకటయ్యను ఆదివారం మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు ప్రత్యేకంగా పరామర్శించారు. వ్యవసాయ పనుల్లో భాగంగా మోటర్ మరమ్మతులు చేస్తున్న క్రమంలో వెంకటయ్య విద్యుత్ షాక్ కి గురై, హైదరాబాద్ లోని యశోదా ఆసుపత్రిలో చికిత్స తీసుకొని ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. ప్రమాద విషయం తెలిసిన మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావు ఆదివారం గ్రామానికి వచ్చి ప్రత్యేకంగా పరామర్శించి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, రైతుబంధు సమితి జిల్లా మాజీ అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచులు దాములూరు రంగారావు, రవీందర్ నాయక్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు తుమ్మల ఫణి కుమార్, సీనియర్ జర్నలిస్ట్ జంగా లక్ష్మణ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## నాగారంలో ఘనంగా పోచమ్మ బోనాలు



సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలం నాగారం గ్రామంలో పోచమ్మ బోనాల పండుగ అత్యంత వైభవంగా కనుల పండుగ నిర్వహించారు మహిళలు బోనాలను పసుపు కుంకుమతో అలంకరించి వేపాకు రెమ్మలు చుట్టి దీపాలు వెలిగించి శివసత్తుల పూనకాలతో డప్పు చప్పులతో ర్యాలీగా తరలి వెళ్లి అమ్మవారికి నైవేద్యం సమర్పించి కొబ్బరికాయలు కొట్టి సమర్పించారు సకాలంలో వర్షాలు పడి పంటలు సమృద్ధిగా పండాలని ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో విరజిల్లాలని అమ్మవారినీ కోరుకున్నారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఇజ్జగిరి సంపత్ ఉపసర్పంచ్ కొలిపాక సంపత్ వార్డు సభ్యులు గ్రామ ప్రజలు మహిళలు తదితరులు పాల్గొన్నారు

## ఎక్స్( ఇ) ద్వారా పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కి శుభాకాంక్షలు తెలిపిన సీ ఎం రేవంత్ రెడ్డి



**నిజామాబాదు సెప్టెంబర్ 06 (మీడియా టుడే ప్రతినిధి):**
సామాన్య కార్యకర్త నుంచి పార్టీ రాష్ట్ర రథసారథి వరకు ఎదిగి... పీసీసీ అధ్యక్షులుగా రెండేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ కి హృదయపూర్వక శుభాకాంక్షలు.బీసీ బిడ్డకు తెలంగాణ కాంగ్రెస్ పగ్గాలు అప్పగించిన నిర్ణయం...కేవలం ఒక పదవిని అప్పగించడం కాదు, సామాజిక న్యాయంపై కాంగ్రెస్‌కు ఉన్న నిబద్ధతకు నిదర్శనం ఆ బాధ్యతను స్వీకరించిన నాటి నుంచి... ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే నాయకత్వంలో రాహుల్ గాంధీ మార్గదర్శకత్వంలో,పార్టీని బలోపేతం చేస్తూ, కార్యకర్తలకు అండగా నిలుస్తూ,మహేష్ కుమార్ గౌడ్ సాగిస్తున్న ప్రస్థానం అభినందనీయం.ఇదే అంకితభావంతో ప్రజాసేవలో మరిన్ని మైలురాళ్లు చేరుకోవాలని కోరుకుంటూ మహేష్ కుమార్ గౌడ్ కి హృదయపూర్వక శుభాకాంక్షలు.

## రైల్వే ఉద్యోగ విరమణ సందర్భంగా హనుమంత్ రెడ్డికి ఘన సన్మానం

**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, సెప్టెంబర్ 6 :**
పటాన్ చెరు లోని మైత్రి క్రీడా మైదానంలో రైల్వే ఉద్యోగి హనుమంత్ రెడ్డి పదవీ విరమణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పటాన్ చెరు మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, రమాదేవి ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా హనుమంత్ రెడ్డి కి పదవీ విరమణ శుభాకాంక్షలు తెలియజేసి, శాలువాతో ఘనంగా సన్మానించారు. రైల్వే శాఖలో సుదీర్ఘకాలం సేవలందించి, తన విధులను అంకితభావంతో నిర్వహించిన హనుమంత్ రెడ్డి సేవలు అభినందనీయమని మెట్టు కుమార్ యాదవ్ పేర్కొన్నారు. అలాగే, మైత్రి క్రికెట్ క్లబ్‌తో అనుబంధం కొనసాగిస్తూ స్థానిక యువతను క్రీడల వైపు ప్రోత్సహించడంలో ఆయన చూపుతున్న ఆసక్తి ప్రశంసనీయమన్నారు. పదవీ విరమణ అనంతరం కూడా ఆయురారోగ్యాలతో సంతోషంగా జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మైత్రి క్రికెట్ క్లబ్ సభ్యులు, స్నేహితులు, శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.




## ఓట్ల కోసం వచ్చిన నాయకులు బుల్లెట్ ట్రైన్ ఉద్యమానికి రారా

- తెలంగాణ అమరవీరుడు కొండేటి వేణుగోపాల్ రెడ్డి సేవా ట్రస్ట్ అధ్యక్షుడు సిద్ధార్థ రెడ్డి




**సూర్యాపేట, సెప్టెంబర్ 06 (మీడియా టుడే):**
ఎన్నికల సమయంలో ఓట్ల కోసం ప్రజల చుట్టూ తిరిగే నాయకులు, ప్రజల అవసరాల కోసం మంజూరైన బుల్లెట్ ట్రైన్ మార్గాన్ని పక్కదారి పట్టించే ప్రయత్నం జరుగుతున్నా కొనసాగుతున్న ఉద్యమంలో ఎందుకు భాగస్వాములు కావడం లేదని తెలంగాణ అమరవీరుడు కొండేటి వేణుగోపాల్ రెడ్డి సేవా ట్రస్ట్ అధ్యక్షుడు సిద్ధార్థ రెడ్డి ప్రశ్నించారు. బుల్లెట్ ట్రైన్ సాధన కోసం నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షలు ఆదివారం 24వ రోజుకు చేరుకోగా, ట్రస్ట్ సభ్యులు దీక్షలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా సిద్ధార్థ రెడ్డి మాట్లాడుతూ ప్రజల కనీస అవసరాలను పరిష్కరించలేని నాయకులు, సూర్యాపేటకు మంజూరైన బుల్లెట్ ట్రైన్‌ను సాధించుకునే ఉద్యమానికి కనీసం సంఘీభావం తెలపకపోవడం సరికాదన్నారు. ప్రజల పక్షాన నిలవని నాయకులకు ప్రజలు ఎలా ఓట్లు వేస్తారని ప్రశ్నించారు. బుల్లెట్ ట్రైన్ సాధన ఉద్యమానికి ప్రజల నుంచి సంపూర్ణ మద్దతు లభిస్తోందని తెలిపారు.దీక్షలో వేణు, కృష్ణయ్య, గోపి, భరణికుమార్, ప్రవీణ్, అంజయ్య, బాలయ్య, శివశంకర్, రోహిత్, శివచరణ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

**బుల్లెట్ ట్రైన్ దీక్షకు మేర సంఘం సంఘీభావం :**
బుల్లెట్ ట్రైన్ సాధన కోసం కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలకు సూర్యాపేట పట్టణ మేర సంఘం నాయకులు సంఘీభావం తెలిపారు. 24వ రోజు దీక్షలో తెలంగాణ అమరవీరుడు కొండేటి వేణుగోపాల్ రెడ్డి సేవా ట్రస్ట్ సభ్యులు పాల్గొనగా, మేర సంఘం నాయకులు కొత్త బస్టాండ్ నుంచి శంకర్‌దాస్ మీదుగా దీక్షా శిబిరం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. బుల్లెట్ ట్రైన్ కావాలంటూ నినాదాలు చేస్తూ దీక్షా శిబిరానికి చేరుకుని మద్దతు తెలిపారు.బుల్లెట్ ట్రైన్ సాధన ఉద్యమానికి ఎప్పుడు పిలుపునిచ్చినా మేర సంఘం ఆధ్వర్యంలో పాల్గొంటామని నాయకులు హామీ ఇచ్చారు. సంఘీభావం తెలిపిన వారిలో మునగాల సతీష్, కృష్ణ, సిద్ధప్ప, వెంకటేశ్వర్లు, ఉపేందర్, మురళి, వెంకట్, సాయి, వీరేశం, రమాదేవి, సువర్ణ, వర్ష, అమ్మ దివ్య, సంతోష్, నరేందర్ తదితరులు ఉన్నారు.

## దళిత కుటుంబాల ఆర్థిక స్వావలంబనే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**పాడి గేదెల పెంపకంతో కుటుంబ ఆదాయం పెంచుకోవాలి**

**కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం**

**రెండేళ్లలో పరకాల ఇందిరా మహిళా డెయిరీలో 40 వేలకుపైగా కుటుంబాల సభ్యత్వం**

నాగరాజు,మీడియా టుడే, గీసుకొండ,సెప్టెంబర్ 06



దళిత కుటుంబాలు ఆర్థికంగా అభివృద్ధి చెంది, స్వయం ఉపాధి ద్వారా కుటుంబ ఆదాయాన్ని పెంచుకోవాలన్నదే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి అన్నారు.గీసుకొండ మండలం కొనాయమాకుల రైతు వేదికలో గీసుకొండ, సంగెం మండలాలకు చెందిన దళిత కుటుంబాలకు పాడి గేదెల యూనిట్ల మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి లబ్ధిదారులకు మొత్తం 167 పాడి గేదెల యూనిట్ల మంజూరు పత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమానికి ముందు పశువైద్యులు లబ్ధిదారులకు పాడి గేదెల పెంపకం, పశువులకు అందించాల్సిన పోషకాహారం, వ్యాధుల నివారణ, టీకాల ప్రాముఖ్యతతో పాటు వాతావరణ మార్పుల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని సూచించారు. పాడి గేదెల పెంపకం ద్వారా నిరంతర ఆదాయం పొందుతూ కుటుంబ ఆర్థిక పరిస్థితిని మెరుగుపరుచుకోవచ్చన్నారు. గేదెల పెంపకం కేవలం ఒక పథకం మాత్రమే కాదని, కుటుంబాలకు దీర్ఘకాలిక ఆర్థిక భరోసా కల్పించే మార్గమని పేర్కొన్నారు.ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం మహిళల సంక్షేమం, ఆర్థిక స్వావలంబనకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు.పరకాల ఇందిరా మహిళా డెయిరీ ద్వారా రాబోయే రెండు సంవత్సరాల్లో 40 వేలకుపైగా కుటుంబాలను సభ్యులుగా చేర్చి, ప్రతి కుటుంబానికి రెండు పాడి గేదెలు అందించేలా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే వెల్లడించారు. పాడి పరిశ్రమను ప్రోత్సహించడం ద్వారా మహిళలు, దళిత కుటుంబాలకు స్థిరమైన ఆదాయ మార్గాలను కల్పించడమే ప్రభుత్వ ఉద్దేశమని అన్నారు.దళిత కుటుంబాల ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం అందిస్తున్న సహకారాన్ని సద్వినియోగం చేసుకుని, పాడి గేదెలను సంరక్షిస్తూ కుటుంబ ఆదాయాన్ని పెంచుకోవాలని ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి లబ్ధిదారులకు సూచించారు.

## ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ట్రస్మా (తెరాస్మా - తెలంగాణ రికగనిజడ్ స్కూల్

**ప్రైవేటు ఉపాధ్యాయుల సన్మాన మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే.**



మీడియా టుడే నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (సెప్టెంబర్ 6)

భారతదేశ మాజీ రాష్ట్రపతి, గొప్ప విద్యావేత్త డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని మనం ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకుంటున్నాం. అని టీ పీసెస్ ఉపాధ్యక్షులు డిసిసి అధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సమాజంలో ప్రతి ఒక్కరినీ ఉన్నత స్థానంలో కూర్చోబెట్టేది ఉపాధ్యాయుడేముఖ్యంగా ప్రైవేటు పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయులు ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటూ, క్రమశిక్షణతో కూడిన నాణ్యమైన విద్యను అందిస్తున్నారు. కార్పొరేట్ విద్యావ్యవస్థలో ఒత్తిళ్లను తట్టుకుంటూ, విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దుతున్నారు. అటువంటి ప్రైవేటు ఉపాధ్యాయుల కష్టాన్ని గుర్తించి, ఆదివారం ట్రస్మా ఆధ్వర్యంలో ఈ సన్మాన మహోత్సవం ఏర్పాటు చేయడం చాలా అభినందనీయం అని ఈ గౌరవం మా బాధ్యతను మరింత పెంచుతోందని. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేందర్ , ట్రస్మ అధ్యకులు అలా రాజు, సి యం రెడ్డి ,వివిధ పాఠశాలల ప్రతినిధులు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## క్రీడల్లో రాణిస్తే సమాజంలో ప్రత్యేక గుర్తింపు.

**- ఉమ్మడి జిల్లా ఒలింపిక్ కార్యదర్శి కురుమూర్తి గౌడ్**



మహబూబ్ నగర్, సెప్టెంబర్ 06(మీడియాటుడే):

**- మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని** ఇండోర్ స్టేడియంలో ఉమ్మడి జిల్లా యోగా జట్ల ఎంపిక నిర్వహించారు.ఆదివారం ఉమ్మడి జిల్లా ఒలింపిక్ సంఘం కార్యదర్శి కురుమూర్తి గౌడ్ మాట్లాడుతూ... మీరు నమ్ముకున్న క్రీడారంగంలో రాణించడం కోసం ఎంతో కృషి చేస్తూ ముందుకు సాగాలని వారు అన్నారు. రాబోయే రోజుల్లో క్రీడలకు మంచి రోజులు రాబోతున్నాయని, ప్రతి ఒక్కరూ క్రీడలపై మక్కువతో తమ నైపుణ్యాన్ని పెంపొందించుకుంటే విజయం తప్పక వరిస్తుందని అన్నారు.క్రీడల్లో రాణిస్తే సమాజంలో మీకు, మీ తల్లిదండ్రులకు మంచి గుర్తింపు లభిస్తుందని, యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి ఏదైనా ఒక క్రీడను అలవాటు చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఉమ్మడి జిల్లా నుంచి దాదాపు 90 మందికి పైగా విద్యార్థులు పాల్గొన్నారు అని పీడి బాల్ రాజ్ తెలిపారు. రాష్ట్రస్థాయి జట్టు కు ఎంపికైన విద్యార్థులు రంగారెడ్డి జిల్లాలో జరగనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో రిటైర్డ్ పి.డి.లు చెన్న వీరయ్య, రాములు, ఆనంద్ కుమార్, చంద్రశేఖర్, ప్రహ్లాద్, ఖదీర్. రజిని, మణికంఠ, బాలమణి, నాగరాజ్, జగన్ గౌడ్. శ్రీనివాస్, చాకలి శంకర్. నర్మదా. తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారుడు గీకురు రవీందర్ మృతి తీరని లోటు

**మంత్రి పొన్నం ప్రభాకర్ రవీందర్ కుటుంబానికి 50లక్షలు ఇచ్చి ఆదుకోవాలి**

**బీఆర్ఎస్,బీఎస్పీ నాయకుల డిమాండ్**



**చిగురుమామిడి మండల రిపోర్టర్ : మీడియా టుడే , సెప్టెంబర్ 06**

: గత నాలుగు రోజుల క్రితం మృతి చెందిన మాజీజెడ్పిటిసి,ప్రముఖ తెలంగాణ ఉద్యమకారుడు గీకురు రవీందర్ కుటుంబాన్ని ఆదివారం బీఆర్ఎస్ అధికార ప్రతినిధి ఐలేని మల్లికార్జున్ రెడ్డి, బీఎస్పీ నియోజకవర్గ ఇన్చార్జ్ పచ్చిమట్ల రవీందర్ గౌడ్ లు పరామర్శించారు.వారి కుటుంబ సభ్యులను కలిసి తీవ్ర దిగ్భ్రాంతిని, తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అద్భుతమైన పోరాట పటిమ కలిగిన ఒక నికార్సైన బీసీ నాయకుడిని, తెలంగాణ ఉద్యమకారుడిని కోల్పోవడం అత్యంత బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. మలిదశ తెలంగాణ ఉద్యమంలో రాష్ట్రం ఏర్పడే వరకు రవీందర్ అలుపెరగని పోరాటం చేశారని వారు గుర్తుచేశారు.తెలంగాణ కోసం అంతగా శ్రమించిన రవీందర్ కు కనీసం ఉద్యమకారుల పెన్షన్ కూడా అందకపోవడం విచారకరమన్నారు.స్థానిక మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ తక్షణమే స్పందించి,రవీందర్ కుటుంబానికి 50లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఉద్యమకారుల కుటుంబాన్ని సంరక్షించాల్సిన కనీస బాధ్యత ప్రభుత్వంపై,ముఖ్యంగా మంత్రిపై ఉందని బీఆర్ఎస్,బీఎస్పీ పార్టీల పక్షాన వారు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఇరు పార్టీల ముఖ్య నాయకులు, కార్యకర్తలు,స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## ఐతుపల్లి : కాంగ్రెస్ 1000 రోజుల విఫల పాలనపై బీఆర్ఎస్ పార్టీ నాయకుల నిరసన కార్యక్రమం..!!

పెగడపల్లి మండల ప్రతినిధి
సెప్టెంబర్ 06



కాంగ్రెస్ 1000 రోజుల విఫల పాలనపై బీఆర్ఎస్ పార్టీ చేపడుతున్న వారం రోజుల నిరసన కార్యక్రమం లో భాగంగా పెగడపల్లి మండలం ఐతుపల్లి గ్రామంలో ఇంటింటికీ కాంగ్రెస్ పార్టీ ఇచ్చి అమలు చెయ్యని ఇంకా బాకీ ఉన్న హామీలను అమలు చెయ్యాలని బాకీ కార్డులను పార్టీ నాయకులు పంచుతూ నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఉప్పుగండ్ల నరేందర్ రెడ్డి , పల్మార్ విజయ్ యాదవ్ ,జిట్టవే కొండయ్య గోలి సంజీవరెడ్డి , జాన్ పాషా , చీమల తిరుపతి , ఎం డి రహీం , నల్లల మల్లేశం , పలుమార్ల లచ్చయ్య , శ్రీనివాస్ , పలుమార్ల గంగాధర్ , బొమ్మ గోని శ్రీనివాస్ , దేవ గోవర్ధన్ రెడ్డి పాల్గొన్నారు.

# ముత్యాలమ్మ తల్లి గుడికి దారి ఏదీ?

**ఆక్రమణలతో రహదారి లేక ఇబ్బందులు పడుతున్న జానకి నగర్ గ్రామస్తులు**

**పలుమార్లు అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదని ఆరోపణ**

**డొంక రోడ్డు నిర్మాణం వెంటనే పూర్తి చేయాలని బీజేపీ డిమాండ్**



**చిలుకూరు, సెప్టెంబర్ 6: (మీడియా టుడే-:)**

చిలుకూరు మండలం జానకి నగర్ గ్రామంలో శ్రీ ముత్యాలమ్మ తల్లి అమ్మవారి బోనాల పండుగ ఆదివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. గ్రామస్తులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. అయితే అమ్మవారి ఆలయానికి వెళ్లేందుకు సరైన రహదారి లేకపోవడంతో భక్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ గిరిజన మోర్చా జిల్లా కన్వీనర్ బట్టు ఠాగూర్ నగర్ మాట్లాడుతూ.. శ్రీ ముత్యాలమ్మ తల్లి ఆలయానికి వెళ్లే దారిని కొంతమంది తమ స్వలాభం కోసం ఆక్రమించుకున్నారని ఆరోపించారు. దీంతో గ్రామ ప్రజలు, భక్తులు ఆలయానికి వెళ్లేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఆలయానికి వెళ్లేందుకు డొంక రోడ్డు నిర్మాణం పూర్తి చేయాలని కోరుతూ పలుమార్లు ప్రభుత్వ అధికారులకు, స్థానిక ఎమ్మెల్యే పద్మావతి రెడ్డికి సమస్యను విన్నవించినప్పటికీ ఇప్పటివరకు సమస్య పరిష్కారం కాలేదని ఆయన పేర్కొన్నారు. అధికారులు స్పందించకపోవడం వల్ల గ్రామ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.శీతుల భవాని అమ్మవారి ఆలయం, నాగుల చవితి కార్యక్రమాలతో పాటు ముత్యాలమ్మ తల్లి బోనాల సందర్భంగా భక్తులు బోనాలు ఎత్తుకొని ఆలయానికి వెళ్లేందుకు కూడా రహదారి లేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.ప్రభుత్వ అధికారులు ఈ సమస్యపై సమగ్ర విచారణ జరిపి, ఆలయానికి వెళ్లే దారిని పరిశీలించి, అవసరమైన చోట ఆక్రమణలను తొలగించి డొంక రోడ్డు నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేయాలని బట్టు ఠాగూర్ నగర్ డిమాండ్ చేశారు.మంత్రి సొంత ఇలాకాలోనే ఆలయానికి వెళ్లేందుకు రహదారి లేక గ్రామ ప్రజలు ఇబ్బందులు పడుతున్న పరిస్థితిపై ప్రభుత్వం వెంటనే స్పందించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## అత్యంత వైభవంగా జరుగుతున్న ముత్యాలమ్మ పండుగ



**సూర్యాపేట / హుజూర్ నగర్, సెప్టెంబర్ 06. మీడియా టుడే:**

హుజుర్ నగర్ పట్టణం లో ఉత్సవాల్లో బిఆర్ఎస్ నాయకులు పిల్లుట్ల రఘు పాల్గొని భక్తి శ్రద్ధలతో ముత్యాలమ్మ తల్లిని పూజించి చీర, సారె, పూలు, పండ్లు, నైవేద్యం అదించడం జరిగింది. ఈ సందర్భంగా పిల్లుట్ల రఘు మాట్లాడుతూ.. ముత్యాలమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు పాల్గొని నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, భోగ భాగ్యాలతో, విలసిల్లాలని, నియోజకవర్గ ప్రజలు పాడిపంటలతో, సుఖ సంతోషాలతో సుభిక్షంగా ఉండాలని, ముత్యాలమ్మ జాతరను రాష్ట్రస్థాయి జాతరల చేయాలనీ కోరుకున్నారు. రాబోవు రోజులలో బి ఆర్ యస్ పార్టీ అధికారం లోకి రాగానే ఇక్కడ కూడా మేళ్లచెర్వు జాతర ఏవిదంగా అయితే ఎద్దుల పందెంలు, కబడ్డీ పోటీలు నిర్వహించి జాతర రాష్ట్ర స్థాయి లో ఏవిదంగా గుర్తింపు పొందిందో హుజుర్ నగర్ ముత్యాలమ్మ జాతర కూడ ఆ రకమైన గురింపు తీసుకువచ్చే విదంగా కృషి చేస్తానని, కోరడం జరిగింది. ముత్యాలమ్మ జాతరకు ఈ రెండు రోజులు లక్షల మంది తరలి వస్తారని పోలీస్ లు శాంతియుతంగా జాతరను నిర్వహించాలని, అంతకు ముందు పొట్టి శ్రీరాములు సెంటర్ నుంచి డప్పు కళాకారుల కొలహలం నడుమ బి ఆర్ యస్ నాయకులు రఘును గుడి దగ్గరకు భారీ జనసందోహం నడుమ తీసుకోనివచ్చి ముత్యాలమ్మ తల్లి దర్శనం చేయించి, తదుపరి పూజారులు, నిర్వాహకులు రఘును సత్కారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో, మాజీ జడ్పీటీసీ జగన్ నాయక్, బి ఆర్ యస్ పార్టీ సీనియర్ ఉద్యమ నాయకులు న్యాయవాది నగేష్ రాథోడ్, ముల్కపల్లి రాంబాబు, స్థానిక కౌన్సిలర్ నాగరాజు, కౌన్సిలర్ కొలపూడి శ్రీనాద్, కౌన్సిలర్ చిట్టీపోతుల రమేష్ సుభద్ర, శ్రీనివాస్ రాజు, జడ అంజి, లక్క వెంకన్న, గుగులోత్ సందీప్, నరేంద్ర, మండవ నాగేశ్వరావు,కోటేశ్వరి, మేరీగా సాయి, హన్ను, భూక్యా రాముడు, పృద్వి, శ్రీకాంత్, పంగా శ్రీను, లావుడియా శ్రీను, సాముల నర్సింహా రెడ్డి, రమేష్ తదితరులు అధిక సంఖ్య లో బి ఆర్ యస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గురువులకు వందనం.. ఆధ్యాత్మిక సేవలకు పురస్కారం

**ఆర్.కె. కళా సాంస్కృతిక ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా పురస్కార మహోత్సవం**

హైదరాబాద్, సెప్టెంబర్ 6( మీడియా టుడే) : డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని ఆర్.కె. కళా సాంస్కృతిక ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువులకు వందనం ప్రతిభా సేవా పురస్కార మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఆదూరి ఉదయ భాస్కర్‌రావు కి ఆధ్యాత్మిక పురస్కారం అందజేశారు.మాతృదేవోభవ పితృదేవోభవ.. ఆచార్యదేవోభవ అనే గురు పరంపరను స్మరించుకుంటూ, ఆదూరి ఉదయ భాస్కర్‌రావు ఆధ్యాత్మిక ప్రస్థానానికి దోహదపడిన తల్లిదండ్రులు, గురువులను ఈ సందర్భంగా స్మరించారు. కీర్తిశేషులు ఆదూరి విశాలాక్షి, తండ్రి ఆదూరి వెంకట సుబ్బారావు, పెద్దమ్మ రావినూతల సత్యవతి, మేనమామ, కుర్తాళం పీఠాధిపతులు శ్రీ శ్రీ విశుతానంద భారతి రెండవ స్వామివారి అనుగ్రహంతో తన ఆధ్యాత్మిక ప్రయాణం కొనసాగిందని నిర్వాహకులు తెలిపారు.

**క్రియాయోగం, ధ్యానంపై సాధకులకు మార్గదర్శనం**

హిమాలయన్ మాస్టర్ మహావతార్ బాబాజీ మార్గంలో శ్రీ విద్యాపరమైన క్రియాయోగ దీక్షను 2000 సంవత్సరంలో గురుపూర్ణిమ చంద్రగ్రహణం సందర్భంగా డాక్టర్ అరిపిరాల విశ్వం గురువుగారి ద్వారా స్వీకరించినట్లు పేర్కొన్నారు.పరమగురువుల జ్ఞానాన్ని ఆన్‌లైన్ తరగతుల ద్వారా పలువురు సాధకులకు అందిస్తూ, మంత్రజ్ఞానం, యోగం, ధ్యానం, క్రియాయోగం తదితర ఆధ్యాత్మిక అంశాలపై మార్గదర్శనం చేస్తున్నట్లు తెలిపారు.

**ఆధ్యాత్మిక సాధనలకు విస్తృత సేవలు**




శ్రీ మహాలక్ష్మి సాధనలో భాగంగా 12 అమావాస్యల పాటు సంవత్సర కాలం గోశాలలో యజ్ఞ కార్యక్రమాలు నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. అలాగే ఆషాఢ అమావాస్య సందర్భంగా పూర్ణాహుతి కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు.

## ఇచ్చిన మాట నిలబెట్టుకున్న గ్రూప్--1 శిక్షణాధికారులు

**మహాత్మా జ్యోతి బా పూలే గురుకుల పాఠశాలకు ప్రొజెక్టర్ వితరణ.**





**మహబూబ్‌నగర్. సెప్టెంబర్06(మీడియా టుడే):-**

విద్యార్థుల అభ్యసనకు సాంకేతికతను జోడించాలనే ఉద్దేశంతో ఇచ్చిన మాటను గ్రూప్--1 శిక్షణాధికారులు నిలబెట్టుకున్నారు. ఫిబ్రవరి నెలలోబురుగుపల్లి మహాత్మా జ్యోతి బా పూలే రెసిడెన్షియల్ వెల్ఫేర్ స్కూల్‌ను గ్రూప్ వన్ శిక్షణ అధికారులుసందర్శించిన సందర్భంగా పాఠశాల విద్యార్థులకు ప్రొజెక్టర్ అందజేస్తామని వారు హామీ ఇచ్చారు. ఇచ్చిన మాట మేరకు శనివారం జిల్లా బి. సి .అభివృద్ధి అధికారి విష్ణు నందన్, ప్రొబేషనరీ డిప్యూటీ కలెక్టర్ క్రిస్టినా చేతుల మీదుగా పాఠశాలకు ప్రొజెక్టర్‌ను అందజేశారు.విద్యార్థుల బోధనలో ప్రొజెక్టర్ ఎంతగానో ఉపయోగపడుతుందని, డిజిటల్ కంటెంట్ ద్వారా పాఠ్యాంశాలను మరింత ఆసక్తికరంగా, సులభంగా అర్థం చేసుకునే అవకాశం కలుగుతుందని పాఠశాల సిబ్బంది తెలిపారు. తమ హామీని కార్యరూపంలోకి తీసుకువచ్చిన గ్రూప్--1 శిక్షణాధికారులకు పాఠశాల యాజమాన్యం, విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు.ప్రొజెక్టర్ అందజేతకు సహకరించిన వారిలో డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ జైల్స్ అవుల సతీష్, డీఎస్పీ (సివిల్) సి.హెచ్ ఆది శేష రెడ్డి (జీఎల్), పీడీసీ తౌటం రోహిత్ నేత, డీఎస్పీ (సివిల్) బుసిరెడ్డి శాంతన్ కుమార్ రెడ్డి, డీఎస్పీ (సివిల్ కరిపే సాయికమల్, అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ బానోత్ సురేష్‌బాబు, కమర్షియల్ ట్యాక్స్ ఆఫీసర్ వై. సుశాంత్ రెడ్డి, డీఎస్పీ (సివిల్) ఏ. భరత్ కుమార్ రెడ్డి, కమర్షియల్ ట్యాక్స్ ఆఫీసర్ రోహిత్రాజ్ సుద్దాల, మున్సిపల్ కమిషనర్ గ్రేడ్--×× గొల్ల మారుతి, పీడీసీ ఐతు నితీష్ ఉన్నారు.

## ఏఐటీయూసీ రాష్ట్ర మహాసభలకు కదిలిన చిగురుమామిడి కార్మికలోకం

**భవన కార్మికుల హక్కుల సాధనే లక్ష్యం**

**భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు గందె కొమురయ్య..**




**చిగురుమామిడి మండల రిపోర్టర్ : మీడియా టుడే , సెప్టెంబర్ 06**

: కరీంనగర్ జిల్లా కేంద్రంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా జరుగుతున్న ఏఐటీయూసీ రాష్ట్ర మహాసభలకు చిగురుమామిడి మండలం నుండి కార్మికులు, నాయకులు పెద్ద ఎత్తున తరలివెళ్లారు.ఆదివారం మండల కేంద్రంతోపాటు వివిధ గ్రామాల నుండి తరలివచ్చిన కార్మికులు స్వచ్ఛందంగా మహాసభల వైపు అడుగులు వేశారు.ఈ సందర్భంగా భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు గందె కొమురయ్య మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల హక్కుల సాధన, కార్మికుల న్యాయమైన సమస్యలు పరిష్కారం కోసం, సంక్షేమ బోర్డు నిధుల మళ్లింపును అరికట్టాలని డిమాండ్ చేశారు. కార్మికుల రక్షణ, సంక్షేమం కోసం కేటాయించిన నిధులను వేరే పనులకు మళ్ళించడం అన్యాయమని వారు ఆవేదన వ్యక్తం చేశారు.ప్రస్తుత తరుణంలో కార్మిక చట్టాల అమలు,కనీస వేతనాల సాధన కోసం ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందన్నారు.ఈ చారిత్రాత్మక మహాసభలను విజయవంతం చేయడం ద్వారా కార్మిక శ్రేణుల్లో కొత్త ఉత్తేజం వస్తుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. చిగురుమామిడి మండలం నుండి దాదాపు 150మంది కార్మికులు బస్సుల్లో తరలి వెళ్లారు.ఈ కార్యక్రమంలో చిగురుమామిడి మండలానికి చెందిన ఏఐటీయూసీ అనుబంధ సంఘాల నాయకులు ఎనగందుల రాజు, గంగు కుమార్,పుట్ట మహేష్, పెనుకుల సదానందం, పొన్నం రవి,సంపత్, సుధాకర్, గిరబోయిన సంపత్,వివిధ రంగాల కార్మికులు,మహిళా కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నర్సంపేటలో ఘనంగా సేవాలాల్ సప్తా గోర్ శిక్వాడీ

### - గోర్ సేన ఆధ్వర్యంలో ముమ్మర ఏర్పాట్లు



**నర్సంపేట, సెప్టెంబర్ 6 మీడియా టుడే న్యూస్ (ప్రతినిధి):**
గోర్ (లంబాడీ) సమాజ ఐక్యత, ఆధ్యాత్మిక చైతన్యం, జాతి ఔన్నత్యాన్ని చాటిచెప్పేలా సేవాలాల్ సప్తా కార్యక్రమాన్ని నర్సంపేటలో ఘనంగా నిర్వహించేందుకు గోర్ శిక్వాడీ -- గోర్ సేన కమిటీ సభ్యులు ముమ్మర ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ నెల సెప్టెంబర్ 13 నుంచి 20వ తేదీ వరకు సేవాలాల్ మహారాజ్ పూజా కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించనున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా సేవాలాల్ సప్తా కార్యక్రమానికి సంబంధించిన పాంప్లెట్‌ను ఆవిష్కరించారు. పాంప్లెట్ ఆవిష్కరణ కార్యక్రమానికి విచ్చేసిన గోర్ నాయకులకు గోర్ శిక్వాడీ -- గోర్ సేన కమిటీ సభ్యులు హృదయపూర్వక నమస్కారాలు, కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు నాయకులు, యువత, మహిళలు, గోర్ బంధువులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని వారు పిలుపునిచ్చారు. "గోర్ (లంబాడీ) ఐక్యతే మన బలం...మన ఐక్యతే మన జాతి ఔన్నత్యానికి బాట!" అని కమిటీ సభ్యులు పేర్కొన్నారు. పార్టీలకు అతీతంగా గోర్ సమాజం ఒక్కటిగా నిలిచి, సమాజ అభివృద్ధి, భవిష్యత్ తరాల సంక్షేమం కోసం కలిసికట్టుగా ముందుకు సాగాలని వారు ఆకాంక్షించారు.

## ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి

**శేరిలింగంపల్లి మీడియా టుడే న్యూస్ సెప్టెంబర్ 6:**



గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని ఎన్టీఆర్ నగర్, తాజ్ నగర్‌లో నూతనంగా నిర్మించిన దేవాలయంలో శ్రీ అభయాంజనేయ స్వామి, శ్రీ విజయ గణపతి స్వామివారి విగ్రహ ప్రతిష్టాపనలతో పాటు ధ్వజస్తంభ ప్రతిష్టాపన మహోత్సవం అత్యంత భక్తిశ్రద్ధలతో, అంగరంగ వైభవంగా నిర్వహిం చారు. ఈ మహోత్సవానికి గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు వేద మంత్రోచ్చారణల మధ్య ధ్వజస్తంభ ప్రతిష్టాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు, కమిటీ సభ్యులు గంగాధర్ రెడ్డి ని సత్కరించి, మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఎస్టీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు హన్మంత్ నాయక్ సీనియర్ నాయకులు విఠల్ ,వేణు ,వెంకటేష్, మహేష్, విజయ్,కృష్ణ, శ్రీశైలం ,నాగేష్, ధర్మ, వెంకన్న, నాగరాజు, సిద్దు, సాయి, కాలనీ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు, నిర్వాహకులు, స్థానిక నాయకులు, మహిళలు, యువత, భక్తులు, తాజ్ నగర్ మరియు ఎన్టీఆర్ నగర్ పరిసర ప్రాంతాల ప్రజలు ,యువకులు,పిల్లలు,మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు

## ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా




**మీడియా టుడే కల్వకుర్తి నియోజకవర్గ ప్రతినిధి సెప్టెంబర్ 05**
కల్వకుర్తిలోని తెలంగాణ గురుకుల మహిళా జూనియర్ కళాశాల ప్రభుత్వ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్మన్ శ్రీమతి రత్నమాల ఆనంద్ కుమార్ హాజరై ఉపాధ్యాయులకు ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలికళాశాలలోని చక్కటి వాతావరణం, క్రమశిక్షణ, విద్యార్థులకు అందిస్తున్న సౌకర్యాలను మున్సిపల్ చైర్మన్ అభినందించారు. విద్యార్థులు కళాశాలలో అందుబాటులో ఉన్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. అపజయాలకు భయపడకుండా పట్టుదలతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. "మీ కృషి, మీ పట్టుదలే మీ భవిష్యత్తును నిర్ణయిస్తాయి. మీ విజయం తల్లిదండ్రులకు, గురువులకు, కళాశాలకు గర్వకారణంగా నిలవాలి" అని ఆమె విద్యార్థులకు సూచిస్తూ స్ఫూర్తినిచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ పి. స్వరూప, వైస్ ప్రిన్సిపాల్స్ ప్రీతి, విజయ, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమాలు విద్యార్థుల్లో ఉత్సాహాన్ని నింపాయి.

## శ్రీకాంత్ రెడ్డి 12వ రోజు కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి

**బాలాపూర్ (మీడియాటుడే ప్రతినిధి ) సెప్టెంబర్ 06 న్యూస్,**





మహేశ్వరం నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తీగల కృష్ణారెడ్డి గారుమల్లాపూర్‌లోని వై.ఏ.ఆర్. గార్డెన్స్‌లో నిర్వహించిన సీఐ మహేందర్ రెడ్డి గారి సోదరుడు శ్రీకాంత్ రెడ్డి గారి 12వ రోజు కార్యక్రమానికి హాజరయ్యారు. హైదరాబాద్ మల్లాపూర్‌లోని వై.ఏ.ఆర్. గార్డెన్స్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సీఐ మహేందర్ రెడ్డి గారి సోదరుడు శ్రీకాంత్ రెడ్డి గారి 12వ రోజు కార్యక్రమంలో తీగల కృష్ణారెడ్డి గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి గారి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి తన సానుభూతిని తెలియజేశారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, శ్రీకాంత్ రెడ్డి గారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమానికి పలువురు ప్రముఖులు, బంధువులు, సన్నిహితులు, కుటుంబ సభ్యులు హాజరై శ్రీకాంత్ రెడ్డి గారికి నివాళులు అర్పించారు.

# రహదారులే అభివృద్ధికి మూలాలు

### - మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి -- ఏడు కోట్ల 20 లక్షలతో బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన

### - గ్రామీణ రహదారులకు అధిక ప్రాధాన్యత -- ఇంటిగ్రేటెడ్ పాఠశాల పనులు వేగవంతం చేయాలి



**గరిడేపల్లి:సెప్టెంబర్ 6: మీడియా టుడే :**
రహదారులే పల్లెల అభివృద్ధికి మూలాలని గ్రామాలకు వెళ్లే అటువంటి రహదారుల అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. గరిడేపల్లి మండలం గడ్డిపల్లి గ్రామంలో బొలిశెట్టి వారి గూడెం గ్రామానికి 7 కోట్ల 20 లక్షలతో నిర్మించే బీటీ రోడ్డు పనులకు ఆదివారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మారుమూల గ్రామాలు అభివృద్ధి చెందాలంటే ఆయా గ్రామాలకు సరైన రహదారి సౌకర్యం కలిగి ఉండాలని తెలిపారు. మెరుగైన రహదారి సౌకర్యం ఉన్న గ్రామాలన్నీ అభివృద్ధి చెందే అవకాశం ఉంటుందని తెలిపారు. గడ్డిపల్లి స్మశాన వాటిక నుంచి కొనాయిగూడెం గ్రామం మీదుగా బొలిశెట్టి వారి గూడెం వరకు ఈ బీటీ రోడ్డు నిర్మాణం పూర్తయితే ఈ గ్రామాలు అభివృద్ధి చెందుతాయని తెలిపారు. మార్మూల పల్లెలుగా గుర్తించబడిన ఈ గ్రామాలకు సరైన రహదారి సౌకర్యం లేక ఈ ప్రాంత ప్రజలు ఎంతో ఇబ్బందులు పడుతున్నారని, ప్రజల ఇబ్బందులను గుర్తించి ఈ గ్రామాలకు బీటీ రోడ్డు సౌకర్యాన్ని కల్పించేందుకు నిధులు మంజూరు చేయించినట్లు తెలిపారు. నాణ్యత ప్రమాణాలు పాటించి బీటీ రోడ్డును నిర్మించాలని, నాణ్యతలో రాజీ పడవద్దని ఆయన అధికరణ ఆదేశించారు. త్వరితగతన బీటీ రోడ్డు నిర్మాణ పనులను పూర్తి చేసి వినియోగంలోకి తీసుకురావాలని ఆయన అధికారులను సూచించారు. అనంతరం గడ్డిపల్లి గ్రామ శివారులో 200 కోట్లతో నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఇంటిగ్రేటెడ్ పాఠశాల పనులను వేగవంతం చేయాలని కాంట్రాక్టర్ను అధికారులను ఆయన ఆదేశించారు. నిర్మాణ పనుల్లో జాప్యం ఉండకూడదని కోరారు. నిధులు సిద్ధంగా ఉన్నాయని అధికారులు కాంట్రాక్టర్లు నిర్లక్ష్యం వహించకుండా పనులు వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. నిర్మాణ పనుల్లో ఎవరైనా నిర్లక్ష్యం వహిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. సంబంధిత అధికారులను, కాంట్రాక్టర్ ను జరుగుతున్న పనులపై మంత్రి ఉత్తమ్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. నిర్మాణంలో ఏదైనా ఇబ్బందులు తలెత్తినప్పుడు తన దృష్టికి తీసుకురావాలని సమస్యలు వెంటనే పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, గడ్డిపల్లి మాజీ సర్పంచ్ సుందరి నాగేశ్వరరావు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు త్రిపురం అంజన్ రెడ్డి,మాజీ ఎంపీపీలు పైడిమర్రి రంగనాథ్, గోపాల్, మాజీ జెడ్పిటిసి పెండెం శ్రీనివాస్ గౌడ్, నాయకులు జు సత్యనారాయణ, మూలగుండ్ల సీతారాంరెడ్డి, ఆరే కృష్ణారెడ్డి, కటకం రమేష్, ఆరెపురి నారాయణ, చింతకాయల సైదులు, తాసిల్దార్ స్రవంతి, సంబంధిత ఆర్ అండ్ బి అధికారులు, హుజూర్నగర్ సిఐ చరమందరాజు, గరిడేపల్లి నేరేడుచర్ల ఎస్ఐలు శ్రీకాంత్ గౌడ్, గోపాల్ రెడ్డి, పోలీస్ సిబ్బంది, పలువురు సర్పంచులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గుప్తనిధుల కోసం ఉండ్రుగొండ గుట్టల్లో తవ్వకాలు!

**ఎనిమిది మందిని అదుపులోకి తీసుకున్న చివ్వెంల పోలీసులు.**

**తవ్వకాలకు ఉపయోగించిన పనిముట్లు స్వాధీనం.- గుప్తనిధులు లభించాయా? లేదా? అనేది తెలియాల్సి ఉంది.**

**పట్టు పడినవారిలో ప్రజాప్రతినిధి ఎవరు.?**




**సూర్యాపేట, సెప్టెంబర్ 06 (మీడియా టుడే):**
చివ్వెంల మండల పరిధిలోని శ్రీశ్రీశ్రీ లక్ష్మీనరసింహస్వామి పుణ్యక్షేత్రమైన ఉండ్రుగొండ గుట్టల్లో గుప్తనిధుల కోసం రాత్రివేళ తవ్వకాలు జరుపుతున్నారన్న సమాచారంతో పోలీసులు దాడి చేసి ఎనిమిది మందిని అదుపులోకి తీసుకున్నట్లు ఎస్సై మహేశ్వర్ తెలిపారు. శనివారం రాత్రి వారిని అదుపులోకి తీసుకున్న పోలీసులు, ఆదివారం రాత్రి కేసు నమోదు చేసి ఎఫ్ఐఆర్ చేసినట్లు వెల్లడించారు. ఎ ోలీసుల కథనం ప్రకారం.. ఉండ్రుగొండ గుట్టల్లో కొందరు వ్యక్తులు అనుమానాస్పదంగా తవ్వకాలు జరుపుతున్నట్లు సమాచారం అందడంతో ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు ఎనిమిది మందిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద గుప్తనిధుల కోసం తవ్వకాలు జరిపేందుకు ఉపయోగించే పనిముట్లను స్వాధీనం చేసుకున్నారు. అదుపులోకి తీసుకున్న వారిలో మధు, శివ, శ్రీకాంత్, ప్రణయ్, ఏలాద్రి, సైదులు, తుకారాం నాయక్, గోపి ఉన్నట్లు ఎస్సై మహేశ్వర్ తెలిపారు. వీరిలో ఉండ్రుగొండ, గుంపుల, సూర్యాపేట ప్రాంతాలకు చెందిన వారు ఉన్నట్లు పేర్కొన్నారు. అయితే గుట్టల్లో తవ్వకాలు జరిపిన సమయంలో గుప్తనిధులు ఏమైనా లభించాయా? లేదా? అనే విషయం మాత్రం స్పష్టంగా తెలియరాలేదు. ఈ ఘటనకు సంబంధించి పోలీసులు పూర్తి వివరాలను వెల్లడించాల్సి ఉంది. ఇదిలా ఉండగా, అదుపులోకి తీసుకున్న వారిలో కొందరు అధికార పార్టీకి చెందినవారి ఓ ప్రజా ప్రతినిధి ఉన్నారని స్థానికంగా ప్రచారం జరుగుతున్నప్పటికీ, దీనిపై అధికారులు ఎలాంటి నిర్ధారణ చేయలేదు.

## ఓయో హోటల్‌లో యువకుడి ఆత్మహత్య

**యువతి మోసం చేసిందని సూసైడ్ నోట్‌లో పేర్కొన్నట్లు పోలీసుల వెల్లడి**

**ఉప్పల్, సెప్టెంబర్ 6 (మీడియా టుడే ప్రతినిధి):**



ఉప్పల్‌లోని ఎస్ఎల్ఎన్ గ్రాండ్ ఓయో హోటల్‌లో ఓ యువకుడు ఆత్మహత్యకు పాల్పడిన ఘటన కలకలం రేపింది. వారసిగూడకు చెందిన చుక్క హేమంత్ సాగర్ (26) శనివారం సాయంత్రం హోటల్‌లో గది అద్దెకు తీసుకున్నాడు. అయితే ఆదివారం మధ్యాహ్నం వరకు గది నుంచి బయటకు రాకపోవడంతో హోటల్ సిబ్బందికి అనుమానం వచ్చింది. గదిని పరిశీలించగా బాత్‌రూమ్‌లోని షవర్ పైపునకు చున్నీతో ఉరివేసుకున్న స్థితిలో హేమంత్ కనిపించాడు. వెంటనే పోలీసులకు సమాచారం అందించగా, సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు. హేమంత్ సాగర్ ఎన్ఎస్ఎల్ అరేనా టవర్స్‌లోని ఫౌండెవర్ కంపెనీలో పనిచేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. మృతుడి వద్ద లభించిన సూసైడ్ నోట్‌లో ఓ యువతి తనను మోసం చేయడంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నట్టు పోలీసులు వెల్లడించారు. మృతుడి తండ్రి మురళి సాగర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఉప్పల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఆత్మహత్యకు దారితీసిన పూర్తి కారణాలపై పోలీసులు విచారణ కొనసాగిస్తున్నారు.

## తెలంగాణ తొలి ముఖ్యమంత్రి శ్రీ కెసిఆర్ తో.. హ్యాట్రిక్ ఎమ్మెల్యే.. పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి

**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, సెప్టెంబర్ 6 :**



ఆదివారం ఎర్రవల్లిలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రివర్యులు శ్రీ కెసిఆర్ గారి అధ్యక్షతన ఏర్పాటు చేసిన భారత రాష్ట్ర సమితి లెజిస్లేటివ్ పార్టీ సమావేశంలో హ్యాట్రిక్ ఎమ్మెల్యే, పటాన్ చెరు శాసనసభ్యులు శ్రీ గూడెం మహిపాల్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీ కేసీఆర్ తో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. పటాన్ చెరు నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో చేపడుతున్న పార్టీ కార్యక్రమాలను ఆయనకు వివరించారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో పటాన్ చెరు నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే అభివృద్ధికి ప్రతీకగా తీర్చిదిద్దామని తెలిపారు. గత రెండున్నర సంవత్సరాల కాలంగా కాంగ్రెస్ ప్రభుత్వం నిధులు కేటాయించకపోవడం మూలంగా అభివృద్ధి కుంటుపడిందని ఆయన వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల తీసుకుని వచ్చిన 22ఎ నిషేధిత జాబితా మూలంగా పటాన్ చెరు నియోజకవర్గంలో 50 వేలకు పైగా ఎకరాల భూములు నిషేధిత జాబితాలో చేర్చారని.. ఈ అంశాన్ని అసెంబ్లీలో చర్చించి ప్రజలకు న్యాయం చేయాలని ఆయన కేసీఆర్ కి విన్నవించారు. కెసిఆర్ నాయకత్వంలో తిరిగి రాష్ట్రంలో అధికారం చేపట్టడం ఖాయమని ఎమ్మెల్యే జిఎంఆర్ ధీమా వ్యక్తం చేశారు..

## అండర్--15 జిల్లా చెస్ పోటీల్లో గౌరంగ అశోక్‌కు రన్నరప్

**మీడియా టుడే: బోధన్: (సెప్టెంబర్ 6): నిజామాబాద్ జిల్లా:**



నిజామాబాద్ లో నిర్వహించిన అండర్--15 జిల్లా స్థాయి చెస్ పోటీల్లో బోధన్‌కు చెందిన సాయి సామల చెస్ అకాడమీ విద్యార్థి గౌరంగ అశోక్ అద్భుత ప్రతిభ కనబరిచి ద్వితీయ స్థానం (రన్నరప్) సాధించాడు. పోటీల్లో పాల్గొన్న పలువురు ప్రతిభావంతులైన క్రీడాకారులతో పోటీ పడుతూ గౌరంగ అశోక్ తన ప్రతిభను చాటాడు. ఈ సందర్భంగా సాయి సామల చెస్ అకాడమీ కోచ్ సాయిబాబా సామల గౌరంగ అశోక్‌ను అభినందించారు. అకాడమీ నుంచి పాల్గొన్న ఇతర విద్యార్థులు కూడా మంచి ఆటతీరుతో పోరాట స్ఫూర్తిని ప్రదర్శించారని తెలిపారు. బోధన్‌లోని సాయి సామల చెస్ అకాడమీలో విద్యార్థులకు ప్రాథమిక స్థాయి నుంచి పోటీ స్థాయి వరకు ప్రత్యేక శిక్షణ అందిస్తున్నామని చెప్పారు. రెగ్యులర్ ప్రాక్టీస్, టాక్టికల్ ట్రైనింగ్, గేమ్ అనాలిసిస్‌తో విద్యార్థులను జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీలకు సిద్ధం చేస్తున్నట్లు పేర్కొన్నారు. గౌరంగ అశోక్ విజయం అకాడమీ విద్యార్థులకు మరింత స్ఫూర్తినిస్తుందని, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

## ఎస్‌జీఎఫ్ క్రీడల్లో పొనుగోడు విద్యార్థుల ప్రభంజనం

### వాలీబాల్,కబడ్డీలో ఆరు బహుమతులు కైవసం

**గరిడేపల్లి,సెప్టెంబర్ 06 మీడియా టుడే:**



ఎస్‌జీఎఫ్ క్రీడల్లో పొనుగోడు జడ్పీహెచ్ఎస్ విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి గరిడేపల్లి మండలంలో ఆరు బహుమతులను కైవసం చేసుకున్నారు. సెప్టెంబర్ 1 నుంచి 3వ తేదీ వరకు నిర్వహించిన మండలస్థాయి క్రీడల్లో పొనుగోడు విద్యార్థులు వాలీబాల్,కబడ్డీ విభాగాల్లో సత్తా చాటారు. పొనుగోడు పాఠశాలలో నిర్వహించిన వాలీబాల్ పోటీల్లో అండర్-17 బాలుర విభాగంలో ప్రథమ స్థానం,అండర్-14 బాలుర విభాగంలో ప్రథమ స్థానం సాధించారు. అలాగే అండర్-17 బాలికల విభాగంలో ద్వితీయ స్థానం,అండర్-14 బాలికల విభాగంలో ద్వితీయ స్థానం సాధించారు. వెలిదండలో నిర్వహించిన కబడ్డీ పోటీల్లో అండర్-17 బాలుర విభాగంలో ప్రథమ స్థానం,బాలికల విభాగం లో ద్వితీయ స్థానం సాధించి తమ ప్రతిభను చాటుకున్నా రు. విద్యార్థులు సాధించిన విజయాలపై,విద్యార్థులను విజయపథంలో నడిపించిన ఫిజికల్ డైరెక్టర్,వ్యాయామ ఉపాధ్యాయుడిని కుంటిగొర్ల రాంప్రసాద్‌ను పాఠశాల ప్రధానో పాధ్యాయురాలు నరసకుమారి, ఉపాధ్యాయులు గ్రామ సర్పంచ్ కటికం వేణు,హర్షం వ్యక్తం చేసి విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కట్ట శ్రీను, మైనం ప్రభాకర్,నిమ్మల శ్రీను, పంతంగి శ్రీనివాస్,నగేష్,మణి కుమారి,కోటేశ్వరరావు,జ్యోతి, పెద్దకోటేశ్వరరావు, సుజాత, అరుణశ్రీ తదితరులు పాల్గొన్నారు.

## ఎంబిబిఎస్ సీటు సాధించిన విద్యార్థినికి సన్మానం



**రాయికల్-మీడియా టుడే-సెప్టెంబర్ 6:**
రాయికల్ మండలం ఒడ్డెలింగాపూర్ లోక్యానాయక్ తండాకు చెందిన భూక్యా అక్షర ఇటీవల విడుదలైన నీట్ కౌన్సెలింగ్ లో ఉస్మానియా మెడికల్ కాలేజీలో సీటు సాధించింది. జగిత్యాల ఎమ్మెల్యే క్వార్టర్స్ లో ఆదివారం అత్యుత్తమ మెడికల్ కాలేజీలో సీటు సాధించిన అక్షరతో పాటు అమె తల్లిదండ్రులను ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాయికల్ మండల గిరిజన గ్రామాల సర్పంచులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# 22ఏపై ప్రభుత్వాన్ని నిలదీద్దాం

**ప్రజల ఇబ్బందుల్ని సర్కారు పట్టించుకోవడం లేదని ధ్వజం**

**మంత్రి పొంగులేటి రాజీనామాకు పట్టుబట్టాలని నిర్ణయం**

**కాంగ్రెస్ మోసాలను ఎండగడతాం**

**బీజేఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డి**

**రీయింబర్స్‌మెంట్ బకాయిల కోసం నేడు బీజేపీ అసెంబ్లీ ముట్టడి**



హైదరాబాద్, సెప్టెంబరు 6
నిషేధిత భూముల జాబితా (22ఏ) వ్యవహారంపై కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీయాలని బీజేఎల్పీ తీర్మానించింది. రాష్ట్రవ్యాప్తంగా సామాన్య, మధ్యతరగతి ప్రజలు, రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా సర్కారు కనీసం స్పందించడం లేదని మండిపడింది. 22ఏ పేరిట భారీ భూ దందాకు తెరతీశారని ఆరోపించింది. ఈ వ్యవహారంలో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి రాజీనామాకు పట్టుబట్టాలని బీజేపీ ఎమ్మెల్యేలు నిర్ణయించారు. పొరపాటు జరిగిందని చెబితే సరిపోదని, వేలాది మందిని ఇబ్బందులకు గురిచేస్తున్నందుకు మంత్రి బాధ్యత వహించాల్సిందేనని వారు తేల్చిచెప్పారు. 22ఏ వ్యవహారంలో ప్రభుత్వంతో అటో ఇటో తేల్చుకునేందుకు సన్నద్ధమయ్యారు. అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో బీజేపీ శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు సమావేశమయ్యారు. బీజేఎల్పీలో జరిగిన ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్‌రావు, ఎమ్మెల్యేలు పైడి రాకేశ్‌రెడ్డి, పాయల్ శంకర్, సూర్యనారాయణ గుప్తా, వెంకటరమణారెడ్డి, డాక్టర్ పాల్వాయి హరీష్, ఎమ్మెల్సీలు మల్క కొమరయ్య, అంజిరెడ్డి పాల్గొన్నారు. 'రాష్ట్రంలో కోటి ఎకరాలను 22ఏలో చేర్చి దోచుకుంటున్నారు. అన్యాయంగా ఈ జాబితాలో చేర్చడమే ఒక తప్పయితే, బాధిత రైతులను కార్యాలయాల చుట్టూ తిప్పుకోవడం, అధికారులు సతాయించడం మరోటి. ఇంతేకాదు.. నిషేధిత జాబితా నుంచి తొలగించాలంటే 50శాతం వాటా డిమాండ్ చేస్తున్నారు. ఇదెక్కడి న్యాయం? అందుకే, బాధిత రైతులకు అండగా నిలవాలని నిర్ణయించాం. వారికి న్యాయం జరిగే వరకూ ఎంతదూరమైనా వెళ్లాలని నిర్ణయించాం' అని బీజేపీ ఎమ్మెల్యే ఒకరు తెలిపారు. 'అసెంబ్లీ సమావేశాలను రెండు రోజులు తూతూమంత్రంగా నిర్వహించి ముగించకుండా చూడాలని నిర్ణయించాం. ప్రజా సమస్యలపై చర్చించేందుకు కనీసం 15 రోజులు సమావేశాలు నిర్వహించాలన్నది మా డిమాండ్. మూసీ ప్రక్షాళన పేరిట భారీ కుంభకోణానికి తెరతీశారు. రియల్ ఎస్టేట్ రంగం కుదేలయ్యింది. ఈ అంశాలపై సమగ్రంగా చర్చించాలని పట్టుబడతాం' అని మరో ఎమ్మెల్యే తెలిపారు. కాగా, అసెంబ్లీ సమావేశాలకు హాజరయ్యే ముందు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు గన్ పార్క్ వద్ద అమరవీరుల స్థూపానికి నివాళు లర్పించనున్నారు.

**కాంగ్రెస్ మోసాలను ఎండగడతాం: మహేశ్వర్‌రెడ్డి**
వెయ్యి రోజుల్లో కాంగ్రెస్ చేసిన మోసాలను అసెంబ్లీ వేదికగా ఎండగడతామని బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి అన్నారు. 'రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ అస్తవ్యస్తమైంది. రిటైర్డు ఉద్యోగులకు ఇవ్వాల్సిన బకాయిలు చెల్లించలేకపోతున్నారు. పేద విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంటు బకాయిలు విడుదల చేయడం లేదు. మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ప్రతినెలా రూ.2,500 ఇస్తామని చెప్పి కాంగ్రెస్ వారిని మోసం చేసింది. రైతు భరోసా కింద ఎకరాకు రూ.15వేలు ఇస్తామని చెప్పి మూడు సీజన్‌లుగా రైతులకు ఇవ్వలేదు. రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పి 22 లక్షల మంది రైతులను మోసం చేసింది. నిరుద్యోగులకు రూ.5 లక్షల భరోసా కార్డులు ఇవ్వలేదు' అని ఆయన పేర్కొన్నారు. బీజేఎల్పీ సమావేశం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై అసెంబ్లీలో నిలదీస్తామని చెప్పారు. ఉద్యోగులకు పీఆర్సీ, పెండింగ్ డీఏలపై ప్రభుత్వం దాటవేత ధోరణి అనుసరిస్తోందని విమర్శించారు.

**ఫీజు బకాయిల కోసం నేడు అసెంబ్లీ ముట్టడి**
ఫీజు రీయింబర్స్‌మెంటు బకాయిల విడుదల కోసం సోమవారం అసెంబ్లీ ముట్టడి నిర్వహిస్తామని బీజేవైఎం అధ్యక్షుడు కుందే గణేశ్, పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు గౌతంరావు, వేముల అశోక్, వీరేందర్‌గౌడ్ తెలిపారు. వేలాది మంది విద్యార్థులతో ధర్నాచౌక్‌లో 'ఫీజుల బకాయి.. బీజేపీ లడాయి' పేరిట తాము మహాధర్నా నిర్వహించాలని అనుకుంటే, పోలీసులు అనుమతి ఇవ్వలేదన్నారు. దీంతో విద్యార్థులంతా నేరుగా అసెంబ్లీకి చేరుకుంటారని వారు తెలిపారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు నేతృత్వంలో జరిగే ఈ పోరాటంలో వెనక్కి తగ్గేది లేదని స్పష్టం చేశారు.

# బాకీ పడ్డది కాంగ్రెస్ కాదు బిఆర్ఎస్

**కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎర్రవల్లి బిక్షపతి**



**మర్కుక్ ,సెప్టెంబర్ 6 ,మీడియా టుడే**
సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం ఎర్రవల్లి గ్రామంలో కాంగ్రెస్ నాయకుడు మాట్లాడుతూబాకీ పడ్డది కాంగ్రెస్ కాదు బిఆర్ఎస్ పార్టీ అని కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఎర్రవల్లి బిక్షపతి అన్నారు. ఆదివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత పదేళ్లుగా కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉండి తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఎన్నో హామీలు ఇచ్చి విస్మరించిన సంగతి తెలిసిందే అన్నారు. దళిత ముఖ్యమంత్రి, దళితులకు మూడు ఎకరాల భూమి,దళిత బంధు, నిరుద్యోగ భృతి, డబల్ బెడ్ రూమ్ ఇండ్లు,లక్ష ఉద్యోగాలు,ఇంటికో ఉద్యోగం,ఉద్యమకారులకు పెన్షన్ లాంటివి ఎన్నో పథకాలు తెలంగాణ ప్రజలకు బాకీ పడ్డారని తెలిపారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఇంటింటికి ఉచితంగా కరెంటు అందిస్తూ సంవత్సరానికి ఒక ఇంటికి 7000 ఆదా చేస్తున్నట్టు చెప్పారు.మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంతో నెలకి సుమారు 3000 రూపాయలు ఆదా చేస్తున్న విషయం తెలిసిందే,అలాగే మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణం ఇచ్చి వారు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి సహాయపడుతున్నట్లు తెలిపారు. ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు, ఇంటింటికి ఉచిత కరెంటు రేషన్ కార్డులు,సన్న బియ్యం, పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడం కోసం ఇంగ్లీష్ మీడియం నర్సరీ నుండి ప్రారంభించడం ప్రతిపక్షం నాయకులకు కనబడత లేదని ఎద్దేవా చేశారు. ఆయన వెంట నాయకులు వెంకట్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, భాస్కర్, రమేష్ తదితరులున్నారు.

# హామీల అమలులో కాంగ్రెస్ వైఫల్యంపై బీఆర్ఎస్ నిరసన

**- పటాన్‌చెరు నియోజకవర్గం లో ఉధృతమైన ప్రజా పోరాటం**

**పటాన్‌చెరు ప్రతినిధి, మీడియా టుడే, సెప్టెంబర్ 6 :**
కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని ఆరోపిస్తూ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పటాన్‌చెరు నియోజకవర్గంలో నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో పటాన్‌చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జ్ ఆదర్శ్ రెడ్డి గారు, ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి గారితో కలిసి పాల్గొన్నారు. బీహెచ్ఈఎల్ చౌరస్తా నుంచి ఇస్నాపూర్ చౌరస్తా వరకు తాగునీరు, వీధి దీపాలు, శాంతి భద్రతలు, బస్తీ దవాఖానాల ఏర్పాటు వంటి ప్రజల మౌలిక అవసరాలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఆటోల ర్యాలీ నిర్వహించారు. ప్రజలకు అవసరమైన కనీస సౌకర్యాలను కల్పించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని నాయకులు విమర్శించారు. అనంతరం ఇస్నాపూర్ మున్సిపల్ కేంద్రంలో మహిళలకు రూ.2,500 ఆర్థిక సాయం, కేసీఆర్ కిట్, కల్యాణ లక్ష్మి, విద్యార్థులకు స్కూటీలు, అలాగే దివ్యాంగులకు పెన్షన్లు అందిస్తామని ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడాన్ని నిరసిస్తూ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేసి ప్రజలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. మహిళలు, దివ్యాంగులు, విద్యార్థులు, పేదలు సహా అన్ని వర్గాల సమస్యల పరిష్కారం కోసం బీఆర్ఎస్ పార్టీ ప్రజల పక్షాన నిరంతరం పోరాడుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమాల్లో పటాన్‌చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, విద్యార్థులు, దివ్యాంగులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# 24 గంటల్లోనే కేసును ఛేదించిన టౌన్ 1 నిజామాబాద్ పోలీసులు




**నిజామాబాదు సెప్టెంబర్ 06 (మీడియా టుడే ప్రతినిధి):24**
గంటల్లోనే బాలుడి అపహరణ కేసును ఛేదించిన నిజామాబాద్ పోలీసులు -- బాలుడిని సురక్షితంగా రక్షించి తల్లిదండ్రులకు అప్పగింతచారు పోలీసులు .ఈ సందర్భంగా నిజామాబాదు లోని టౌన్ 1పోలీస్ స్టేషన్ లో నిర్వహించిన ప్రెస్ మీట్ లో సీపీ సాయి చైతన్య మాట్లాడుతూ....నిన్న అనగా 05 తేదీన ఉదయం 10:30 గంటల సమయంలో, నిజామాబాద్ ప్రభుత్వ జనరల్ హాస్పిటల్‌లోని మాతా శిశు సంరక్షణ కేంద్రం (వీశేష్ట్రవతీ డ జష్ట్రఅశ్రీస ఝుతీవ ఖఅఱ) నుండి సుమారు రెండున్నర సంవత్సరాల వయస్సు గల బాలుడు వేదాంష్ (ఎవఝుఅంష్ట్ర)ను ఇద్దరు వ్యక్తులు మాయమాటలు చెప్పి అపహరించిన సంఘటన జరిగింది.ఈ ఘటనపై బాలుడి తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు సంబంధిత పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి, పోలీస్ కమిషనర్, నిజామాబాద్ ఆదేశాలు , పర్యవేక్షణలో బాలుడి ఆచూకీ కోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి, వెంటనే విస్తృతంగా గాలింపు చర్యలు చేపట్టడం జరిగింది.ఈ ఆపరేషన్‌లో టౌన్-× పోలీస్, సీసీఎస్, క్రైమ్ , టెక్నికల్ టీమ్స్ సమన్వయంతో పనిచేశాయి. వివిధ ప్రాంతాల్లోని సీసీటీవీ కెమెరాల ఫుటేజ్‌ను పరిశీలించడం, సాంకేతిక ఆధారాలను విశ్లేషించడం, అనుమానితుల కదలికలను గుర్తించడం వంటి చర్యలను నిరంతరం చేపట్టారు.పోలీస్ బృందాలు రాత్రింబవళ్లు నిరంతరంగా నిర్వహించిన గాలింపు మరియు దర్యాప్తు చర్యల ఫలితంగా, కేవలం 24 గంటల్లోనే సంగారెడ్డి జిల్లా దౌల్తాబాద్ గ్రామంలో బాలుడు వేదాంష్ ఆచూకీని గుర్తించి, అతనిని సురక్షితంగా రక్షించడం జరిగింది.కోతాడి సుజాత, నిజాంపేట్ గ్రామం, మెదక్ జిల్లా, ప్రస్తుతం మేడ్చల్‌లో నివాసం,కోతాడి యెల్లం, , నిజాంపేట్ ప్రస్తుతం మేడ్చల్‌లో నివాసశీఈ కేసులో నిందితులుగా గుర్తించారు. నిందితులు ఇద్దరిని పోలీసులు గుర్తించి అదుపులోకి తీసుకున్నారు .రక్షించిన బాలుడు వేదాంష్, వయస్సు 2½ సంవత్సరాలు,కు అవసరమైన వైద్యపరీక్షలు మరియు చట్టపరమైన ప్రక్రియలను పూర్తి చేసిన అనంతరం ఈరోజు అతని తల్లిదండ్రులకు సురక్షితంగా అప్పగించడ శీజరుగుతుంది.ఈ కేసును 24 గంటల్లోనే ఛేదించి బాలుడిని సురక్షితంగా రక్షించడంలో టౌన్-×,సీసీఎస్, క్రైమ్, సివిల్ , టెక్నికల్ టీమ్స్ సమన్వయంతో చేసిన కృషి, అలాగే సంగారెడ్డి జిల్లా పోలీసుల సహకారం ఎంతో కీలకంగా నిలిచింది .అన్నారు.బాలుడిని సురక్షితంగా రక్షించి తల్లిదండ్రులకు అప్పగించేందుకు కృషి చేసిన అధికారులు , పోలీస్ సిబ్బందిని పోలీస్ కమిషనర్ అభినందించారు.

# ప్రగతికి జాతీయ స్థాయిలో బెస్ట్ స్కూల్ మేనేజ్‌మెంట్ అవార్డు

**రాయికల్-మీడియా టుడే-సెప్టెంబర్ 6:**
రాయికల్ పట్టణంలోని ప్రగతి ఉన్నత పాఠశాలకు నేషనల్ బెస్ట్ స్కూల్ మేనేజ్‌మెంట్ సిస్టమ్--2026 అవార్డు వరించింది. న్యూఢిల్లీ ద్వారకలోని ఐటీసీ హోటల్ లో ఆదివారం నిర్వహించిన నేషనల్ స్కూల్ అవార్డ్స్ 2026 పురస్కార ప్రదానోత్సవంలో అవార్డును ప్రగతి అకాడమిక్ డైరెక్టర్ బాలె నిఖిల్ కుమార్,యాజమాన్య ప్రతినిధులు గోపాల్ రెడ్డి, మల్లేష్ స్వీకరించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంతో పాటు సమర్థవంతమైన పాఠశాల నిర్వహణ, క్రమశిక్షణ, ఆధునిక బోధనా విధానాలు, విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి చేపడుతున్న కార్యక్రమాలకు జాతీయ గుర్తింపు లభించడం గర్వకారణమని పాఠశాల ప్రిన్సిపాల్ బాలె శేఖర్ అన్నారు. తెలంగాణ రాష్ట్రం నుంచి ఈ విభాగంలో ప్రగతి హైస్కూల్ ఎంపికై జాతీయ స్థాయిలో అవార్డు అందుకోవడం పట్ల పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో భారత ప్రభుత్వ ఆహార ప్రాసెసింగ్ పరిశ్రమల మంత్రి చిరాగ్ పాస్వాన్, ఎన్ఎస్ఏ ఫౌండర్ శిఖా, రిటైర్డ్ జాయింట్ డైరెక్టర్ పార్లమెంటు లోక్ సభ డాక్టర్ ప్రభాకర్, డిప్యూటీ డైరెక్టర్ లోక్ సభ సెక్రటేరియట్ నిఖిల్ మిగ్లాని, డా.గౌరవ్ కపూర్, సుమిత్ వర్మ, సోమా సింగ్, అభిషేక్, నీనా భరద్వాజ్ తదితరులు పాల్గొన్నారు.




# నేటి నుంచి అసెంబ్లీ

**కేసీఆర్ రాజీనామాకు కాంగ్రెస్ డిమాండ్ ! -పూర్తిస్థాయిలో వివరణకు సీఎం కసరత్తు**

**హైదరాబాద్, సెప్టెంబరు 6**
తెలంగాణ అసెంబ్లీ వర్షాకాల సమావేశాలు సోమవారం ప్రారంభం కానున్నాయి. ఉదయం 10 గంటలకు ప్రశ్నోత్తరాలతో శాసనసభ, శాసనమండలి సమావేశాలు ప్రారంభమవుతాయి. ప్రశ్నోత్తరాల సమయం ముగిసిన తర్వాత సభ వాయిదా పడనుంది. అనంతరం స్పీకర్ ప్రసాద్‌కుమార్ అధ్యక్షతన జరిగే బీఏసీ సమావేశంలో.. వర్షాకాల శాసనసభ సమావేశాల ఎజెండాను ఖరారు చేస్తారు. ఈ సమావేశాలు శుక్రవారం వరకు జరిగే అవకాశాలున్నట్లు చెబుతున్నారు. కాగా, శాసనసభ సమావేశాల్లో ముఖ్యంగా ప్రధాన ప్రతిపక్ష నేత కేసీఆర్ అసెంబ్లీకి హాజరు కాకపోవడాన్నే అధికార కాంగ్రెస్ టార్గెట్ చేయనున్నట్లు చెబుతున్నారు. వాస్తవానికి అసెంబ్లీ నిబంధనల ప్రకారం ప్రధాన ప్రతిపక్ష నేత (ఎల్‌వోపీ) వరుసగా 50 రోజులకు పైబడి అసెంబ్లీ సమావేశాలకు హాజరు కాకపోతే.. ఆ హోదా నుంచి ఆయనను తొలగించే ఆస్కారం ఉంది. అయితే శాసనసభకు గైర్హాజరవుతూ వస్తున్న ఎల్‌వోపీ కేసీఆర్.. ఇంకా ఈ నిబంధనల పరిధిలోకి రాలేదని అంటున్నారు. అప్పుడప్పుడూ ఆయన అసెంబ్లీ సమావేశాలకు హాజరవుతున్న నేపథ్యంలో ఆ నిబంధనలు ఆయనకు వర్తించవని చెబుతున్నారు. అధికార పక్షం మాత్రం ఇదే అంశాన్ని అస్త్రంగా చేసుకుని.. అసెంబ్లీకి రాని కేసీఆర్ నైతిక బాధ్యతగా తన శాసనసభ సభ్యత్వానికి రాజీనామా చేయాలని డిమాండ్ చేసే అవకాశం ఉందని కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి. కేసీఆర్ సీఎంగానే సభలో అడుగు పెడతారంటూ ఇటీవల కేటీఆర్ చేసిన వ్యాఖ్యలను ఆ వర్గాలు గుర్తు చేస్తున్నాయి. కేసీఆర్ రాజీనామా చేయాలంటూ ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఇటీవల వివాదంగా మారిన 22ఏ అంశంపై శాసనసభలో చర్చకు పట్టుబట్టాలని బీఆర్ఎస్, బీజేపీ ఇప్పటికే నిర్ణయించాయి. ఈ మేరకు ప్రకటన కూడా చేశాయి. అయితే సీఎం రేవంత్‌రెడ్డి దీనిపై పూర్తిస్థాయి వివరణ ఇచ్చేందుకు, అవసరమైతే ఎదురుదాడి చేసేందుకూ సన్నద్ధమవుతున్నారు. ఈ అంశంలో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాం నుంచి ఏం జరిగిందన్నది సవివరంగా ప్రస్తావించే అవకాశం ఉందంటున్నారు. ఆదివారం ఆయన 22ఏపై రెవెన్యూ శాఖ ఉన్నతాధికారులు, శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డితో సమావేశమై సమీక్షించారు. మరోవైపు సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం వెయ్యి రోజుల పాలన పూర్తి చేసుకున్న నేపథ్యంలో ఈ అంశం కేంద్రంగా కూడా వాడీ వేడిగా చర్చ జరిగే అవకాశం ఉంది. వెయ్యి రోజుల పాలనకు సంబంధించి అధికార కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా సంబరాలు చేసుకుంటుండగా, ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ దీనిపై చార్జిషీట్ విడుదల చేసింది. బీజేపీ సభ్యులు సైతం వెయ్యి రోజుల పాలనా వైఫల్యాలను సభలో లేవనెత్తుతామని చెబుతున్నారు. మొత్తమ్మీద దాడి.. ఎదురుదాడి కోసం అధికార, విపక్ష పార్టీలు సిద్ధమవడంతో సమావేశాలు హోరాహోరీగానే జరిగే అవకాశం ఉంది.

**నేడు అసెంబ్లీ సెంట్రల్ హాల్ ప్రారంభం..**
శాసనసభ, శాసనమండలి రెండూ ఒకే భవనంలో కొలువుదీరిన నేపథ్యంలో పార్లమెంటు తరహాలో అసెంబ్లీ భవనంలోనూ సెంట్రల్ హాల్ ఏర్పాటు జరిగింది. లాబీలు, ఎమ్మెల్యేల లాంజ్‌ను నవీకరించి.. యుద్ధప్రాతిపదికన సెంట్రల్ హాల్‌ను నిర్మించారు. దివంగత మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు పేరుతో ఏర్పాటు చేసిన ఈ సెంట్రల్ హాల్‌ను సోమవారం ఉదయం 9 గంటలకు సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించనున్నారు.

**పలు బిల్లులకు ఆమోదం!**
వర్షాకాల సమావేశాల్లో పలు కీలక బిల్లులను ఆమోదానికి శాసనసభలో ప్రవేశపెట్టనున్నట్లు ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. కోర్ అర్బన్ రీజియన్ (క్యూర్) బిల్లును ఈ సమావేశాల్లోనే ఆమోదం కోసం పెట్టే అవకాశం ఉంది. అలాగే 'హేట్ స్పీచ్' బిల్లు కూడా చర్చకు వచ్చే ఆస్కారం ఉంది.



# గర్వంగా చెప్పుకోలేని ఎన్నో సినిమాల్లో నటించా..

## హాట్ టాపిక్‌గా సమంత కామెంట్స్



టాలీవుడ్ స్టార్ హీరోయిన్ సమంత టైటిల్ రోల్‌లో నటిస్తున్నచిత్రం 'మా ఇంటి బంగారం'. నందినీ రెడ్డి దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీ నుంచి ఇప్పటికే రిలీజ్ చేసిన టీజర్ ప్రేక్షకులను ఇంప్రెస్ చేస్తూ మిలియన్ల సంఖ్యలో వ్యూస్ రాబడుతోంది. ఈ చిత్రం జూన్ 19న థియేటర్లలో విడుదల కానుంది. ప్రమోషన్స్‌లో భాగంగా సమంత తన కెరీర్ గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. తాను గర్వంగా చెప్పుకోలేని ఎన్నో సినిమాల్లో నటించానంది సామ్. చాలా తక్కువ టైంలోనే ప్రజలు నన్ను ఎంతగానో ఆదరించారు.. ఉత్సాహంగా నా పేరును కేకలు వేస్తూ పిలవడం, నా సినిమాల కోసం ఆసక్తిగా ఎదురుచూడటం మొదలుపెట్టారు. ఇదంగా చూసి నేను ఆశ్చర్యపోయాను. ఆ స్టార్‌డమ్ అనే మాయలో మునిగిపోయానని చెప్పింది సమంత. అంతేకాదు మీడియా నా గురించి రాస్తోంది. ఏడాదికి నేను ఎన్ని సినిమాల్లో నటించాననే విషయాలపైనే ఎక్కువ ఆసక్తి చూపించే దానిని అంటూ చెప్పుకొచ్చింది. హిట్ సినిమాలు, బ్లాక్ బస్టర్ సినిమాలను అందిస్తున్నప్పటికీ తాను అసలు సినిమాకు ఏం ఇస్తున్నానని ఎప్పుడూ కూడా ఆలోచించలేదని చెప్పింది. ఈ కామెంట్స్ ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతున్నాయి. ఓ వైపు గృహిణిగా, మరోవైపు వీరవనిత లాగే ఉగ్రరూపం చూపిస్తూ సాగుతున్న ట్రైలర్ సినిమాలో సామ్‌ను సరికొత్తగా చూపించబోతున్నట్టు చెప్పకనే చెబుతోంది. పెళ్లి అయిన అనంతరం పల్లెటూరికి కోడలిగా వెళ్లిన సమంతకి అక్కడ ఎదురైన సంఘటనలు ఏంటి.. తన గతం ఏంటి అనేది ఈ సినిమా కథ అని తెలుస్తుంది. ప్రముఖ దర్శకుడు సమంత భర్త రాజ్ నిడిమోర్ ఈ కథను రాయగా.. సమంత సొంత నిర్మాణ సంస్థ ట్రాలాలా పిక్చర్స్ దీనిని నిర్మిస్తోంది. సంతోష్ నారాయణన్ సంగీతాన్ని అందిస్తున్నారు.

# గ్లామర్‌కు గుడ్‌బై ,యాక్షన్ మోడ్‌లో కాజల్ అగర్వాల్ .. అమ్మడి స్పీడ్ మాములుగా లేదుగా..!

టాలీవుడ్ చందమామ కాజల్ అగర్వాల్ తన కెరీర్‌లో కొత్త అధ్యాయాన్ని ప్రారంభించేందుకు సిద్ధమవుతోంది. రెండు దశాబ్దాలుగా దక్షిణాది సినీ పరిశ్రమలో స్టార్ హీరోయిన్‌గా కొనసాగుతున్న కాజల్, ఇప్పుడు తన సెకండ్ ఇన్నింగ్స్‌లో పూర్తిగా భిన్నమైన పాత్రలపై దృష్టి సారిస్తోంది. గ్లామర్ రోల్స్‌కు దూరంగా ఉంటూ, కథకు ప్రాధాన్యత ఉన్న పవర్‌ఫుల్ క్యారెక్టర్స్‌ను ఎంపిక చేసుకుంటూ ముందుకు సాగుతోంది. ఈ క్రమంలోనే కాజల్ అగర్వాల్ తొలిసారి ఓటీటీ ప్రపంచంలో అడుగుపెట్టబోతోంది. 'స్వామి రారా' ఫేమ్ దర్శకుడు సుధీర్ వర్మ తెరకెక్కిస్తున్న 'విశాఖ' వెబ్ సిరీస్‌లో ఆమె ప్రధాన పాత్ర పోషిస్తోంది. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ సిరీస్‌పై ఇండస్ట్రీలో మంచి అంచనాలు నెలకొన్నాయి. 'విశాఖ'లో కాజల్ పాత్ర ఈ సిరీస్‌కు ప్రధాన ఆకర్షణగా నిలవనుందని సమాచారం. ఒకవైపు సాధారణ గృహిణిగా కనిపించే ఆమె పాత్ర, మరోవైపు అండర్‌వల్డ్ ప్రపంచాన్ని శాసించే లేడీ డాన్‌గా మారడం కథలో కీలక మలుపుగా ఉండబోతోందని టాక్ వినిపిస్తోంది. అమాయకత్వం, ఆవేశం, శక్తివంతమైన నాయకత్వం వంటి విభిన్న భావోద్వేగాలను ఒకే పాత్రలో చూపించే అవకాశం కాజల్‌కు దక్కిందని సినీ వర్గాలు చెబుతున్నాయి. ఈ సిరీస్‌లో యాక్షన్ ఎపిసోడ్స్‌కు ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా గన్ పట్టుకుని శత్రువులను ఎదుర్కొనే లేడీ డాన్ అవతారంలో కాజల్ కనిపించనున్న సన్నివేశాలు ప్రేక్షకులను ఆశ్చర్యపరుస్తాయని సమాచారం. ఇప్పటికే విడుదలైన అంతర్గత ప్రచార సమాచారం ప్రకారం, ఈ సిరీస్‌లో ఆమె కెరీర్‌లో ఇప్పటివరకు చేయని స్థాయిలో యాక్షన్ సన్నివేశాలు ఉండనున్నాయి. ఇండస్ట్రీ వర్గాల్లో వినిపిస్తున్న టాక్ ప్రకారం, ఈ సిరీస్‌కు బాలీవుడ్‌లో సంచలన విజయం సాధించిన సుస్మితా సేన్ 'ఆర్య' వెబ్ సిరీస్ తరహా ట్రీట్‌మెంట్ ఉండబోతోందట. అయితే కథ, పాత్రలు, కథనం పూర్తిగా కొత్తగా ఉండేలా దర్శకుడు సుధీర్ వర్మ రూపొందించినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుగుతున్న 'విశాఖ' వెబ్ సిరీస్ జూలై లేదా ఆగస్టు నెలలో జియో హాట్‌స్టార్ వేదికగా ప్రేక్షకుల ముందుకు రానుందని సమాచారం. అధికారిక విడుదల తేదీపై త్వరలోనే స్పష్టత వచ్చే అవకాశం ఉంది.ఇదిలా ఉంటే, కాజల్ అగర్వాల్ సినిమాల పరంగానూ బిజీగా ఉంది. నందమూరి బాలకృష్ణ హీరోగా, దర్శకుడు గోపీచంద్ మలినేని తెరకెక్కిస్తున్న భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్‌లో ఆమె కథానాయికగా నటిస్తోంది. ఈ చిత్రం కూడా ప్రేక్షకుల్లో భారీ అంచనాలు కలిగిస్తోంది. ఒకవైపు వెబ్ సిరీస్‌లు, మరోవైపు భారీ సినిమాలు చేస్తూ కాజల్ అగర్వాల్ తన కెరీర్‌ను కొత్త దిశగా తీసుకెళ్తోంది. ముఖ్యంగా మహిళా ప్రధాన కథలు, బలమైన పాత్రలను ఎంచుకుంటూ సెకండ్ ఇన్నింగ్స్‌లో మరింత శక్తివంతంగా ముందుకు సాగుతోంది.

# పైన ఏమీ లేకుండానే కస్తూరి శంకర్ బోల్డ్ ఫోటో షూట్..



కస్తూరి శంకర్.. ఈమె గురించి ఇప్పుడు ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు.. బుల్లితెర నుండి వెండితెర వరకు అందరికి ఈ పేరు పరిచయమే.. ప్రస్తుతం ఈమె నటిస్తున్న గృహలక్ష్మి సీరియల్ ద్వారా బాగా పాపులర్ అయ్యింది. ఇక అప్పటి నుండి ఈమె సోషల్ మీడియాలో కూడా సందడి మొదలయ్యింది. 1990 లలోనే ఈమె హీరోయిన్ గా నటించింది.. ఇక ఇప్పుడు సెకండ్ ఇన్నింగ్స్ లో సీరియల్స్ చేస్తూ బాగానే వెనకేస్తుంది. ఇదే సమయంలో ఈమె సోషల్ మీడియాలో కేసుల యాక్టివ్ గా ఉంటూ అనవసరమైన విషయాల్లో కూడా స్పందిస్తూ ఎప్పుడు వార్తల్లో నిలుస్తుంది. ఈమె చేసే వివాదాస్పద కామెంట్స్ వల్ల ఈమె పేరు ఎప్పుడు వినిపిస్తూనే ఉంటుంది. ఇక తాజాగా ఈమె షేర్ చేసిన పిక్ ఇప్పుడు సంచలనంగా మారింది..ముందు నుండే మోడలింగ్ కెరీర్ లో సత్తా చాటిన ఈ భామ అప్పట్లోనే అందాల ఆరబోత చేసేది.. ఆ తర్వాత హీరోయిన్ గా ఎంట్రీ ఇచ్చింది.. తమిళ్ మాత్రమే కాదు తెలుగు, కన్నడంలో కూడా ఈమె సినిమాలు, సీరియల్స్ చేసి బాగా పాపులర్ అయ్యింది.. ఇరవై ఏళ్లకు పైగానే అన్ని భాషల్లో తనదైన సందడి చేసిన ఈమె ఇప్పుడు సీరియల్స్ తో బిజీ అయ్యింది.తాజాగా షేర్ చేసిన ఫొటోతో అందరికి మైండ్ బ్లాంక్ అయ్యేలా చేసింది.. ఇప్పుడు ఈమె వయసు 49 సంవత్సరాలు.. ఈ వయసులో కూడా ఈమె రెచ్చిపోయి అందాలు ఆరబోస్తుంది.. తాజాగా పైన నూలుపోగు కూడా లేకుండా బోల్డ్ ఫోటో షూట్ చేసింది.. ఓ చంటి బిడ్డను ఎత్తుకుని బోల్డ్ గా అన్ని కనిపించేలా ఈమె చేసిన ఫోటో షూట్ తెగ వైరల్ అవుతుంది. మదర్స్ డే సందర్భంగా ఈ ఫోటో షూట్ చేయగా దీనిని చూసినవారంతా ట్రోల్స్ చేస్తున్నారు.

# మూలాలను మరిచిపోను

పబ్బుల్లో, నైట్ పార్టీల్లో ఎంజాయ్ చేయడానికి ఎక్కువగా ఆసక్తి చూపే సెలబ్రిటీలు చాలామంది ఉన్నారు. కానీ మంగళూరు భామ శ్రీనిధి శెట్టి అలాంటి వాటికి పూర్తి వ్యతిరేకం. క్లబ్‌లు, పబ్‌ల కన్నా, దేవాలయాల సందర్శనలోనే ఎక్కువ ఆనందం ఉంటుందని, ఖాళీ టైమ్‌లో ఈషా ఫౌండేషన్‌కి వెళ్లి మెడిటేషన్ చేయడంలో ఉన్నంత ఆనందం మరెక్కడా దొరకదని శ్రీనిధి అంటున్నది. ఇంకా ఆమె మాట్లాడుతూ 'నా తల్లిదండ్రులు క్రమశిక్షణతో నన్ను పెంచారు. బాగా చదివించారు. యాక్సెంచర్ వంటి పెద్ద కంపెనీలో ఎలక్ట్రికల్ ఇంజనీర్‌గా పనిచేస్తున్న నన్ను మోడలింగ్ సినిమాలవైపు తీసుకొచ్చింది. నేను ఈ రోజు ఎంతటి స్టార్‌ని అయినా కావచ్చు. కానీ మూలాలను మాత్రం మరిచిపోను. తల్లిదండ్రుల నుంచి వచ్చిన సంస్కారాన్ని వదులు కోను' అంటూ చెప్పుకొచ్చింది శ్రీనిధి శెట్టి.



Printed, Published, Editor and owned by K.Koteshwar Rao, Ph.9052477378,#6-1-106, 1st Floor, shop No. 13&14&, near Post office Khairatabad, Hyderabad-04, T.S. RNI No. APTEL/2013/54465, Volme: 12, Issu:103